తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50





బుధవారం రాష్ట్రపతి భవన్ వద్ద వియత్నాం అధ్యక్షుడు టో లామ్‌కు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# విజయ్‌కి షాక్!

>> పటిష్టమైన సంకేతాలిస్తూ బద్ధ శతృవులుగా మారిన రెండు ప్రాంతీయ పార్టీలు ఇపుడు ఒకే వేదికపైకి వస్తున్నాయన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. పైపైకి అదేమీలేదని చెపుతున్నప్పటికీ స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె, పళనిసామి నేతృత్వంలోని అన్నా డిఎంకె పార్టీలు ఒక్కటి అవుతాయని, పొత్తులు కుదిరితే ఇతరులను కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటుకు సై అంటున్నాయన్న వార్తలు విస్తృతంగా వెలుగుచూసాయి. అయితే చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, ప్రస్తుత పరిస్థితుల్లో అన్నాడిఎంకెనుకానీ, పళనిసామినికాని బతించాల్సిన అవసరం డిఎంకెకు లేదని పార్టీ అధినేత స్టాలిన్‌కు పార్టీ సీనియర్లు బహుముఖంగా వివరించినట్లు సమాచారం. ఇప్పటికిప్పుడు స్పష్టత రాకపోయినప్పటికీ డిఎంకెకు 59 స్థానాలు, ఎడిఎంకెకు 47 స్థానాలు గెలుచుకున్నాయి. ఈక్రమంలో రెండూ కలిసినా 106 స్థానాలు మాత్రమే వస్తున్నాయి. మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలు అవసరం కావడంతో కనీసం మరో 14స్థానాలు అవసరం అవుతున్నాయి. దీనితో ఇపుడు తమిళనాట ప్రభుత్వం ఏర్పాటులో తీవ్ర సందిగ్ధత నెలకొంది. ఇదిలా ఉంటే విజయ్ తన పార్టీ నేతలతోకలిసి గవర్నర్ వి.ఆర్లేకర్‌ను కలిసి తమను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని పక్షం రోజులు వ్యవధినిస్తే మెజార్టీని నిరూపించుకుంటామని లేఖ ఇచ్చారు. అయితే గవర్నర్ మాత్రం సంఖ్యాబలం తక్కువ ఉన్నందున న్యాయపరంగా సమీక్షించిన తర్వాతనే నిర్ణయం ప్రకటిస్తామని ప్రకటించడంతో లోక్‌భవన్‌నుంచి విజయ్ వెళ్లిపోయారు. మెజార్టీ స్థానాలు సంఖ్యాపరమైన జాబితా ఇవ్వాలని గవర్నర్ సూచించినట్లుసమాచారం. ప్రస్తుతం విజయ్‌వద్ద 112 మంది జాబితామాత్రమే ఉంది. మరో ఆరుగురు తక్కువ ఉండటంతో గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించలేమనిచెప్పారని సమాచారం. నిజానికి 108 స్థానాల్లో ఉన్న విజయ్‌కు ఐదు స్థానాల కాంగ్రెస్ మాత్రమేమద్దతు ప్రకటించింది. దీనివల్ల 113 స్థానాలు మాత్రమే బలం సాధించినట్లవుతుంది. విజయ్ గెలిచిన రెండుస్థానాల్లో తిరుచ్చి ఈస్ట్ మినహాయిస్తే 112 స్థానాలే అవుతాయి. దీనితో కనీసం మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కనీసం మద్దతుఅవసరం అవుతుంది. అదే అనుకుంటే మిగిలిన చిన్న పార్టీలు మద్దతిస్తే మొత్తం 120 స్థానాలు అవుతాయి. అయితే చర్చల్లో సిపిఐ మద్దతు లేదని ప్రకటించినా మారే అవకాశాలుమాత్రం పుష్కలంగా ఉన్నాయి. అలాగే డిఎంకె, అన్నాడిఎంకెలు ఒక్కటిగా కలిసినా ఇతర పార్టీలవైపు చూడక తప్పదు. ఈక్రమంలో విజయ్ ప్రమాణస్వీకారం సందిగ్ధంలో పడటంతో గురువారం జరగాల్సిన ప్రమాణస్వీకారాన్ని రద్దుచేసినట్లు పార్టీ నేతలుప్రకటించారు. పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు సమావేశం ఏర్పాటుచేసి షణ్ముగం ఆధ్వర్యంలో టివికెను కలిసి మద్దతివ్వాలని నిర్ణయించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని పార్టీ డిప్యూటి జనరల్ సెక్రటరీ కెపి మునుస్వామి ఖండించారు. తమనేత పళనిస్వామి ఆదేశాలమేరకే తాము ఈస్పష్టత ఇస్తున్నామని వెల్లడించారు. స్టాలిన్‌నేతృత్వంలోని డిఎంకె ఇప్పటికే ఎవరికీ మద్దతు ఇచ్చేదిలేదని స్టాలిన్ చెప్పకపోయినా సీనియర్లు మాత్రం చెపుతున్నారు.

# 9 ఎసి సంస్థలు మన రాష్ట్రం లోనే

>> కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సిఇఒ డేవిడ్ ఎల్ గిట్లిన్‌కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీక్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష ్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష ్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఎపి, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. ఈ రోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్‌ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష ్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష ్యం. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీడ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నాయుడు కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురు ఉన్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష ్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు.. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్ గా రూపుదిద్దుకుంటుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు.



బుధవారం గువాహతిలోని లోక్‌భవన్‌లో ఎన్నికైన ఎమ్మెల్యే జాబితా గవర్నర్‌కు అందజేస్తున్న ఎన్నికల అధికారులు

# 15 నుంచి రైతులకు సాగు నీరు

>> సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని సిఎం స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని సీఎం వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని సిఎం అన్నారు.

# టిటిడి ఉద్యోగుల ఆరోగ్య బీమా రూ. 5 లక్షలకు పెంపు

**తిరుమల, మే 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో లక్షలాదిమంది భక్తులకు సేవా నిరితితో,అంకితభావంతో సేవలందిస్తున్న ఉద్యోగుల పట్ల టిటిడి బోర్డు సానుకూలత వ్యక్తం చేసింది. ఇప్పటికే ఉద్యోగులకు విడువల చేస్తున్న ఆరోగ్యబీమా(హెల్త్ స్కీమ్)ను మూడు లక్షల కూపాయల నుండి అదనంగా రెండు లక్షలు పెంచి 5లక్షల రూపాయలవరకు తిరిగి చెల్లించేందుకు ఆమోదించింది. టిటిడి ఉద్యోగుల సమస్యపై పదిరోజుల క్రిందట ఉద్యోగుల ఆరోగ్యభద్రత ఏదీ గోవిందా అనే శీర్షికతో గతంలో ఎదురైన పలు సమస్యలు, అనారోగ్యపరిస్థితులను "వార్త"ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయాన్ని ఇప్పటికే టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దృష్టికి టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, మల్లారపు నాగార్జున, రామకృష్ణ, వంకీపురం పవన్, చీర్లకిరణ్,హేమలత తదితరులు కలసి తీసుకెళ్లారు. వార్త కథనాన్ని వివరించారు. టిటిడి అధికారులు, ఉద్యోగసంఘాల నాయకులు ఇటీవల టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దీంతో ఉద్యోగుల వైపు కథనాన్ని ప్రచురించిన "వార్త"పై టిటిడి బోర్డు స్పందించింది.. బుధవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం వెలువడించింది. టిటిడిలో 7,500మంది వరకు శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరికీ హెల్త్ స్కీమ్ లో భాగంగా ఇప్పటికే విడుదల చేస్తున్న మూడులక్షల రూపాయల రీ ఎంబర్స్‌మెంట్‌ను ఐదు లక్షలకు చేసేందుకు ఆమోదించారు. దీంతో ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు "వార్త"కు, టిటిడి బోర్డుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా టిటిడిలో పని చేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ శ్రీవారి దర్శనం, లడ్డూ కార్డు జారీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# 14న కేబినెట్ సమావేశం

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 14న ఉదయం 10.30 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను 13వ తేదీ ఉదయం 11 గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలని అన్ని శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

# జంతు బలినిషేధంపై పునరాలోచనా?

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మవార్ల జాతరల్లో భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా జంతుబలి (మేకపోతు,పొట్టేలు)ఇవ్వడం అనాదిగా కొనసాగుతోంది. తిరుపతి గంగమ్మజాతరలో భక్తులు వారంరోజులు పొంగళ్ళుపెట్టుకుని పొట్టేళ్ల నరకడం పరిపాటి. ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా తాజాగా గంగమ్మ జాతరలో జంతుబలులు నిషేధించాలని మాజీకేంద్రమంత్రి,జంతుసంరక్షకురాలు మేనకా గాంధీ సీఎం చంద్రబాబుకు లేఖరాయడం సంచలనం కలిగిస్తోంది. ఏకంగా తిరుపతి గంగమ్మ జాతరలో జంతుబలులు నిలిపివేయాలని ఆమె లేఖరాయడం భక్తుల్లో కూడా కొంత విస్మయం కలిగించింది. జాతర పేరుతో జరిగేది దారుణమైన మారణకాండ అని ఆమె వ్యాఖ్యలతో ఏం జరగనుందనేది ఆందోళన. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే జంతుబలులపై నిషేధం ఉందని,జంతుబలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా ప్రోత్సహించాలని సూచన చేయడం కొసమెరుపు. గంగమ్మ జాతర సందర్భంగా భారీ ఎత్తున జరిగే జంతు బలులను నిరోధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఇప్పటికే జంతు బలులను పూర్తిగా నిషేధించాయని మేనకా గాంధీ తన లేఖలో గుర్తుచేశారనేది సమాచారం. ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వవచ్చని, జంతు బలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా భక్తులను చైతన్యపరచాలని సూచించారు.

# 'తుంగ' బిల్లులు భద్రమేనా?

>> ఇవ్వాల్సి ఉంది. ఆ మేరకు బిల్లులు మంజూరుకు అధికారులు అన్ని ఫైలు సిద్ధం చేశారు. అయితే మే నెలలో ఏపీ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు బిల్లులకు సంబంధించి కేటాయించిన మొత్తాల్లో ఎస్ఆర్ సి ఇన్ఫ్రా సంస్థకు 31 శాతం అంటే 25,71,331 రూపాయలు మాత్రమే విడుదల చేసినట్లు తెలియ వచ్చింది. ఈ సమయంలోనే కొందరికి 50 శాతం, కొందరికి 60 శాతం పైన కోట్లాది రూపాయల విడుదల చేసి సంబంధిత పలు నిర్మాణ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తుంగభద్ర బోర్డు అధికారులు చేసిన ఈ వ్యవహారం పై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఆ నిర్మాణ సంస్థ సిద్ధమవుతున్నట్లు తెలియ వచ్చింది. తుంగభద్ర బోర్డు అధికారులు బిల్లులు చెల్లింపులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై టీబీ డ్యాం ఉన్నతాధికారులు, ఏపీ ప్రభుత్వం ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.. ఆంధ్ర, కర్ణాటక ప్రభుత్వాల ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం, కాలువల నిర్వహణ తుంగభద్ర బోర్డు పరిధిలో ఉంటుంది. తుంగభద్ర బోర్డు లో కర్ణాటక, ఏపీ అధికారులు ఉంటారు. తుంగభద్ర బోర్డు కింద చేపట్టే వివిధ పనులకు, నిర్వహణకు ఏపీ ప్రభుత్వం 60 శాతం వాటా నిధులు ఇస్తే కర్ణాటక 40 శాతం నిధులు ఇస్తాయి. ఇందులో భాగంగా తుంగభద్ర బోర్డు పరిధిలో వివిధ నిర్మాణం పనులకు సంబంధించి ఏపీ వాటాకింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.. ఆ నిధుల్లో మే నెలలో విడుదల చేసిన నిధుల్లోనే కాంట్రాక్టర్లకు ఇష్టానుసారం ఇచ్చారని, ఒక్కొక్కరికి ఒక రూల్ పాటించాలని, బోర్డు అధికారులు చేతివాటం ప్రదర్శించారని బలంగా ఆరోపణలు వస్తున్నాయి.. ఈ విషయంలో సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

# 'సుప్రీం'కు మమత!

>> అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, తాను సీఎం పదవికి రాజీనామా చేసేది లేదని మమతా స్పష్టం చేశారు. 100 స్థానాల్లో విజయాన్ని దొంగిలించారంటూ బీజేపీపై మండిపడింది. కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ కలిసి ఎన్నికల్ని అక్రమంగా నిర్వహించాయని ఆరోపించారు. బెంగాల్‌చరిత్రలో ఇదొక బ్లాక్‌డే అని నన్ను డిస్మిస్‌చేయమనండి నేను మాత్రం రాజీనామా చేయనని ఆమె స్పష్టంచేసారు. గతనెల 29వ తేదీనుంచి బెంగాల్‌లో ఎన్నికలనంతరం జరిగిన ఎన్నికల హింసపై తాను న్యాయస్థానానికి వెళతానని ఆమె హెచ్చరించారు.

# స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంపై ఎపి హైకోర్టులో విచారణ

**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని తప్పనిసరి చేశారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరపిన ఏపీ హైకోర్టు తెలుగుతో పాటు ఇంగ్లీష్ మీడియం తప్పుకాదని ఇంగ్లీష్‌పై వ్యాఖ్యానించింది. తెలుగుతో పాటు,ఇంగ్లీష్‌లో అవగాహనలేకుంటే భవిష్యత్తులో అవకాశాలు ఉండవని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసు విచారణను వేసవి శెలవులు అనంతరానికి వాయిదా వేసినట్లు సమాచారం.

# 51 మంది బోధన వైద్యులకు ఉద్వాసన

>>సత్యకుమార్ హెచ్చరించారు. విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు. బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ విధానంలో ప్రభుత్వ నోటిఫికేషన్లు అనుసరించి, విధుల్లో చేరిన వారు అనధికారికంగా డ్యూటీలకు గైర్హాజరవుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నారు. సొంత వ్యాపకాలతో అనధికారికంగా వీరు విధులకు దూరంగా ఉంటున్నందున ఈ ప్రభావం రోగులకు అందే వైద్య సేవలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి, డీఎంఈ అధికారులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న వారి వివరాలను సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి తెప్పించి, జాబితాను సిద్ధం చేశారు. వీరిని అధికారకంగా విధుల నుంచి తప్పించేందుకు అవసరమైన నియమ నిబంధనలను అధికారులు అనుసరించారు. అసోసియేట్ ప్రొఫెసర్లలో 8 మంది ఉండగా ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఒకరు 2020 ఫిబ్రవరి 7 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 41 మంది ఉండగా ఒకరు 2022 ఆగస్టు 22వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం కళాశాలలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉన్నారు. ట్యూటర్లలో ఇద్దరు ఉన్నారు. ఒకరైతే ఏడేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ప్రొఫెసర్ల కేటగిరిలో ముగ్గురు దీర్ఘకాలం నుంచి విధులకు దూరంగా ఉన్నారు. వీరి విషయంలోనూ కఠిన చర్యలు త్వరలో ఉండబోతున్నాయి. ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘ క్కాల నుంచి విధులకు దూరంగా ఉండగా అధికారుల నోటీసుల జారీ అనంతరం ఇద్దరు విధుల్లో చేరారు ప్రభుత్వ కఠిన చర్యలతో విధుల్లో చేరిన 11 మంది వైద్యులు ఏడాదికి మించకుండా విధులకు దూరంగా ఉన్న వారు 11 మంది ఉన్నారు. వీరికి డీఎంఈ అధికారులు ఛార్జిమెమోలు జారీచేయగా విధుల్లో చేరారు. మిగిలిన 33 మంది ఇంకా విధుల్లో చేరలేదు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 31 మంది చొప్పున ఉన్నారు. నిర్ణీత గడువు (ఏడాది) దాటితే ఉద్వాసన వంటి చర్యలు ఉంటాయి.

# సెంట్రల్ జైలుకు తరలింపు

>> న్నట్లు సమాచారం. కస్టడీ సమయం ముగియడంతో వైద్య పరీక్షల అనంతరం కాకినాడ మొబైల్ కోర్టులో హాజరుపర్చి అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు కి ఎమ్మెల్సీ అనంతబాబును తరలించారు. రాత్రి 11 గంటల వరకు కొనసాగిన విచారణలో కేసు దర్యాప్తు అధికారి తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు తో పాటు ఇద్దరు సిఐలు ఇతర పోలీసు సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

07-05-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
పంచమి ఉ.10.13
పూర్వాషాఢ సా.6.44
వర్జ్యం : రా.3.35-తె.5.21
దు.ఉ.9.55-ఉ.10.46, 2)మ.3.03-మ.3.54
శుభసమయం : ఉ.7.30-8.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగములలో మీరు ఆశించిన మార్పులు, బదిలీలు జరుగుతాయి. ఖర్చులు అధికమవుతాయి.

**వృషభం:** ప్రయాణాలు చేసేటప్పుడు మెలుకువ తోటి ప్రవర్తించండి. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**మిథునం:** అనాలోచితంగా మీరు పెట్టిన పెట్టుబడులకు కొద్దిపాటి నష్టము కలుగవచ్చును. ఆరోగ్య విషయంలో జాగ్రత్త.

**కర్కాటకం:** గృహ నిర్మాణము, భూమి మొదలైన వాటిలో అభివృద్ధి కనిపిస్తుంది. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:** ఒకరికి అప్పు ఇవ్వడం, అప్పు తీసుకోవడం రెండూ చేయకండి. సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**కన్య :** ఎంత సహాయం చేసిన సంతృప్తి చెందని సోదర వర్గాన్ని చూసి అసహనానికి లోనవుతారు. వాహన సౌఖ్యం కలదు.

**తుల :** మానసిక ధైర్యం అన్నిటి కన్నా గొప్పదని గుర్తించండి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ వృద్ధికి సంతాన పురోగతికి దైవానుగ్రహం వల్ల మంచి అవకాశాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** మీ ప్రమేయం, పర్యవేక్షణ నామ మాత్రంగా ఉన్న సందర్భాలలో సైతం మీ వాక్కు మంచి పురోగతి సాధిస్తారు.

**మకరం:** ఎంతో ఊరట కలిగించే పరిణామము ఎదురువుతాయి. కృషి, పట్టుదల క్రమశిక్షణ మరింత మేలు చేస్తాయి.

**కుంభం:** మీడియా ప్రచార సాధనాల వల్ల మధ్యస్తమైన ఫలితాలు ఉంటాయి. ఆర్థికంగా చెప్పుకోదగిన అభివృద్ధి ఉండదు.

**మీనం:** ఎంతో శ్రమిస్తే గాని ఫలితం దక్కదన్న సత్యాన్ని తెలుసుకుంటారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో భారీ డేటా సెంటర్

>> ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఇలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు.

**ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు ఆమోదం**

సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనల వివరాలు గమనిస్తేత ఇంధన రంగంలో .రిలయన్స్ ఇండస్ట్రీస్ శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులుతో 20 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులతో 40 మందికి ఉద్యోగాలుకల్పిస్తుంది..క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులతో 125 మందికి ఉద్యోగాలుకల్పిస్తుంది..క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులతో 125 మందికి ఉద్యోగాలు, అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులతో 3375 మందికి ఉద్యోగాలు,.యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులతో ,5820 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి. ఐటీ రంగంలో .రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడితో చేస్తుంది,1000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులతో , 721 మందికి ఉద్యోగాలు, ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడులతో 20 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి,ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో స్నేహా ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులతో 435 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది..పారిశ్రామిక రంగంలో .గ్రైడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులతో 320 ఉద్యోగాలు, అపోలో టైర్స్ , తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులతో 1000 మందికి ఉద్యోగాలు, ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులతో 172 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి..రాయల్ ఎన్ ఫీల్డ్ , తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులతో 3 వేల మందికి ఉద్యోగాలు, చెట్టినాడ్ సిమెంట్స్, పలనాడు జిల్లాలో రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు. ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులతో 102 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి.

# పిల్లలకు 'అక్షర గోవిందం' కిట్లు

>> కూడలి వరకు మరుగుదొడ్ల నిర్మాణానికి 4.54 కోట్లు నిధులు మంజూరు చేశారు.

తిరుమలలో పవిత్రమైన శ్రీవారి ఆలయ మాడావీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.గోగర్భం డ్యామ్ నుండి లేపాక్షి కూడలి వద్ద ఫిల్టర్ హౌస్ వరకు ఆరు కోట్లతో దాదాపు రెండు కిలో మీటర్ల మేర అదనపు పైపులైన్ ఏర్పాటుకు ఆమోదించారు. వేదాశీర్వచనం క్రింద ప్రముఖులకు, వివిఐపిలు స్వాగతం పలికేందుకు అవసరమైన పట్టువస్త్రాలను 44.20 కోట్ల రూపాయలతో రాష్ట్రానికి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్‌టెక్స్ సంస్థల నుండి కొనుగోలుచేయడానికి నిర్ణయించారు. టిటిడి నిబంధనలకు అనుగుణంగా ధూప, దీప, నైవేద్యాలకు విడుదల చేస్తున్న ఐదు వేల రూపాయలు నుండి నిధులను పదివేల రూపాయలకు పెంచారు.టిటిడి బోర్డు విద్యా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు విద్యా సంస్థల్లో అత్యాధునిక మౌళిక వసతుల ఏర్పాటుకు అదనంగా మరో 43.40 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపారు. ఇప్పటికే గత బోర్డు సమావేశంలో 118 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మొత్తం కలిపి 161.40 కోట్లు కేటాయించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వర్ధనపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి 55 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదించారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు జిల్లా పెరూర్ తాలూకా శెట్టిపాళ్యం గ్రామంలో జీస్క్వేర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు టిటిడికిరిజిస్టర్ చేసి ఇచ్చిన 19.43 ఎకరాల స్థలాన్ని విలీనం చేసుకోవడానికి ఆమోదం తెలిపారు. మహారాష్ట్రలోని నవీ ముంబైలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్వరలో మహా సంప్రోక్షణ జరుగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి ప్రభుత్వ అనుమతికోసం నివేదకలు పంపారు. అలాగే ముంబైలో పద్మావతి అమ్మ ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చును టిటిడి బోర్డు సభ్యుడు సౌరబ్ బోరా వెచ్చించేందుకు సుముఖత తెలిపారు..తిరుపతి అలిపిరి వద్ద 4.75 కోట్లతో శ్రీశ్రీనివాస దివ్యానుగ్రహ హోమంకోసం యాగశాల నిర్మించేందుకు నిర్ణయిం చారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం అనంతవరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 2.71 కోట్లతో రాజగోపురం నిర్మాణానికి ఆమోదించారు. తిరుమలలో పాలనా సౌలభ్యం కోసం అన్ని కార్యాలయాలను ఒకే చోటు తీసుకొచ్చేందుకు నూతనంగా పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు.సత్యసాయి జిల్లా లేపాక్షి లో నూతన కల్యాణ మండపం నిర్మించాలని, దాతలకు కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించి విధి విధానాల ఏర్పాటు చేయడానికి టిటిడి బోర్డు సభ్యులతో కమిటి ఏర్పాటుకు నిర్ణయించారు. తెలంగాణ ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని టిటిడి స్వాధీనం చేసుకుని ఆలయం నిర్మించాలని ఆమోదించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50

'యాక్ట్ ఈస్ట్'లో వియత్నాం కీలకం
బీహార్ కేబినెట్ విస్తరణ నేడే

# విశాఖలో భారీ డేటా సెంటర్

- లక్ష కోట్ల పెట్టుబడితో ఏర్పాటు
- కడపలో రూ. 12 వేల కోట్లతో అదాని ప్రాజెక్టు
- తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ పరిశ్రమ
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదం


బుధవారం సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని ఏపీ చంద్రబాబు అన్నారు.ఆయా పెట్టుబడిదారి సంస్థలతో కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి అన్నారు.అలా ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోందన్నారు. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుందన్నారు.ఇక కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది.ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజుకూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఎపిలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు..

**వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఇలు కీలకం**

ఎస్ఐపిబి సమావేశంలో ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తు న్నామో...ఎంఎస్ఎంఈలకు అంతే >>2


బుధవారం చెన్నైలో తమిళనాడు గవర్నర్‌ను కలిసిన టివికె అధినేత విజయ్

# విజయ్‌కి షాక్!

- ప్రమాణ స్వీకారానికి అనుమతి ఇవ్వని గవర్నర్
- మొత్తం 112 మంది ఎమ్మెల్యేల జాబితా మాత్రమే ఇచ్చిన విజయ్
- 118 మంది పేర్లు ఇవ్వాలన్న గవర్నర్
- చిన్నపార్టీలతో కొనసాగుతున్న మంతనాలు
- పొత్తుకోసం స్టాలిన్, పళనిసామి భేటీ అయినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్
- రంగులు మారుతున్న తమిళ రాజకీయం

**చెన్నై,మే 6:** తమిళనాడులో అసెంబ్లీఎన్నికలు ముగిసినప్పటికీ రాజకీయ ప్రకంపనలు మాత్రం తగ్గలేదు. 108 స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ నటుడు విజయ్ సారథ్యంలోని టివికెకు మద్దతు సమీకరణ సవాలుగా మారుతోంది. కాంగ్రెస్ తన ఐదుగురు ఎమ్మెల్యేలతో మద్దతు పలికినప్పటికీ మెజార్టీకి మరికొంతమంది ఎమ్మెల్యేలు అవసరం అవుతున్నారు. ఈక్రమంలో పిఎంకె నాలుగు, రెండుస్థానాలు గెలిచిన ఐయుఎంఎల్‌కానీ, రెండుస్థానాలతో ఉన్న సిపిఐకాని మద్దతు తెలపలేదు. సరికదా డిఎంకె కూటమిలోనే ఉంటామని తెగేసి చెప్పాయి. అయితే ఇపుడు తమిళనాడులో మరో సరికొత్త పొత్తుల వ్యూహం తెరపైకివచ్చింది. ద్రవిడేతర పార్టీలకు చోటు కల్పించకూడదన్న >>2

# 'సుప్రీం'కు మమత!




## బిజెపి గెలుపును సవాల్ చేస్తానని వెల్లడి

### ఎన్నికల హింస, రిగ్గింగ్‌పై మమత పోరాటం

**కోల్‌కత్తా, మే 6:** బిజెపి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నారు. గెలిచిన టీఎంసీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఆమె బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ గెలుపును సవాల్ చేస్తానని ప్రకటించారు. స్థానికంగా ఓటములు ఎదురైనా, తన ప్రాథమిక లక్ష్యం ఢిల్లీ పీఠమే అని, ఇండియా కూటమి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తుందని ఆమె అన్నారు. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం మమతా బెనర్జీ సీఎం పదవికి రాజీనామా చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బలవంతంగా దొంగిలించబడిన గెలుపునకు నిరసనగా తాను పదవిలో కొనసాగాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని అభిషేక్ బెనర్జీ కూడా చెప్పాడు. ఎన్నికల ప్రక్రియకు నిరసనగా తాము పదవిలో కొనసాగాలనుకుంటున్నట్లు చెప్పింది. కేంద్రం చర్యలు తీసుకోవాలంటే రాష్ట్రపతి పాలన విధించవచ్చని, అయితే, ఈ విషయం అధికారిక రికార్డుల్లో నమోదు కావాలని మమతా పేర్కొన్నారు. బెంగాల్ రాజకీయాల్లో ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ 294 స్థానాలకు గానూ 207 స్థానాలు గెలుచుకుని బంపర్ విక్టరీ సాధించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) 80 స్థానాలకు మాత్రమే పరిమితమై ఘోర పరాజయాన్ని మూట కట్టుకుంది. ఇదిలా ఉంటే, ఎన్నికల్లో >>2

15 నుంచి రైతులకు
# సాగు నీరు

### వేగంగా విత్తన సరఫరా: సిఎం

**విజయవాడ మే6 ,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఈ యేడాది మే 15 నుంచే సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం ఆయన రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై సిఎం వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. సేంద్రీయసాగుకు కంపోస్టు ఎరువును >>2



బుధవారం శ్రీసిటీ పారిశ్రామిక పార్కులో క్యారియర్స్ రిఫ్రిజిరేటర్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

# 9 ఎసి సంస్థలు మన రాష్ట్రం లోనే

- దేశానికి 'కూల్ కేపిటల్‌గా ఎపి
- శ్రీసిటీలో క్యారియర్ ఎసి పరిశ్రమ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

**సత్యవేడు, మే 6 ప్రభాతవార్త:** డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్‌కు శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్‌ను ప్రారంభించడమే >>2

# పిల్లలకు 'అక్షర గోవిందం' కిట్లు

- ఉచితంగా అందించాలని టిటిడి నిర్ణయం
- ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా డా. శోభరాజ్
- జూలై 15దాకా సిఫార్సులకే బ్రేక్
- రూ. 36.95 కోట్లతో అమరావతి శ్రీవారి ఆలయంలో అభివృద్ధి పనులు
- టిటిడి పాలక మండలి నిర్ణయాలు

**తిరుమల,మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన ధర్మాన్ని మరింత వ్యాప్తి చేయాలనే తలంపుతో చేపట్టనున్న 'అక్షర గోవిందం' కార్యక్రమంలో పాల్గొనే చిన్న పిల్లలకు పంపిణీ చేసే కిట్‌ను ఉచితంగా అందించాలని టిటిడి నిర్ణయించింది. అలాగే టిటిడి ఆస్థాన విద్వాంసురాలుగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజును నియమించాలని ఆమోదించారు. ఇప్పటికే ఆమె ఏడుకొండల వెంకన్న స్వామి చెంత ప్రతినెలా రెండవశనివారం ఉచితంగా స్వామివారిపై భక్తిసంకీర్తన ఆలపిస్తున్నారు.ఆమె సేవలను మరింతగా టిటిడికి వినియోగించుకు నేందుకు నిర్ణయించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి వెంకటపాలెంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో 36.95 కోట్ల రూపాయలతో ఏడు అంతస్తుల మహా రాజ గోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి నిర్మాణానికి ఆమోదం తెలిపారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని విఐపి బ్రేక్ దర్శనాలకు విఐపిల సిఫార్సులేఖలను జులై 15వతేదీ వరకు నిలుపుదలచేశారు. బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వి.వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్‌రాజు. జాస్తి సాంబశివ రావు, సదాశివరావు, దర్శన్,జానకిదేవి, నరేశ్‌కుమార్ తదితరులతో కలసి సుదీర్ఘంగా సమావేశమయ్యారు. 82 అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. మధ్యాహ్నం ఈ వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు,ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కలసి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఆళ్వార్ ట్యాంక్ కూడలి నుండి బాలగంగమ్మ >>2


బుధవారం మీడియాకు వివరిస్తున్న ఛైర్మన్, ఇఒ, అదనపు ఇఒ

ఎమ్మెల్సీ అనంత బాబు
# సెంట్రల్ జైలుకు తరలింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి ,మే 6 ప్రభాతవార్త:** దళిత యువకుడు,కారు డ్రైవర్ హత్యకేసులో నిందితుడు, ఎమ్మెల్సీ అనంత బాబు పోలీసు కస్టడీ ముగిసింది. కారు డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్యకేసు ప్రలోభ పెట్టిన కేసులో ఒక్కరోజు పోలీస్ కస్టడీ నుండి ఎమ్మెల్సీ అనంతబాబును సర్పవరం పోలీసులు వైద్య పరీక్షలకు నిమిత్తం కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకువెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించారు.పోలీస్ కస్టడీలో పోలీసులు ఎన్నిసార్లు అడిగినా తనకేమీ తెలియదంటూ సరైన సమాదానాలు చెప్పలేదని తెలిసింది. సుమారు 50 ప్రశ్నలు పోలీసులు అడిగినా నాకు తెలియదు, గుర్తు లేదు అని అనంతబాబు పోలీసు విచారణలో ఇచ్చిన సమాధానం. దీంతో మరోమారు పోలీసు కస్టిడీకి కోరాలని బావిస్తు >>2

# 'తుంగ' బిల్లులు భద్రమేనా?

- కోట్లాది రూపాయలు చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- మితిమీరిన అధికారుల చేతివాటం!
- కాంట్రాక్టర్లు లబోదిబో!

**అనంతపురం, మే 6, (ప్రభాతవార్త బ్యూరో):** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పరిధిలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మే నెలలో కోట్లాది రూపాయల మంజూరు చేసిన బిల్లులలో తుంగభద్ర బోర్డు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. వివిధ నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు ఒక విడతలో మంజూరు చేసిన బిల్లులకు సంబంధించి ఒక్కొక్కరికి ఒక విధంగా డబ్బులు రిలీజ్ చేసినట్లు, కొందరికి ఎక్కువ శాతం , కొందరు తక్కువ శాతం డబ్బులు మంజూరు చేసినట్లు బలంగా ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా తుంగభద్ర బోర్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ చెందిన కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులలో చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలకు, సంబంధిత ఉన్నత స్థాయి అధికారులకు బాధిత కాంట్రాక్టర్లు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ పనులకు సంబంధించి ఒకేసారి మొత్తం బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించ లేనప్పుడు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులో దామాషా ప్రకారం ఇంత శాతం ప్రకారం ఆ యొక్క కాంట్రాక్టర్లకు, నిర్మాణ సంస్థలకు చెల్లించాలి. ఆ విధంగా చెల్లించకుండా తుంగభద్ర బోర్డు అధికారులు ప్రస్తుతం మే నెలలో చెల్లించిన బిల్లులో నిబంధనలు పాటించలేదని, కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని , కొందరు కాంట్రాక్టర్లకు కొమ్ము కాసారని బలమైన ఆరోపణలు వస్తున్నాయి.. ఒక ఉదాహరణలు పరిశీలిస్తే ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు(కళ్యాణ్ దుర్గం) సంబంధించిన నిర్మాణ సంస్థ ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ కి బిల్లులు చెల్లింపులో కూడా తుంగభద్ర బోర్డు అధికారులు మస్కా కొట్టినట్లు, నిబంధనలు తుంగలో తొక్కినట్లు విశ్వసనీయంగా తెలియ వచ్చింది. కోట్లాది రూపాయల పనులకు సంబంధించి మిగతా నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు ఎక్కువ శాతం బిల్లులు మంజూరు చేసి ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్‌కి మాత్రం 31 శాతం మాత్రమే బిల్లులు మంజూరు చేసినట్టు తెలిసింది. మిగతా కాంట్రాక్టర్లకు ఎక్కువ శాతం నిధులు మంజూరు చేయడం విమర్శలకు తావిస్తోంది. తుంగభద్ర బోర్డు పరిధిలో ఆర్.బి.ఎల్. ఎల్ .సి కింద 205.450 కిలోమీటర్ వద్ద నుంచి 210 .00 కిలోమీటర్ వరకు కాలువ లైనింగ్ , ఇతర నిర్మాణం పనులను ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ 2023 జూలైలో చేపట్టి పూర్తి చేసింది. ఈ పనులకు సంబంధించి 7,26,83,109 రూపాయలు బిల్లు ఆ సంస్థకు >>2

# 51 మంది బోధన వైద్యులకు ఉద్వాసన

### వారిలో 8మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## అనధికారిక విధుల గైర్హాజరీలపై ప్రభుత్వం సీరియస్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తప్పించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరిలో ఎనిమిది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు , 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్న వారు కూడా వీరిలో ఉన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ (అతిక్రమణ)3 1964 అనుసరించి వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు పేర్కొన్నారు. ఏడాదికి మించి విధులకు దూరంగా ఉన్న వారిని రాజీనామా చేసినట్లుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. సంజాయిషీ నోటీసులను జారీ చేసి తగిన సమయం ఇచ్చామని చెప్పారు. అయినప్పటికీ స్పందన లేనందున 51 మంది వైద్యులను విధులు నుంచి తప్పించినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిని, అనధికారికంగా విధులకు దూరంగా ఉండే వారి విషయంలో కఠిన చర్యలు తప్పవని మంత్రి >>2

వార్త

ఒక చేత్తో మీ కర్తవ్యాన్ని పాటిస్తూ, మరో చేత్తో భగవంతుడిని ప్రార్థించండి. మీ కర్తవ్యం ముగిసిన తర్వాత రెండు చేతులు ఎత్తి భగవంతుడిని ప్రార్థించండి.

- రామకృష్ణ పరమహంస

# చివరకు మిగిలిందేమిటి?

పశ్చిమాసియా యుద్ధంలో గెలుపోటముల గురించి చర్చించుకోవడమే తప్ప ఎవరు గెలిచిందీ ఎవరు ఓడిందీ ఇప్పుడప్పుడే చెప్పలేం. యుద్ధమంటేనే చివరాఖరికి విజేతలెవరో తేలిపోతుంది. ఇక్కడలా కాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లో ఎవరు ఎంతకు తెగించారో మాత్రం చెప్పగలం. ఎంత సేపూ ట్రంప్ ధోరణిలో పేల్చేస్తాం, కూల్చేస్తాం. అనే వ్యాఖ్యాలే తప్ప అమీతుమీ తేలడం లేదు. యుద్ధం ఆగిందని యుఎస్ ప్రకటించిందంటే దాని నేపథ్యం ఏమిటో తేల్చి చెప్పలేం. ఈ యుద్ధంలో తేలేదేమిటంటే ఏ దేశం ఎంత నష్టపోయిందో కాస్త అటూ ఇటూగా లెక్కలు బయటికొస్తాయి. ఇరాన్ బాంబు నుంచి ప్రపంచాన్నితానే కాపాడానంటూ ట్రంప్ గప్పాలు కొట్టడం మామూలే. ఆయన మాటతీరు తెలుసు కనుక ఏమాత్రం విచిత్రంగా ఉండదు. పైగా ఇరాన్‌తో ఏర్పడిన వైషమ్యాలకు ఇక చెల్లుచీటి అని ఆయనే అమెరికన్ కాంగ్రెస్‌కు తెలిపారు. యుద్ధం ఇకపై ఏమాత్రం సాగకూడదని అమెరికన్ సెనేట్ తీర్మానించింది. ఇరాన్ ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టామని చెప్పుకోవడం తప్ప ఈయుద్ధ పర్యవసానాలు ఏవీ అమెరికాకు లాభదాయకం కాదు. అమెరికా యుద్ధ విమానాలను విధ్వంసం చేసి అమెరికా ఆస్తులకు ఇరాన్ పాతరేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో అమెరికా దిగ్బంధంతో ఇరాన్‌కు తీవ్ర ఆర్థికనష్టం జరిగిందన్న మాట వాస్తవమే. అది కూడా చమురు అమ్మకాల ద్వారా వచ్చే దాదాపు 5 బిలియన్ డాలర్ల ఆదాయం ఇరాన్ కోల్పోయిందని ఒక అంచనా. ప్రపంచవ్యాప్తంగా చమురు అవసరాలున్నప్పుడు ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఆ సరుకు అక్కడ్నించి కదలక, అమ్ముకోలేకపోతే ప్రత్యేకంగా ఇరాన్‌కి దెబ్బతగిలిందంటే ఆ మాట ఉత్తిదే. ఎందుకంటే చమురు నిల్వ ఉండే సరుకే. కనుక ఈసారి మరికొంత ధర పెంచి అమ్ముకో వచ్చు. ఆవిధంగా ఇరాన్‌కు వచ్చే నష్టం భర్తీ అయిపోతుంది. ఈ యుద్ధ సమయంలో ఎవరికి వారు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ పాచికలు కదుపుతూ వస్తే ఒకరు హర్మూజ్ జలసంధిని ఇతర దేశ వాణిజ్యానికి అందకుండా చేస్తే, దానివల్ల కలిగే ప్రయోజనాలు ఇరాన్‌కు దక్కకుండా అమెరికా దిగ్బంధనం ప్రకటించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి గల్ఫ్ ఆఫ్ ఒమన్ వరకు అమెరికన్ మిలిటరీ ఆధిపత్యమే కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో తమ నౌకలపై ఇరాన్ దుందుడుకు చర్యలేమైనా చేపడితే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామన్నవి ట్రంప్ హెచ్చరికలే. అయితే తమ నౌకలవైపు వచ్చిన 6 ఇరాన్ బోట్లను పేల్చివేయడంలో అమెరికా బోణికొట్టింది. కాగా ఇరాన్ సైన్యం ఖండించింది. 'ప్రాజెక్టు ఫ్రీడమ్' పేరిట అమెరికా చర్యను నిరసిస్తూ ఇరాన్ యుఎఇలోని ఫుజైరా చమురు క్షేత్రాలపై క్షిపణులు, డ్రోన్‌లు ప్రయోగించగా, ముగ్గురు భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలకు విఘాతం కలగడంతో అమెరికా తన ఆఖరు అస్త్రంగా హర్మూజ్‌పై దిగ్బంధనాన్ని తలపెట్టింది. ఈ ఆపరేషన్‌లో రెండునౌకలను అమెరికా దళాలు స్వాధీన పరుచు కున్నాయి. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ రాకపోకలను నియంత్రిస్తుంటే, అమెరికా దిగ్బంధం మొదలుపెట్టింది. ఇలాంటి దుశ్చర్యలతో ఇరాన్, అమెరికా దేశాల మధ్య చర్చల ప్రతిష్టంభన కారణంగా భారీ ఆర్థికవిధ్వంసం జరిగినట్లే! అందులో భిన్నాభిప్రాయాలకు తావులేదు. అందుకే ఇరాన్ ఒప్పందం ఖరారైనా కాకపోయినా తామేవిజేతలమని అమెరికా భావిస్తోంది. కొన్నిరోజుల్లో ఇరాన్‌వద్ద నిల్వ సామర్థ్యంపూర్తిగా లేక,చమురు ఉత్పత్తిని నిలిపివేస్తుంది. ఈ లెక్కన ఇరాన్‌కు నష్టం సంభవించినట్లే కదా! ఇప్పటికీ యుద్ధ వ్యూహాలు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిష్టంభన, దిగ్బంధనల వ్యూహంతో ఇరాన్ విలవిల్లాడి కాళ్ల బేరానికి వస్తుందని అమెరికా ఆలో చన. అమెరికా, ఇరాన్ మధ్యకాల్పుల విరమణ కొనసాగడం యుద్ధం ముగిసిందని ట్రంప్ ప్రకటించడం, యుద్ధకాలం విషయంలో గడువు ముగిసినట్లు సెనేట్ భావించి తర్వాత ఏవిధమైన విపత్కర పరిస్థితులను సృష్టించరాదన్న వ్యాఖ్యలతో అమెరికా తోక ముడు స్తుందా?, అమీ తుమీ తేల్చుకునేవరకు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటుందా వేచిచూడాలి. ఇరాన్‌పై సైనిక చర్యలు ఆది నుంచీ ఉవ్విళ్లూరిన ట్రంప్ అసలిది యుద్ధమే కాదంటున్నారు. చేసేదంతా చేసేసి ఇరాన్ ప్రతిఘటన చర్యలకు మింగుడుపడక ఆయనలాంటున్నట్లుంది. యుద్ధానికి 60 రోజుల్లోగా కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలన్న షరతుపై శ్వేతసౌధం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అందుకే తామిప్పుడు చేస్తున్నది అసలు యుద్ధమే కాదంటోంది. దీనిపై అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతిపక్ష డెమొక్రాట్లు గడువు ముగిసినందున ఇరాన్ నుంచి అమెరికా బలగాలను తక్షణమే వెనక్కి పిలవాలని డిమాండ్ చేస్తున్నారు. యుద్ధాన్ని యుద్ధమే కాదని కొట్టిపారేసిన అమెరికన్ ప్రభుత్వం ఇరాన్‌పై భీకరదాడి కొనసాగించడానికి 'డార్క్ ఈగిల్' అనే హైపర్ సోనిక్ క్షిపణులను వాడేందుకు అనుమతి నివ్వాలని కోరింది. దేనికీ ఒక పొంతన ఉండదని వ్యవహారం నడపడంలో శ్వేతసౌధం దిట్టం. ఒకవైపు ఇజ్రాయిల్‌కు యుద్ధసహకారం అందిస్తూనే, మరోవైపు యుద్ధాన్ని ఆపగల శక్తి అమెరికాకు లేదు. ఆ కారణం చేతనే అమెరికా దౌత్యపర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ దేశాల మధ్య సయోధ్యకు ససేమిరా అనడం, అదే ప్రపంచానికి ఏమాత్రం శుభసూచకం కాదు. ఫుజైరా ఆయిల్ ఇండస్ట్రీస్ జోన్‌పై డ్రోన్ దాడులు అంత తేలికగా తీసుకునే సంఘటన కాదు. ఈ సంఘటనపై ఇప్పుడు భారత్ పలుదేశాలు ఖండిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హర్మూజ్ జలసంధి మీదుగా స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్యం కొనసాగించాల్సిన అవసరాన్ని అన్ని దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఉభయ వర్గాలు పట్టు విడుపులు విడిస్తే తప్ప మంటలు ఆరవు.



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్ స్మిత్



వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే,మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.

లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### పెరుగుతున్న అవినీతి

ప్రభుత్వం నెలనెల టంచన్‌గా అందించే వేలాది రూపాయల జీతాలతోఎంతో హుందాగా ఉండాల్సిన,బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ఉద్యోగులు నేల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమవికృత,నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్రహేయమైన విషయం.ఆవిధంగా కొంతమంది ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏవిధంగా తయారు అయ్యింది అంటే 'అయ్యా గారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది'లాగా,కాస్తో,కూస్తో సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం.

- బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా

### వేసవి కాలం..అమూల్యమైన కాలం

ప్రతి సంవత్సరం వచ్చే వేసవి కాలం కేవలం ఎండలు, సెలవులు మాత్రమే కాదు, జీవితాన్ని మరింత ఉపయోగకరంగామలచుకునే ఒక గొప్పఅవకాశం.ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు, పెద్దలు అందరికీ వేసవికాలం విశ్రాంతి, వినోదం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి అనువైన సమయంగా మారుతుంది.ఈసమయాన్ని ఎలా వినియోగించుకుంటామన్నది భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుంది. చిన్నారుల విషయానికి వస్తే, వేసవి సెలవులు చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈసమయాన్ని కేవలం ఆటలకే పరిమితం చేయకుండా, సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలకు ఉపయోగిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ప్రతిఒక్కరూ తమసమయాన్ని సద్వినియోగం చేసుకుంటేవేసవి కాలం జీవితాన్ని మరింత సార్థకం చేసే కాలంగా మారుతుంది.

- డాక్టర్. వై. సంజీవ కుమార్,హైదరాబాద్

### చలివేంద్రాలు అవసరం

రాష్ట్రంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. బస్టాండ్, రైల్వే స్టేషన్,దేవాలయం, ఆఫీస్,మార్కెట్, హాస్పిటల్, విద్యా సంస్థలు, పార్కులు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో చలివెంద్రాలు ఏర్పాటుచేయాలి. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పర్యావరణానికి ముప్పు

మానవ మనుగడలో సాంకేతిక పరిజ్ఞానం భాగమైన వేళ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను సవాలుగా మారాయి. పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్ల వంటి పరికరాలు పనికిరాకుండా పోయినప్పుడు అవి ఇ వ్యర్థాలుగా మారుతాయి. భారతదేశంలో ఈ సమస్య తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది.గణాంకాలప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఇవ్యర్థాల ఉత్పత్తిలో అమెరికా, చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉంది. భారతదేశం ఏటా సుమారు 3.2మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. ఇందులో కేవలం పది శాతం మాత్రమే శాస్త్రీయంగా పునర్వినియోగం అవుతోంది. మిగిలిన వ్యర్థాలు అసంఘటిత రంగం చేతుల్లోకి వెళ్లడం వల్ల విషపూరితమైన సీసం, పాదరసం,కాడ్మియం వంటి మూలకాలునేలలోకి, నీటిలోకి చేరుతున్నాయి. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బ తినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుష్కరాలకు సన్నద్ధం

రెండువేల ఇరవైఏడులో వచ్చేగోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రెడీఅవుతుంది. కుంభమేళాకంటే భారీగా జరపాలని మన మంత్రులు ప్రకటిస్తున్నారు. కుంభమేళాలో వందలాది మంది శవాలు గంగలో కొట్టకపోయాయి. కుంభమేళా జరిగిన ప్రదేశంలోచుట్టూ రెండొందల కిలోమీటర్లుకాలుష్యంతో పనికి రాకుండా పోయింది. అంతకంటే ఎక్కువ జరగాలని ప్రభుత్వ ఉద్దేశ్యమా!ప్రభుత్వం పుష్కరాలను ప్రచారం చెయ్యకూడదు. లక్షలాది మంది ఒకేసారి నీళ్లలో మునిగితే , వాళ్ళ మురికి మొత్తం నీళ్లలో చేరిపోతుంది. ఆ నీటిని పక్కనున్న వారు నోటీలో పోసుకుంటారు. పుష్కరాలలో మునిగితే వచ్చేది పుణ్యం కాదు.అంటురోగాలు.

- నార్నె వెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### బాల్య వివాహాలను అరికడదాం

ప్రస్తుత రోజుల్లో సమాజంలో బాలబాలికలను చిన్నపటి నుండే చదువుకు దూరంగా ఉంచుతూ పారిశుద్ధ్యా రంగాలలో, ఇతర రంగాలలో చేర్పించి వారి బంగారి భవిష్యత్‌ను కాజేస్తున్నారు.వారి భవిష్యత్‌ను కాపాడాల్సిన భాధ్యత ఎంతైనా ఉంది.వాళ్ళు చదువుకుని ఉన్నత రంగాలలో రాణిస్తేనే కుటుంబాలు బాగుపడతాయి. బాల్యవివాహాలను అరికట్ట దానికి అందరూ ముందుకు రావాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# యుద్ధాలతో పర్యావరణ విధ్వంసం

ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం, ప్రధాన సాయుధ ఘర్షణల్లో 60 కంటే ఎక్కువ జీవవైవిధ్య సమృద్ధిగల ప్రాంతాల్లో జరుగుతుండటంతో పర్యావరణ ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్థానిక సమాజాలను సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. యుద్ధ సమయంలో సహజవనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు బలమైన పరిపాలన, అవినీతినిరోధక చర్యలు అవసరం. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి సంస్థల ద్వారా గ్లోబల్ సహకారం పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వం, శాంతిని సాధించవచ్చు.



డాక్టర్. పి.ఎస్. చారి

తరచుగా వివిధ దేశాల మధ్య జరిగే ప్రాంతీయ యుద్ధాలు బాంబు దాడులు సైనికచర్యల ద్వారా అడవులు, చెరువులు (వెట్‌ల్యాండ్స్), వ్యవసాయ భూములను నాశనం చేసి తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. పేలుళ్ళ, రసాయన ఆయుధాల వాడకం గాలి, మట్టి, నీటిలో విషపూరిత పదార్థాలను విడుదల చేసి దీర్ఘకాలిక కాలుష్యానికి దారితీస్తుంది. చమురు లీకులు, ఇంధన నిల్వల దహనం గాలి, సముద్రకాలుష్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వన్యప్రాణుల నివాసాలు దెబ్బతిని, జంతువులు వలసవెళ్లాల్సి వస్తుంది లేదా అంతరించిపోవచ్చు. భారీయంత్రాల వినియోగం, భూసొరంగాల వల్ల మట్టి నాణ్యత క్షీణించి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. నీటి వనరులు కలుషితమై మనుషులు, జంతువులకు అనారోగ్యకరంగా మారుతాయి. యుద్ధాలు పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలను బలహీనపరచి సహజవనరుల అక్రమ వినియోగానికి దారితీస్తాయి. యుద్ధానంతర పునర్నిర్మాణం ఇప్పటికే నష్టపోయిన పర్యావరణంపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది. యుద్ధసమయంలో పెరిగే హరిత గృహవాయువుల ఉద్గారాలు వాతావరణ మార్పులను మరింత తీవ్రతరం చేస్తాయి. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలు (1914-1918, 1939-1945) విపరీతమైన దీర్ఘకాలిక పర్యావరణ నష్టాన్ని కలిగించాయి. మొదటి ప్రపంచ యుద్ధసమయంలో, నేలలో గోతుల(ట్రెంచ్)యుద్ధాలు మాత్రమే యూరప్‌లో విస్తారమైన భూభాగాలను నాశనంచేశాయి. ఇవి వృక్షసంపదను నాశనం చేసి, మట్టిని గట్టిపరచి, నేలక్షీణత (ఎరోషన్)ను వేగవంతం చేశాయి. అలాగే క్లోరిన్, వంటి రసాయన ఆయుధాల వినియోగం మట్టి, నీటి వ్యవస్థలను విషపూరితం చేసి, భూమిని అనేక సంవత్సరాలపాటు నిరుపయోగంగా మార్చింది. చారిత్రక విశ్లేషణల ప్రకారం, లక్షల హెక్టార్ల అడవులు సైనిక అవసరాల కోసం నరికివేయబడి,నివాస ప్రదేశాలనష్టం, జీవవైవిధ్యం తగ్గుదలకు దారితీశాయి.రెండవ ప్రపంచ యుద్ధంలో, పరిశ్రమల ఆధారిత యుద్ధ విధానాల వల్ల పర్యావరణ నష్టం మరింత పెరిగింది.బాంబుదాడులు యూరప్,ఆసియా అంతటా పర్యావరణ వ్యవస్థలను ధ్వంసం చేశాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం అంచనాల ప్రకారం, యుద్ధాలు పర్యావరణ వ్యవస్థలను భంగం చేసి,నీటి వనరులను కలుషితం చేసి, సహజవనరులను తగ్గిస్తాయి. వీటి ప్రభావాలు తరతరాల పాటుకొనసాగుతాయి.రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మునిగిపోయిన నౌకలవల్ల సముద్రాలలో 15 మిలియన్ టన్నులకుపైగా చమురు విడుదలై దీర్ఘకాలిక సముద్రకాలుష్యాన్ని కలిగించింది.హిరోషిమా, నాగాసాకిపై అణుబాంబు దాడులు సుమారు4000సి ఉష్ణోగ్రత, వికిరణాన్ని సృష్టించి,వెంటనే వృక్షజాలం జంతుజాలాన్ని నాశనం చేసి, దీర్ఘకాలిక రేడియో ధార్మిక కాలుష్యాన్ని మిగిల్చాయి. సైన్స్‌డైరెక్ట్ పరిశోధనల ఆధారంగా 193 గ్లోబల్కేస్స్టడీల సమీక్ష ప్రకారం, యుద్ధాలు సాధారణంగా అడవుల నాశనం, మట్టిక్షీణత,పర్యావరణ వ్యవస్థల కుప్పకూలుటకు దారితీస్తాయి.అదనంగా, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమంనివేదికలు ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్లలో రెండు మూడవవంతు కంటే ఎక్కువప్రాంతాల్లో సాయుధ ఘర్షణలు జరిగినట్లు సూచిస్తూ, సంరక్షణ వ్యవస్థలకు తీవ్రముప్పు ఉందని చెబుతున్నాయి.వివిధ ఖండాల్లో జరిగిన ప్రధాన ప్రాంతీయ యుద్ధాలు విస్తృతస్థాయి పర్యావరణ



నష్టాన్ని కలిగించాయి. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకృతి సంరక్షణ కోసం అంతర్జాతీయ సంఘం శాస్త్రీయ జర్నల్స్ నివేదికలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. ఆసియాలో, వియత్నాం యుద్ధం (1961-1975) అత్యంత అధ్యయనం చేయబడిన ఉదాహరణలలో ఒకటి. ఈయుద్ధంలో సుమారు 11-20 మిలియన్ గ్యాలన్ల వరకు ఏజెంట్ ఆరెంజ్ వంటి హర్బిసైడ్లు పిచికారీ చేయబడి,లక్షలహెక్టార్ల అడవులు, మాంగ్రోవ్ అరణ్యాలు,జీవవైవిధ్యాన్ని నాశనం చేశాయి. సుమారు 366 కిలోల వరకు విషపూరిత డయాక్సిని విడుదలై, దశాబ్దాల తర్వాత కూడా పర్యావరణంలో నిలిచింది. పరిశోధనలు చూపించిన ప్రకారం, పిచికారీ చేసిన అడవుల్లో పక్షుల జాతులు 24వరకు మాత్రమే ఉండగా,ప్రభావంలేని ప్రాంతాల్లో 150కు పైగాఉన్నాయి. మధ్యప్రాచ్యంలో, 1991గల్ఫ్ యుద్ధం అత్యంత భయంకరమైన పర్యావరణ విపత్తులలో ఒకటిగా నిలిచింది. ఇందులో6-8మిలియన్ బ్యారెళ్ల చమురు ఉద్దేశపూర్వకంగా పర్షియన్ గల్ఫ్‌లోకి విడుదల చేయబడింది. సుమారు 700చమురు బావులను కాల్చివేయడం వల్ల భారీసముద్ర, గాలికాలుష్యం ఏర్పడింది. ఈ ఘటనలు తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలు, మత్స్యసంపద, గాలి నాణ్యతను తీవ్రంగా దెబ్బతీశాయి. యూరప్‌లో, 1990ల బాల్కను యుద్ధాల సమయంలో పరిశ్రమలపై బాంబు దాడులు జరిగి, డాన్యూబ్ వంటినదుల్లో విషపూరిత రసాయనాలు చేరి, నీటివనరులు, వ్యవసాయ భూములు కలుషితమయ్యాయి. ఆఫ్రికాలో,సూడాన్,కాంగోవంటి ప్రాంతాల్లో జరిగిన అంతర్గతయుద్ధాలు పరిపాలన బలహీనత కారణంగా అడవుల నాశనం, వన్యప్రాణుల నష్టం, సహజవనరుల అక్రమ వినియోగాన్ని పెంచాయి. ఇటీవలికాలంలో, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం అడవులు, వ్యవసాయ భూములు, నీటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా దెబ్బతీసి కాలుష్యాన్ని, హరిత గృహవాయువుల ఉద్గారాలను పెంచింది. నిపుణులు ఈ ప్రభావాలను 'ఎకోసైడ్' (పర్యావరణనాశనం)గా పేర్కొంటున్నారు. అలాగే, పశ్చిమఆసియాలోని ఘర్షణలు నీటి వనరులు, పట్టణపర్యావరణ వ్యవస్థలను ధ్వంసంచేసి పర్యావరణ ఒత్తిడిని మరింత పెంచాయి.ఆహార వ్యవసాయసంస్థ ప్రకారం, ప్రపంచ ఆహారభద్రత లోపంలో 40 కంటే ఎక్కువకు యుద్ధాలు కారణమవుతున్నాయి.ఎందుకంటేవ్యవసాయ భూములు విడిచి పెట్టబడటం లేదా క్షీణించడం జరుగుతుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ నివేదికల ప్రకారం, సుమారు 60 యుద్ధాల్లో నీటివ్యవస్థలు దెబ్బతిని, శుద్ధమైన నీటి అందుబాటును తగ్గించి, జలజీవ వ్యవస్థలకు హాని కలిగిస్తున్నాయి. నివేదికలు సూచిస్తున్నట్లుగా, పర్యావరణ పునరుద్ధరణ చాలా మందగమనంగా జరుగుతుంది లేదా పూర్తిగా జరగదు. కొన్నిపర్యావరణ వ్యవస్థలు తిరిగి పునరుద్ధరించడానికి దశాబ్దాలు లేదా శతాబ్దాలు పడుతుంది. ప్రాంతీయ యుద్ధాల ప్రభావాల నుండి సహజవనరులను రక్షించడానికి అనేక ప్రపంచ సదస్సులు, కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ఐక్యరాజ్యసమితి నిర్వహించిన మానవ పర్యావరణ సదస్సు సాయుధ ఘర్షణలు తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిస్తాయని మొదట గుర్తించి, గ్లోబల్ చర్యలకు పునాది వేసింది. ఎర్త్‌సమ్మిట్ ద్వారా రూపొందించిన అజెండా 21 సుస్థిరవనరుల నిర్వహణపై దృష్టిపెట్టి, ఘర్షణలు పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంది. వరల్డ్ సమ్మిట్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ ప్రకారం,1960 తర్వాత జరిగిన ఘర్షణల్లో సుమారు 40 సహజవనరులతో సంబంధం ఉన్నాయని, ఘర్షణలకు గురయ్యే ప్రాంతాల్లో పర్యావరణ వ్యవస్థలను రక్షించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం, ప్రధాన సాయుధ ఘర్షణల్లో 60 కంటే ఎక్కువ జీవవైవిధ్య సమృద్ధిగలప్రాంతాల్లో జరుగుతుండటంతో పర్యావరణ ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్థానిక సమాజాలను సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి.యుద్ధసమయంలో సహజవనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు బలమైన పరిపాలన, అవినీతినిరోధక చర్యలు అవసరం. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి సంస్థల ద్వారా గ్లోబల్ సహకారం పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వం, శాంతిని సాధించవచ్చు. ●

# బెంగాల్ ఫలితం దేశ రాజకీయాలకు కొత్త దారి

తిప్పర్తి శ్రీనివాస్

భారత రాజకీయాల్లో ప్రతి ఎన్నిక ఒక ప్రాంతీయ కథ మాత్రమే కాదు, అది దేశ రాజకీయ దిశను సూచించే సంకేతాల సమాహారం. తాజాగా వెలువడిన బెంగాల్ ఫలితాలు కూడా అలాంటివే. ఎన్నో సంవత్సరాలుగా అజేయ కోటగా నిలిచిన తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ, 'నమోషా' వ్యూహం ఆ కోటను బలంగా కదిలించింది. నరేంద్ర మోడీ, అమిత్ షా ద్వయం చేపట్టిన సమగ్ర వ్యూహం, మైక్రో మేనేజ్‌మెంట్, బలమైన నేరేటివ్ నిర్మాణాలు ఈఫలితాల్లో కీలకపాత్ర పోషించాయి. అయితే ఈ ఫలితాలను కేవలం ఒక పార్టీ విజయం, మరొకటి ఓటమిగా మాత్రమే చూడడం సరిపోదు. ఇది ఒక పెద్ద సామాజిక రాజకీయ మార్పు ప్రతిబింబం. ముఖ్యంగా మమతా బెనర్జీ నాయకత్వంపై వచ్చిన ప్రజాభిప్రాయం, ఆమె విధానాలపై ఉన్న అసంతృప్తి, మార్పు కోసం ప్రజల్లో పెరిగిన ఆకాంక్షలు ఈ తీర్పులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు కొత్తవి కావు. పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణలు, స్థానిక స్థాయిలో హింసాత్మక రాజకీయాలు ఇవన్నీ కలిపి ప్రజల్లో విసుగు కలిగించాయి. ముఖ్యంగా సనాతన ధర్మంపై ఆమె పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు, ఆ భావజాలాన్ని గౌరవించే పెద్ద వర్గాన్ని దూరం చేశాయనే అభిప్రాయం బలపడింది. భారతదేశం వంటి దేశంలో సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలు రాజకీయాల్లో కూడా ప్రభావం చూపుతాయి. ఆ విలువలను విస్మరించడం లేదా విమర్శించడం ప్రజలలో ప్రతికూల ప్రతిస్పందనను రేకెత్తించడం సహజం.ఇక్కడ ప్రశ్న వస్తుంది మమతను ప్రజలు పూర్తిగా తిరస్కరించారా? లేక ఇది ఒక హెచ్చరికా? నిజానికి, ఈ ఫలితాలు రెండింటి మేళవింపుగా చూడాలి. ప్రజలు పూర్తిగా ఒక నాయకత్వాన్ని తృణీకరించకపోయినా, తమ అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తంచేశారు. ఇది ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన పరిణామం.ఓటరు ఎప్పుడూ మౌనంగా ఉండడు. సరైన సమయంలో తన తీర్పును చెబుతాడు. ఇంకా ఒక ముఖ్యఅంశం బిజెపి పెరుగుదల.గతంలో పరిమిత స్థాయిలో ఉన్నపార్టీ, ఈసారి గణనీయమైన స్థాయికి చేరుకుంది.



ఇది కేవలం హిందుత్వనేరేటివ్ వల్లనేకాదు, కేంద్రప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, బలమైన నాయకత్వ ప్రతిభకూడా దీనికితోడయ్యాయి. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' అనే నినాదం బెంగాల్‌లో ఎంతవరకు పనిచేసిందో ఈ ఫలితాలు చూపిస్తున్నాయి. అయితే,ఈ విజయాన్ని కూడా సమతుల్యంగా విశ్లేషించాలి. బెంగాల్ రాజకీయాలు ప్రత్యేకమైనవి. భాష, సంస్కృతి, ప్రాంతీయ గర్వం ఇవి అన్నీ అక్కడి ఓటింగ్ ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. అందు వల్ల, ఒక ఎన్నిక ఫలితంతోనే పూర్తి రాజకీయ మార్పు జరిగిపోయిందని చెప్పడం అతిశయోక్తి అవుతుంది. కానీ ఇది ఒక కీలకమలుపు మాత్రం అనడంలో సందేహం లేదు. మమతా బెనర్జీకి ఈఫలితాలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి.పాలనలో పారదర్శకత, ప్రజలతో నేరుగా అనుసంధానం, విభజనాత్మక వ్యాఖ్యలకు దూరంగా ఉండడం అవసరం. అదే సమయంలో, బిజెపికి కూడా ఇదిఒక బాధ్యతను ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన ఈ మద్దతును నిలబెట్టుకోవాలంటే, వారు చూపించిన నమ్మకాన్ని నెరవేర్చాలి. బెంగాల్ ఫలితాన్ని ఒక పెద్ద దృక్కోణంలో చూడాలి. ఇది కేవలం ఒక రాష్ట్ర రాజకీయ పరిణామం కాదు, దేశ రాజకీయాల్లో మారుతున్న ధోరణులకు ప్రతిబింబం.ప్రజలుఇకపై కేవలం భావోద్వేగాలతో కాకుండా, పనితీరు, పారదర్శకత, విలువల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి. ●

# సాంకేతిక చేయూతతో కులవృత్తుల అభివృద్ధి

దాడిశెట్టి శ్యామ్ కుమార్

భారతదేశంలో కుల వ్యవస్థ అనేది పూర్వకాలం నుండి వ్యక్తుల సమూహాలు, బ్రతుకుతెరువు కోసం చేసే పనులను బట్టి, వృత్తి ప్రాతిపదికన వ్యవస్థీకృతమైనటువంటి సాంఘిక, సామాజిక శ్రమ జీవన విధానాలకు ప్రతిబింబాలుగా నిలుస్తూ ఉంటాయి. కాలగమనంలో గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో మానవ జీవన శైలికి కావాల్సిన అవసరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో అనేక పెనుమార్పులు చోటుచేసుకుంటూ మానవ సహజ సామర్థ్యాలతో పాటు వృత్తి నైపుణ్యాలు వస్తువు ఉత్పత్తిల్లో నూతన విధానాలు గోచరిస్తూ కులవృత్తుల్లో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలు ఉపయోగించడంవల్ల వస్తు ఉత్పత్తికి సంబంధించినటువంటి పని చేసేవారి సంఖ్య సహజంగా కొంత తగ్గి ఉండవచ్చు. కానీ పూర్తిగా కులవృత్తుల్లోకి సాంకేతిక ఉపకరణాలు అందుబాటులోకి రావడం తక్కువ సమయంలో ఎక్కువ వస్తు ఉత్పత్తులను తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని కులవృత్తుల్లోకి సాంకేతిక విధానాలు రావడం వల్ల సాధారణ కులవృత్తులు చేసే పనివారికి పనులు తగ్గిపోయాయి అనే వాదనలు లేకపోలేదు. దీనికి కారణం కులవృత్తుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెసులుబాటు ఉన్న వారి దగ్గరే సాంకేతిక ఉపకరణాల వినియోగం నిక్షిప్తమై ఉండడం దాన్ని ఉపయోగించే వ్యవస్థమీద పూర్తి అవగాహన సరిపడా వినియోగం కొంతమంది సాధారణ కులవృత్తుల వారికి లేకపోవడంతో సాంకేతిక ఉపకరణాలు వస్తు ఉత్పత్తులలో కూలీలను గణనీయంగా తగ్గించిఉండవచ్చు.ఈ క్రమంలో సాంకేతిక ఉపకరణాలు అందిపుచ్చుకోలేని వారుకొందరు కులవృత్తి పనులు వదిలేసి వేరేపనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిపోతున్నారు అనే భిన్నఅభిప్రాయాలు తరచూ వినిపిస్తుండడం గమనార్హం.అయితే ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ మొత్తం ప్రపంచాన్ని శాసిస్తుంది అని అనుకోవడం సరైనదేనా కాదా అనే అంశంలో టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటికీ, కుటీర పరిశ్రమలతో పాటు చేనేత, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, లాంటి అనేకరకాల కులవృత్తులలో ఆధునిక యాంత్రిక టెక్నాలజీ యంత్ర పరికరాలు వినియోగం పెరుగుతున్న జనాభా దృష్ట్యా అవసరమైనదే మానవుడు దాన్ని సరైన రీతిలో వినియోగిస్తే టెక్నాలజీ అవసరం ఉంటుంది. లేకుంటే వినియోగంలోకి రాకుండా పోతుంది కాబట్టి టెక్నాలజీ మానవ నిర్వహణ పద్ధతినిబట్టి ఉంటుంది. కానీ టెక్నాలజీ పూర్తిగామానవుని మీద ఆధిపత్యం చలాయించడం అనేది దాదాపుగా ఉండకపోవచ్చు. ఒకప్పుడు కులవ్యవస్థతో వ్యవస్థీకృతమైన గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సైతం కులవృత్తులతో నిరంతరం వారికి అనునిత్యం చేతినిండా పని నిండుగా ఉండేది.దీనికి ప్రధాన కారణం అప్పుడు యంత్ర సాంకేతికత విధానం అంతగా



లేకపోవడం ఉత్పత్తి చేసే వస్తువులు చేతులతోనే కాకుండా రకరకాల సాంప్రదాయ పనిముట్లను ఉపయోగించేవారు. కాలక్రమేణా పనిముట్ల వాడకంతోపాటు ఆధునిక సాంకేతికత తోడవడంతో శ్రమ కాస్త తక్కువై వస్తుఉత్పత్తి మరింత సులభతరమైంది. కానీ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కొందరిలో సాంకేతిక యంత్ర పరికరాల వినియోగం నైపుణ్యాలపై తగినంత పట్టులేకపోవడమే కొంత గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో పనులు కరువైపోయిన పరిస్థితి ఏర్పడి ఉండి ఉండవచ్చు. కానీ కేవలం టెక్నాలజీ కులవృత్తుల్లోకి చొచ్చుకు వచ్చి కులవృత్తుల వారికి తగినంత ఆదరణ కరువైంది అనేభావన కేవలం అపోహ మాత్రమే కావచ్చు. ఏది ఏమైనప్పటికీ సాంకేతికత కూడిన యంత్రపరికరాలు గ్రామీణ మారుమూల ప్రాంతంలోకి రావడం వాటి వినియోగం నైపుణ్యాలను తగినంతగా కులవృత్తుల వారుమరింత అందిపుచ్చుకోవాల్సిన అవసరంఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కుటీర పరిశ్రమలలో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలపై గ్రామీణ ప్రజల్లో ప్రతిఒక్కరు అవగాహన నైపుణ్యాలను కలిగే విధంగా ప్రయత్నిస్తే గ్రామీణ ప్రాంతం కుల వృత్తుల్లో కూడా సాంకేతిక యంత్ర పరికరాలు ఉపయోగించే వ్యవస్థమీద ప్రతి ఒక్కరికి పట్టు దొరుకుతుంది. అయితే మారుతున్న కాలానుగుణంగా సమాజంలో వస్తున్న మార్పులకు కొత్త తరం ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రత్యేకమైన కులం వారే నిర్దిష్టమైన పనులు చేయాలనే నియమాలున్నట్టు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కొన్ని సందర్భాల్లో కనిపించడం లేదు.దీనికికారణం కుల వృత్తుల్లో ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందినట్లు మానవ ఆలోచన విధానాల్లో కూడా పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి కాబోలు.కానీ ఎక్కువశాతం ఒకేమార్గాన్ని కాకుండా ఆయా విషయాల్లో సాధించిన నైపుణ్యాలతో కులాన్ని ప్రాతిపదికగా తీసుకోకుండా సాధ్యమైనంతగా విభిన్నరంగాల్లోకి ఉపాధి అవకాశాల కోసం వెళ్తుండడం సర్వసాధారణంగా గోచరిస్తుంది. ప్రభుత్వాలు కూడా వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వృత్తిపరమైన విషయాల్లో వస్తున్న ఆధునిక పోకడలకు అనుగుణంగా టెక్నాలజీపై అవగాహనతోపాటు సరైన నైపుణ్యంతో యంత్ర ఉపకరణాలను వినియోగించే విధానాన్ని కులవృత్తుల వారితోపాటు అందరికీఅందించాలని ఆలోచిస్తుండడం అభినందనీయం.గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కులవృత్తుల వారు వస్తువులు ఉత్పత్తి చేసుకునే క్రమంలో సాంకేతికతను వినియోగించేతీరు అందరికీ సులభతరంగా ఉంటే తప్పనిసరిగా గ్రామీణవ్యవస్థలో కూడా ప్రతి ఒకరికి చేతినిండా పని తప్పనిసరిగా ఉంటుందేమో. కాబట్టి టెక్నాలజీ కేవలం మానవుని సహాయకారిగా ఉండి శ్రమను తగ్గిస్తుంది తప్ప కులవృత్తులను శాసించే విధంగా మాత్రం ఉండదేమో. అయితే ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న మానవ అవసరాలకు ఉపయోగకరమైనది కానీ టెక్నాలజీ కుల వృత్తుల పనులలో కొంత మానవ భాగస్వామ్యాన్ని తగ్గించాయి తప్ప మొత్తానికే మానవ ప్రమేయం లేకుండా టెక్నాలజీ వినియోగం అనేది సాధ్యం కాదు అని అనిపిస్తుంది. ఈ క్రమంలో రాబోవు కాలాల్లో పూర్తిస్థాయిలో మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వృత్తిలో వస్తున్న ఆధునిక యాంత్రిక సాంకేతిక ఉపకరణాల వినియోగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనే తిరిగి అనేక ఉపాధి అవకాశాలకు ఆస్కారం ఉంటుంది. తద్వారా విభిన్న రకాల కుల వృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన దిశగా సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆశించవచ్చు. ●

MN 5 PAGE-GNT :MN 5 PAGE-GNT 01/01/2001 10:21 Page 1



గుంటూరు వార్త

# మాచర్ల శివారు వార్డుల ప్రగతే ధ్యేయం

## ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 6 ప్రభాతవార్త:** పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం పట్టణంలోని 8, 29 వార్డుల్లో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. రోడ్లు సరిగా లేని ప్రాంతాల్లో స్వయంగా ద్విచక్రవాహనంపై తిరుగుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు.



**అభివృద్ధి పనుల పరిశీలన..**

సీఎం చంద్రబాబు నాయుడు మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీల ఆధునికీకరణ కోసం సుమారు రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టబోయే పనుల ప్రతిపాదనలను ఎమ్మెల్యే స్వయంగా వార్డుల్లో పర్యటించి పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో కలిసి పనుల అమలుపై చర్చించారు.

**సమస్యల పరిష్కారానికి హామీ..**

పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. గత రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన అభివృద్ధిని, సీఎం చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో పరుగులు పెట్టిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**బడి వీడిన పిల్లలను చూసి చలించిన ఎమ్మెల్యే**

29వ వార్డులోని ఎరుకల కాలనీలో పర్యటిస్తుండగా కొంతమంది పిల్లలు బడికి వెళ్లకుండా ఉండటాన్ని ఎమ్మెల్యే గమనించారు. వెంటనే వారి తల్లిదండ్రులను పిలిచి ఆరా తీశారు. పిల్లలను చదువుకు దూరం చేయడంపై వారిని మందలిస్తూ, ప్రతి బిడ్డను బడికి పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని, బడి వీడిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, సీనియర్ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, భాగం హనుమంతరావు, మద్దిగపు శ్రీనివాసరెడ్డి, మాచర్ల వాసు, వజ్రంనాయక్, శాంతి, చల్లా రాజారత్నం, చిన్న అంజి, శ్యామ్, ఉషాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**మంగళగిరి, మే 6, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 13వ తేదీన మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో పర్యటించనున్ననేపథ్యంలో గుంటూరు



జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ పర్యటన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రైవేటు ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లలో ఎటువంటి లోటు పాటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు పెళ్లి కుమారునిగా శ్రీనివాసుని దర్శనం

**తెనాలి,మే6,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణం వైకుంఠపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు,విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నా యని. ఆలయ కార్యనిర్వహణాధికారి వి. అనుపమ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయ ప్రధాన అర్చకులు అళహరి రవికుమార్ తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ మరియు లడ్డు ప్రసాదం భక్తులకు అందుబాటులో ఉంచామని, అంతేకాకుండా, వాలంటీర్ల సేవలను వినియోగించుకుంటూ, భక్తుల దర్శనానికి ఎటువంటి ఆటంకం




భాగంగా మొదటి రోజు బుధవారం శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారునిగా అలంకరించారు. మే 6వ తేదీ బుధవారం నుండి 12వ తేదీ వరకు,వారం రోజులపాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు, తెనాలి పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారుగా పదివేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆమేరకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.6వ తేదీ బుధవారం మొదటిరోజు, శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారునిగా దర్శనమిచ్చారు. సాయంత్రం శ్రీ స్వామివారికి అంకురారోపణ మరియు ధ్వజారోహణ నిర్వహించామని, కలగకుండా క్యూలైన్ల ద్వారా దర్శనం చేసుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను, ఆలయ అర్చకులు,సేవకులు, భక్తులతో కలిసి సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, దయచేసి భక్తులు కూడా సహకరించి శ్రీ స్వామివారి కళ్యాణం, బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. అనుపమ భక్తులకు సూచించారు.

# పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

## ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** ఎన్నికల హామీలు, ప్రజల ఆకాంక్షలే తన తొలి ప్రాధాన్యాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కోసం ముఖ్యమంత్రి తదితర మంత్రులను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ కలిసినట్లు చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు, ఆమోదాలు, నిధుల కేటాయింపులు వంటి అనేక అంశాలపై జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా ఇంచార్జి మంత్రి, పార్లమెంట్ సభ్యునితో సహా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌లను కలిసి చర్చించడం జరిగింది. పార్టీ బలోపేతం, కార్యకర్తల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన వంటి అంశాలపై చర్చించారు. పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి వివిధ పనుల కోసం రూ.265కోట్లు నిధులను, పరిపాలనా అనుమతులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ వివరించారు. అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు నల్లా డ్రెయిన్ అభివృద్ధి, నల్లా డ్రెయిన్ నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు, మంగళగిరి, చేబ్రోలు మండలాల్లో నీటి ఎద్దడిని నివారించడానికి, భూసేకరణ, అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. దీని అంచనా వ్యయం రూ.54.75కోట్లు. సుద్దపల్లి, ములుకుదురు-1ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడం ద్వారా సుమారు 1160ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. దీని వల్ల నాలుగు గ్రామాల్లోని 850మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీని వ్యయం రూ.7.50కోట్లు. గుంటూరు-బాపట్ల(సూర్యలంక) రహదారి పనులు: నారాకోడూరు నుండి పొన్నూరు వరకు ఉన్న రహదారిని అభివృద్ధి చేయడంతోపాటు బైపాస్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు పిపిపి పద్ధతిలో రూ.185కోట్లు వ్యయంతో చేపట్టాలని ప్రతిపాదన. కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం: నియోజకవర్గంలోని బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో రూ.7.35 అంచనా వ్యయంతో 29కమ్యూనిటీ హాళ్ళను నిర్మాణం



చేపట్టనున్నారు. ఆటోనగర్ ఏర్పాటుకు రూ.10కోట్లు కేటాయించారు. ప్రస్తుతం దీని కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఉప్పలపాడు పక్షుల కేంద్రం అభివృద్ధికి రూ.0.90కోట్లు ప్రతిపాదన వంటివి ప్రధానాంశాలుగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నిధులను కోరారు.

# సప్లమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

**గుంటూరు విద్య, మే 6 ప్రభాతవార్త :** పదవి తరగతి సప్లమెంటరీలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. పదవి తరగతి సప్లమెంటరీ పరీక్షలు, ఒకటవ తరగతిలో పిల్లలను చేర్పించడంపై బుధవారం జిల్లా కలెక్టర్ విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు స్టడీ అవర్స్ విధిగా జరగాలని ఆదేశించారు. 20 రోజుల పాటు జరిగే స్టడీ అవర్స్ లో విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నాడో గుర్తించాలని, మంచి తర్ఫీదు అందించి వారిలో విజ్ఞాన తృష్ణ పెంచడంతో పాటు సమర్థత పెంచాలని అన్నారు. ప్రతి ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు ఇందులో శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. విద్యార్థి ఏ సబ్జెక్టు లో ఫెయిల్ అయినా, ఉపాధ్యాయులు అందరూ బాధ్యత వహిస్తారని హెచ్చరించారు. పదవ తరగతిలో తప్పిన విద్యార్థులు అందరూ సప్లిమెంటరీ పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు స్వయంగా ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా పరీక్షలు రాసి వారి భవిష్యత్తుకు పునాదులు పడాలని సూచించారు.

**.ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరాలి..**

ఐదవ సంవత్సరం పూర్తి చేసుకున్న ప్రతి చిన్నారి ఒకటవ తరగతికి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని జిల్లా కలెక్టర్ అన్నారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సిబ్బంది అంచనాల మేరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన చిన్నారులు 22,672 మంది ఉన్నారని, అయితే కనీసం 12,470 మంది పిల్లలను చేర్పించాలని లక్ష్యం నిర్ణయించడం జరిగిందన్నారు. లక్ష్యం సాధించాలని స్పష్టం చేశారు. ఒకటవ తరగతిలోకి ఇప్పటి వరకు 30 శాతం మాత్రమే ఎన్రోల్మెంట్ జరిగిందన్నారు. మంగళగిరి, గుంటూరు, తెనాలి, కొల్లిపర, చేబ్రోలు మండలాలు లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నుండి ఐదు సంవత్సరాలు నిండి బయటకు వస్తున్న చిన్నారులు 10,679 మంది ఉన్నారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ప్రధాన ఉపాధ్యాయుడు సమన్వయం చేసుకోవడం



ద్వారా ఆ చిన్నారులు అందరిని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించవచ్చని చెప్పారు. పాఠశాలకు అనుసంధానం అయిన అంగన్వాడీ కేంద్రాలను ప్రణాళిక ప్రకారం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఇతర ప్లే స్కూల్స్ ను కూడా గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలలో ఎన్రోల్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యాధికులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, మౌళిక వసతులు, క్రీడా మైదానం ఉన్నాయని, ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఒత్తిడి లేని విద్యను పొందుతున్నారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పైసా ఖర్చు లేక ప్రామాణిక విద్య పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలలో నో వేకెన్సీ బోర్డులు కనిపించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఎన్రోల్మెంట్ లో గుంటూరు జిల్లా ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన పాల్గొన్నారు.

# రెండేళ్ళ తరువాత పరీక్షలు..?

## ఏఎన్‌యు తీరుపై విద్యార్థుల మండిపాటు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే6,ప్రభాతవార్త:** పరీక్షా భవన్ అధికారుల నిర్లక్ష్యంతో పరీక్షలకు నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్ళ 2నెలలు గడిచిన తరువాత పరీక్షల నిర్వహణకు టైం టేబుల్ ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సిఇగా బి.నరసారెడ్డి విధులు నిర్వహిస్తున్న సమయంలో పిజి ఆర్ట్స్, సైన్స్, ఎల్ఎల్ఎం, ఎంసిఏ, ఎంబిఏ, ఎంఇడి, పిజి ప్రవేట్ స్టడీ, బిపిఇడి, డిపిఇడి, ఎంపిఇడి కోర్సులు పూర్తిచేసి ఫెయిల్ అయిన వారికోసం వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షలు నిర్వహించేందుకు 2024 ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పటినుంచి నేటివరకు ఈ పరీక్షలు జరగలేదు. ఆతరువాత సిఇగా వచ్చిన అధికారులు




రెగ్యులర్ పరీక్షలపై దృష్టిసారించారేగానీ, వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షలను పట్టించుకోలేదు. ఏళ్ళు గడిచినా అభ్యర్థులు వేడుకుంటున్నా అధికారులు మాత్రం చూద్దాం, పరీక్షలు పెడదాం అంటూ కాలయాపన చేసుకొచ్చారు. తీరా పదవీకాలం పూర్తయ్యేనాటికి హడావిడిగా పరీక్షలు నిర్వహించాలి, కొత్త నోటిఫికేషన్‌లు ఇవ్వాలి అంటూ హంగామా చేశారు. దీంతో వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షలు నిర్వహించేందుకు పరీక్షల టైంటేబుల్ ప్రకటించారు. ఇదంతా ఒక విభాగం చేస్తే పరీక్షలు నిర్వహణ మాత్రం కోఆర్డినేటర్ కార్యాలయం చేయాల్సివచ్చింది. పరీక్షా పేపర్ల రూపకల్పనపై ప్రతిష్టంబన నెలకొంది. కోఆర్డినేటర్ కార్యాలయం తాము ఇంత హడావిడిగా ప్రశ్నాపత్రాలు రూపకల్పన చేయడం కుదరదని, సిలబస్ మారిందని, తదనుగుణంగా ప్రశ్నాపత్రాలు రూపొందించాల్సి ఉంటుందని తేల్చిచెప్పినట్లు సమాచారం. తమకు ఎటువంటి సమాచారం లేకుండ టైం టేబుల్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించినట్లు వినికిడి. దీనికి పిజి పరీక్షల విభాగం ఇప్పటికే సంవత్సరాలు గడిచాయి ఇంకా సమయం కోరితే అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని సమాదానం ఇవ్వడంతో కోఆర్డినేటర్ కార్యాలయం ప్రమేయం లేకుండా టైం టేబుల్ ఇవ్వడం సరికాదని, పరీక్షలు ఎలా నిర్వహిస్తారో చూస్తామని చెప్పినట్లు వేగుల సమాచారం. టైంటేబుల్ ఇచ్చాక పరీక్షలు నిర్వహించాల్సిందే అంటూ పీజీ విభాగం కూడా సమాదానం ఇవ్వడంతో విషయం చిలికిచిలికి అధికారుల చెంత చేరింది. వారు పీజీ విభాగం అధికారులను, కోఆర్డినేటర్ కార్యాలయ అధికారులను పిలిచి శాంతియుత చర్చలు జరపడంతో పీజీ విభాగం పరీక్షల నిర్వహణ షెడ్యూల్‌లో మార్పులు చేసింది. ముందుగా ప్రకటించినట్లు ఈనెల 5నుంచి పరీక్షలు జరగాల్సి ఉండగా వాటిని 14వ తేదీ నుంచి నిర్వహించేందుకు అంగీకారం కుదిరిందని తెలిసింది. కాగా రెండేళ్ళ క్రితం పరీక్షల షెడ్యూల్ ఇస్తే ఇప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నామని అభ్యర్థులకు సమాచారం వెళ్ళడంతో విస్తుపోయిన అభ్యర్థులు 'కన్నారా నాగార్జునలో లీలలు' అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా బుధవారం పలువురు అభ్యర్థులు పరీక్షాభవన్‌కు వచ్చి వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షల వివరాలు కోరడంతో అక్కడి సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కల్పించుకుని సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

**ఏఎన్‌యు పీజీ వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షల షెడ్యూల్ విడుదల**

వర్సిటీ పరిధిలో పీజీ కోర్సులకు వన్‌టైం ఆపర్చునిటీ ద్వారా పరీక్షలు నిర్వహించేందుకు షెడ్యూల్‌ను సిఇ ఆలపాటి శివప్రసాదరావు విడుదల చేశారు. బి.ఫార్మశీ, ఎం.ఫార్మశీ, ఎల్ఎల్‌బి, బిఇడి, ఫార్మా.డి, బి.టెక్, ఎం.టెక్ కోర్సులకు అవకాశం కల్పించామన్నారు. పరీక్షలు జూలై 13 నుంచి జరుగుతాయని పేర్కొన్నారు. బి.ఫార్మశీ కోర్సుల్లో ఓఆర్/ఎన్ఆర్/ఆర్ఆర్ అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మూడు పేపర్లలోపు ఉంటే రూ.6వేలు, ఆ తరువాత ఒక్కో పేపర్‌కు రూ.2వేలు ఫీజుగా నిర్ణయించారు. ఫీజులను జూన్ 26లోగా చెల్లించాలని, రూ.500 అపరాదంతో 27లోగా చెల్లించవచ్చునన్నారు. ఎం.ఫార్మశీలో పేపర్లకు రూ.6వేలు, ఆతరువాత ఒక్కోపేపర్‌కు రూ.1వెయ్యిలను జూన్ 26లోగా చెల్లించాలన్నారు. 3ఏళ్ళ, 5ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సులకు 4 పేపర్ల లోపు రూ.6వేలు, ఆ తరువాత ఒక్కో పేపర్‌కు రూ.10వెయ్యి చొప్పున, మూట్ కోర్టుకు రూ.1వెయ్యి, నాన్ అప్పియరెన్స్ ఫీజు రూ.2420, జూన్ 26లోగా చెల్లించాలన్నారు. అలాగే బియిడి కోర్సుకు 3పేపర్ల లోపు రూ. 6వేలు, ఆపై అదనపు పేపర్‌కు రూ.1వెయ్యి, నాన్ అప్పియరెన్స్ ఫీజు రూ.2420 చొప్పున చెల్లించాలన్నారు. ఈ పరీక్షలకు సంబందించి పూర్తి సమాచారం వర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని సిఇ తెలిపారు.

# పల్నాడు జిల్లా అభివృద్ధికి రూ.10 లక్షలు విరాళం

## పల్నాడు జిల్లా కలెక్టర్‌కు చెక్కు అందజేసిన సామినేని

**చిలకలూరిపేట, మే 6,ప్రభాతవార్త:** జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారంగా గుంటూరు టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సామినేని కోటేశ్వరరావు రూ.10 లక్షల సీఎస్ఆర్ నిధులను ప్రకటించారు. బుధవారం మధ్యాహ్నం మండలం గోపాలంవారిపాలెంలోని టెక్స్‌టైల్ పార్కును జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సందర్శించారు. ఈ సందర్భంగా సామినేని కోటేశ్వరరావు కలెక్టర్‌ను కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. అనంతరం ఆయన జిల్లాలో నూలు మిల్లుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.



# అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న బాల,బాలికలు ప్రభుత్వపాఠశాలలో చేరే విధంగా సమిష్టిగా కృషి చేయాలి

## మోడల్ ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు డిఇఓ సూచన

**గుంటూరు విద్య మే 6 ప్రభాతవార్త :** గుంటూరు నగర పరిధిలోని మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ క్యాచ్‌మెంట్ పరిధి ఉన్న విద్యార్థులందరిని తమ పాఠశాలలో చేర్పించాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ డాక్టర్ షేక్ సలీం బాషా అన్నారు



గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి శ్రీ యేసు బాబు, సెక్రెటరీ శ్రీ తిరుమలేష్ మరియు గుంటూరు తూర్పు మరియు పశ్చిమ మండలాల చెందిన నలుగురు ఎంఈఓ లతో పాటు మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వపాఠశాలలో చేరే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా ప్రభుత్వం కల్పించే అన్ని రకాల సదుపాయాలను , ఉచిత పథకాలను, ప్రయోజనాలను తల్లిదండ్రులకు తెలియజేసి దాని ద్వారా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని, తమ పాఠశాల యాజమాన్య కమిటీలు మరియు తల్లిదండ్రుల సహకారము తీసుకోవాలని, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల ఫలితాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని, ప్రతిరోజు స్వచ్ఛందంగా తమ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకుప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను చేపట్టాలని వారు అన్నారు గత విద్యా సంవత్సరం పాఠశాలలో చదివిన ఏ ఒక్క విద్యార్థి కూడా డ్రాప్ అవుట్ లేకుండా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు మరియు పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది మరియుసమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలక సంఘ పరిధిలో జనగణన

## పర్యవేక్షించిన కమిషనర్ రమ్య కీర్తన

**నరసరావుపేట, మే 6, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సెన్సస్ 2027 (జనగణన) ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా పురపాలక సంఘ పరిధిలో జనగణన నిర్వహిస్తున్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన క్షేత్రస్థాయిలో పర్యటించారు. నగరంలోని పలు డివిజన్లలో ఎన్యుమరేషన్ (జనగణన నమోదు) జరుగుతున్న బ్లాకులను వారు స్వయంగా సందర్శించారు.ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి



వివరాలు సేకరిస్తున్న తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలోపరిశీలించారు.డేటా ఎంట్రీలో ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.నిర్ణీత కాలపరిమితిలోగా ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు., ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. "జనగణన అనేది దేశాభివృద్ధికి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు అత్యంత కీలకంఅనిపేర్కొన్నారు.ఎన్యుమరేటర్లకు ప్రజలందరూ సహకరించి, సరైన వివరాలు అందించాలని సూచించారు. ఈ ప్రక్రియను విజయవంతం చేయాలి" అని కోరారు.ఈ పర్యటనలో కమిషనర్ రమ్య కీర్తన తో పాటు సెన్సస్ నోడల్ అధికారులు, సూపర్వైజర్లు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజికాభివృద్ధికి విద్యా ప్రగతి దోహదం

## - అంబేద్కర్ చైర్, డెమొక్రసీ ఫోరం వర్క్‌షాపులో వక్తలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే6,ప్రభాతవార్త:** సామాజికాభివృద్ధికి విద్యా వికాసం, ప్రగతి దోహదపడతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఏఎన్‌యులోని డాక్టర్ అంబేద్కర్ చైర్, కాకినాడలోని డెమొక్రసీ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అకడమియా అండ్ సొసైటీ అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాపుకు అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యం, విద్యావంతం చేయడంలో అకడమియా కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నేడు ప్రతిఅంశంలో సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ కీలకంగా ఉన్నాయని, యువత సామాజిక వికాసం, విజ్ఞానం పెంపొందించు అంశాలలో వీటిని ఉపయోగించుకోవాలన్నారు. మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మనకు ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛ వంటి వాటిని ఏడున్నర దశాబ్దాల తరువాత కూడా మనం పొందగలుగుతున్నామా అనేది ప్రతి ఒక్కరు ప్రశ్నించుకోవాలన్నారు. దేశంలో న్యాయవ్యవస్థ కొంత ఒత్తిడికి గురౌతుందనే సందేహం కలుగుతుందన్నారు. మరొక మాజీ ఎంఎల్‌సి ఏఎస్ .రామకృష్ణ మాట్లాడుతూ కులతత్వం నిర్మూలన కానంతకాలం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం వ్యర్థమన్నారు. ఆచార్య వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ చైర్ సామాజిక పరిశోధన సంస్థలు, విశ్వవిద్యాలయాలతో ఎంఓయు కలిగిఉందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువతను సామాజిక అంశాలలో చైతన్యం చేయాలనే లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, బాబూ జగ్జీవన్‌రాం చైర్ డైరెక్టర్ ఆచార్య పి.జె.రత్నాకర్, డెమోక్రసీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ అబ్బయ్య, కార్యదర్శి డాక్టర్ ఓ.శ్రీనివాస్, విట్ లా వర్సిటీ డీన్ ఆచార్య చక్కా బెనర్జీ, రాజకీయ విశ్లేషకులు బి.మోహనరావు, వ్యక్తిత్వ వికాస నిపుణులు డా.ప్రత్యూష సుబ్బారావు, అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్, సిబ్బంది డా.వి.శ్రీనివాస్, ఎన్.అబ్రహం, పరిశోధకులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు పరిధిలో ఓడిల మాయాజాలం..!

- అనుబంధ కళాశాలల ఇష్టారాజ్యం
- లబోదిబోమంటూ విలపిస్తున్న విద్యార్థులు
- రోజుకు కనీసం 10 డూప్లికేట్ ఓడిలు జారీ
- ఈ విధానంతో వర్సిటీకి ఏడాదికి రూ.2కోట్లు నష్టం..!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే6, ప్రభాతవార్త:** వర్సిటీ పరిధిలో యూజి, పీజీ, బి.టెక్, ఫార్మశీ, బియిడి వంటి కోర్సులకు సంబందించి విద్యార్థులకు అందించే ఓడి (ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్)ల మాయాజాలం నడుస్తుంది. గత కొన్నేళ్ళ వరకు ఏ కోర్సు విద్యార్థులైనా వర్సిటీలోనే ఓడిలను తీసుకోవాలనే నిబంధన ఉండగ అటానమస్ (స్వయంప్రతిపత్తి) కలిగిన కళాశాలలకు మినహాయింపు ఉంది. రెగ్యులర్, ప్రవేట్, అనుబంద కళాశాలలన్నీ వర్సిటీ నుంచే ఓడిలను తీసుకోవాలి. వర్సిటీలో ఉద్యోగులు ఓడిలకు వచ్చే వారి నుంచి లంచం తీసుకుంటున్నారనే అభియోగాలతో గడిచిన కొద్ది సంవత్సరాల నుంచి ఆయా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థుల ఓడిలను కళాశాలలకు పంపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇదిబాగానే ఉందని అప్పట్లో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. రానురాను కళాశాలల తీరు మారింది. వర్సిటీ నుంచి ఓడిలను తీసుకెళ్తున్న కళాశాలలు విద్యార్థులకు వారి ఓడీలను ఇచ్చేందుకు ఫీజుల రూపంలో భారీగా వసూలు చేస్తున్న సందర్భాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కళాశాలల్లో కనీసం రూ.5వేలు చెల్లించి మరీ ఓడిలను తీసుకునే పరిస్థితి నెలకొంది. అదే యూనివర్సిటీకి వస్తే రూ. 1వెయ్యిలోపే ఫీజులు ఉండటం గమనార్హం. కళాశాలల్లో అంతఫీజులు చెల్లించలేని విద్యార్థులు వర్సిటీకి వచ్చి తమకు ఓడి కావాలని దరకాస్తు చేసుకుంటున్నారు. వారి దరకాస్తులను పరిశీలించిన సంబందింత సెక్షన్ అధికారులు మీ ఓడిలు ఇప్పటికే కళాశాలలకు వెళ్ళాయని ఇక్కడ



మరొకసారి ఓడి జారీ చేయడం కుదరదని చెప్తున్నారు. దీంతో విద్యార్థులు కళాశాలలకు వెళ్ళి తమ ఓడిలు వర్సిటీ ఇక్కడికి పంపినట్లు అధికారులు చెప్తున్నారని కళాశాలలకు విన్నవించుకోగా వారు బేరం కుదిరితే కనీసం రూ.5వేలు తీసుకుని ఓడిలు ఇవ్వడం, కుదరకపోతే మీ ఓడిలు మా దగ్గరలేవు అంటూ ఒక లెటర్‌ను వారికి ఇచ్చి యూనివర్సిటీ నుంచే తీసుకోండని సమాదానం ఇస్తుండటంతో చేసేది లేక తమకు డూప్లికేట్ ఓడిలు జారీ చేయాలని యూనివర్సిటీకి విన్నవించుకుంటున్నారు. ఇలా రోజుకు సుమారు 10 నుంచి 15 వరకు ఓడిలు ఇవ్వాల్సిన పరిస్తితి నెలకొంది. యూనివర్సిటీ జారీ చేసే ఓడిలు కళాశాలలకు పంపడంవల్ల యూనివర్సిటీకి ఒక్కో ఏడాదికి సుమారు రూ.2కోట్లు నష్టం వాటిల్లుతుందని ఒక అంచనా ఉంది. అప్పటి అధికారుల నిర్ణయం వల్ల ఇప్పటికే వర్సిటీ సుమారు రూ.15 నుంచి 20 కోట్లు నష్టపోయినట్లు తెలుస్తోంది. ఈ విధానం వల్ల విద్యార్థులు కూడా నష్టపోతున్నారు. కళాశాలల్లో అధికంగా ఫీజులు చెల్లించే స్తోమత లేకపోవడం, యూనివర్సిటీకి వస్తే డూప్లికేట్ ఓడిలు ఇస్తామనడంతో విద్యార్థులు లబోదిబోమంటున్నారు. కష్టపడి చదివి డిగ్రీలు పూర్తిచేస్తే చివరకు డూప్లికేట్ ఓడిలు తీసుకునేదుస్తితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు. ఓడిలు కళాశాలలకు పంపకుండ యూనివర్సిటీ నుంచే జారీ చేసే విధానం తిరగి ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు. తద్వారా విద్యార్థులు ఇబ్బందులు పడకుండ ఉంటారు, అలాగే యూనివర్సిటీకి ఆర్థిక నష్టం తగ్గుతుందని అధికారులు సైతం పేర్కొంటున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయ స్థాయి పేటెంట్

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయ స్థాయి పేటెంట్ లభించినట్లు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిశోర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థి అంపసాని చెన్నయ్య, డాక్టర్ కే.చంద్రశేఖర్‌లు సంయుక్తంగా ప్రతిపాదించిన పరిశోధనకు ఈ పేటెంట్ మంజూరైనట్లు వెల్లడించారు. పోర్టబుల్ సాయిల్ పెస్టిసైడ్ మానిటరింగ్ అండ్ అనాలిసిస్ కిట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ సంస్థ పేటెంట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పేటెంట్‌కు 20సంవత్సరాలపాటు హక్కులు ఉండనున్నట్లు



ఆయన పేర్కొన్నారు. ఈ కిట్ వ్యవసాయ భూముల్లో పురుగు మందుల అవశేషాలను తక్షణమే గుర్తించి విశ్లేషించడానికి ఉపయోగ పడుతుందని, రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారే అవకాశముందని వివరించారు. ఇదే సందర్భంగా, విశ్వవిద్యాల యానికి చెందిన అధ్యాపకులు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. బయోటెక్ విభాగానికి చెందిన డాక్టర్ కే.చంద్రశేఖర్ (హెచ్-ఇండెక్స్-43), ఫార్మసీ విభాగానికి చెందిన డాక్టర్ మిథున్ రుద్రపాల్(హెచ్ ఇండెక్స్-36) స్కోపస్‌లో అత్యుత్తమ హెచ్-ఇండెక్స్‌ను సాధించినట్లు చెప్పారు. హెచ్ ఇండెక్స్ అనేది పరిశోధకుడి శాస్త్రీయ కృషిని అంచనా వేయడానికి ఉపయోగించే ముఖ్యమైన సూచిక. ఇది పరిశోధకుడు ప్రచురించిన పత్రాల సంఖ్య, ఆ పత్రాలకు లభించిన సైటేషన్లు, పరిశోధన ప్రభావం, సంబంధిత రంగంలో సగటుతో పోల్చినప్పుడు వాటి ప్రాముఖ్యత, రచయిత ప్రొఫైల్ ఖచ్చితత్వం వంటి అంశాల ఆధారంగా నిర్ణయించబడుతుందని వివరించారు. జాతీయ స్థాయి పేటెంట్ సాధించిన పరిశోధన విద్యార్థి అంపసాని చెన్నయ్య, డాక్టర్ కే.చంద్రశేఖర్, అలాగే ఉత్తమ హెచ్-ఇండెక్స్ సాధించిన డాక్టర్ మిథున్ రుద్రపాల్, డాక్టర్ కే,చంద్రశేఖర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# 8 నుంచి శ్రీ స్వామి వారి హనుమజ్జయంతి ఉత్సవాలు

**గుంటూరు విద్య,మే 6, ప్రభాతవార్త :** గుంటూరు పట్టణం కొత్తపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల08 నుండి 12 వరకు శ్రీ స్వామివారి హనుమత్ జయంతోత్సవములు నిర్వహించబడుచున్నవి .ఈ కార్యక్రమములో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారి టీ. సుభద్ర దేవస్థానం చైర్మన్



మల్లెంపూడి శ్రీనివాసరావుశ్రీ హనుమాన్ దీక్షా సమాజం గౌరవ అధ్యక్షులు తిరువల్లూరి వెంకట సుబ్బారావు ధర్మకర్తల మండలి సభ్యులు దీక్షా సమాజం సభ్యులు వారిచే హనుమజ్జయంతి ఉత్సవముల గోడపత్రులు బుక్లెట్స్ ఆవిష్కరించడమైనదిశ్రీ స్వామివారి హనుమజ్జయంతి కార్యక్రమములు ఈనెల 08రాత్రి 7.15 ని.లకు అంకురార్పణ, సహస్ర దీపాలంకరణ సేవ,09 ఉదయం 10.00 గం.లకు లక్ష తులసి పూజ రాత్రి 7.00 గం.లకు గుంటూరు నగరంలో హనుమాన్ దీక్ష స్వాములుచే హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ 10 ఉదయం 10.00 గం.లకు లక్ష మల్లెల పూజ రాత్రి 7.00 గం.లకు సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం11 ఉదయం 10.00 గం.లకు లక్ష ఆకు పూజ మరియు రాత్రి 8.00 గం.లకు శ్రీ హనుమాన్ దీక్షా సమాజం వారి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో శ్రీ స్వామి వారి గ్రామోత్సవం జరుగును .12న హనుమత్ జయంతి సందర్భంగా ఉదయం 11.00 గం.లకుశ్రీ స్వామి వారికి సహస్ర ఘట్టాభిషేకం జరుగును రాత్రి 8.00 గం.లకు శ్రీ సువర్చలా ఆంజనేయ స్వామి వారి కళ్యాణం జరుగును 13. ఉదయం 11.00 గం.లకు పూర్ణాహుతి మధ్యాహ్నం 12.00. గం.లకు అన్నదాన కార్యక్రమాలు జరుగును ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి టి సుభద్రదేవస్థానం చైర్మన్‌మల్లెంపూడి శ్రీనివాసరావు, శ్రీ హనుమాన్ దీక్షా సమాజం గౌరవ అధ్యక్షులు తిరువల్లూరి వెంకట సుబ్బారావు ఆలయ ముఖ్య అర్చక స్వామి నరసింహచార్యులు ధర్మకర్తల మండలి సభ్యులు గడదాసు అరుణ, బొల్లి శెట్టి జగదీష్ కుమార్, సందిరెడ్డి గిరిబాబు, యవ్వారం లలిత, తుళ్లూరు కిరణ్ కుమార్, బురుసు దుర్గ, బిట్రా అరుణ కుమారి, గంధం శివయ్య యర్రంశెట్టి గిరి వెంకట ప్రసాద్ రావు, దాసరి పద్మావతి, శ్రీ హనుమాన్ దీక్ష సమాజం సభ్యులు, నాగేశ్వరరావు, సిహెచ్ రమేష్, మారుతి, వెంకట రమణ, మంశీ ప్రసాద్, బాపి రాజు, కిషోర్ మిర్చియార్డ్ డైరెక్టర్ కొనకల సత్యం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువళ్లూరి పద్మావతి తదితరులు పాల్గొన్నారు .

# బాలల హక్కులు,చట్టాలు,న్యాయ సహాయం వంటి విషయాల పై సదస్సు

**తాడేపల్లి, మే 6, ప్రభాతవార్త:** తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో బుధవారం సాయంత్రం గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థవారి చైల్డ్



ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు, లైంగిక వేధింపులు, చైల్డ్ అడ్వొకసీ కౌన్సిలింగ్ గురించి చైతన్య బాలల పార్లమెంట్ గ్రూప్ లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కో ఆర్డినేటర్ సిస్టర్ విద్యా మాట్లాడుతూ బాలలకు ఉన్న హక్కులు, చట్టాలు,న్యాయ సహాయం ఎలా అందుతుంది లాంటి విషయాలు గురించి గ్రూప్ సభ్యులకు తెలియజేయడం తెలియజేశారు. అందులో భాగంగా బాలల న్యాయవాద మండలాలు అనేవి సమాజ ఆధారిత సంస్థలు, ఇవి వేధింపులకు గురైన పిల్లలకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాయన్నారు . అత్తోట పోతురాజు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందం ప్రకారం 18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ప్రధానంగా 4 రకాల ప్రాథమిక హక్కులు కల్పించింది అని ఈ హక్కులు పిల్లల శారీరక, మానసిక, సామాజిక వికాసానికి అవసరమైన కనీస రక్షణను కల్పిస్తాయని చెప్పారు. బాలల హక్కులను ప్రోత్సహించడం అంటే వారి మనుగడ, అభివృద్ధి, భాగస్వామ్యంపై దృష్టి సారిస్తూ బాలల హక్కులను పరిరక్షించడమే అన్నారు.ఈ కార్యక్రమం లో చైతన్య బాలల పార్లమెంట్ గ్రూప్ సభ్యులు, కిశోర బాలికల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ కార్మికులకు న్యాయం చేయాలి

### ఆల్ ఇండియా ఎఫ్‌సిఐ వర్కర్స్ సెంట్రల్ కమిటీ మెంబర్ దానబోయిన సుందరరావు యాదవ్

**మంగళగిరి, మే 6, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ కార్మికులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా ఎఫ్ సి ఐ సెంట్రల్ కమిటీ మెంబర్ దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియాలో డి పి ఎస్, నో వర్క్ నో పే కలిపి 223 ఎఫ్ సి ఐ డిపోలు ఉండగా వాటిలో 119 మాత్రమే పని చేస్తున్నాయని అన్నారు.దీనివల్ల కార్మికులు ఉపాధిని కోల్పోయారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగాలను ఇబ్బందులకు గురి చేయటం సరికాదని అన్నారు. కార్పొరేట్లకు కాంట్రాక్టులను ఇచ్చి కార్మికుల జీవనోపాధి దెబ్బతీస్తున్నారని అన్నారు.ఏపీ లో డిపిఎస్, నో వర్కునో పే డిపోలు 22 ఉండగా వాటిలో 6 మాత్రమే పనిచేస్తున్నాయని అన్నారు. ఎఫ్సీఐ డిపోలు మూతపడే ప్రమాదం ఉందనికార్పొరేట్లకు కాంట్రాక్టులు ఇవ్వడం సరికాదని అన్నారు. మన రాష్ట్రంలో ఎఫ్సీఐ లు అణచివేతకు గురవుతున్నాయని చాలామంది కార్మికులు పనులు లేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు. ఎఫ్ సి ఐ డిపో మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నో వర్క్ నో పే డిపోలు ఆంధ్రప్రదేశ్లో రెండు మాత్రమే ఉన్నాయని పాలకొల్లు కృష్ణ కెనాల్ డిపోఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అండగా నిలిచి వారికి పని కల్పించాలని కోరుతున్నామన్నారు.



# తెనాలి కళాకారులు సినీ రంగంలో రాణించాలి

### సినీ రచయిత బుర్రా సాయి మాధవ్

**తెనాలి మే6(ప్రభాతవార్త):** ఆంధ్రా ప్యారిస్ తెనాలికి కళా రంగంలో ఘన చరిత్ర ఉందని ఆ చరిత్రను కొనసాగేలా ఈ ప్రాంత కళాకారులు ప్రత్యేకతను చాటాలని సినీ స్టార్ రైటర్ బుర్ర సాయి మాధవ్ అన్నారు. స్థానిక బస్టాండ్




సమీపంలోని ఈ కన్వెన్షన్ హాల్ లో నూతన సినీ నిర్మాణ సంస్థ ఆంధ్ర ప్యారిస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోటరీ ప్రముఖులు ఈదర వెంకట పూర్ణచంద్, కుర్ర శ్రీహరి నిర్మాతలుగా ఆంధ్ర ప్యారిస్ పేరుతో సినీ నిర్మాణ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. సినిమారంగంలో విజయాలు సాధించడం అరుదుగానే ఉంటుందని.పట్టుదల,కృషి తో ఈ నిర్మాణ సంస్థ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.నూతన దర్శకుడిగా కోకిలమ్మ చిత్రం ద్వారా పరిచయం అవుతున్న ఈదర వెంకట పూర్ణచంద్, కథ,మాటలు, స్క్రీన్ ప్లే, ఆర్ట్ బాధ్యతలు వహిస్తున్న రత్నాకర్ కనపర్తి లతో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు.చిత్రం యూనిట్ కు అభినందనలు తెలిపారు.తనవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవల్మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎమ్. శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వం కొత్త నిర్మాతలను, దర్శకులను, కళాకారులను, సాంకేతిక నిపుణులను ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లోనిర్మించే చిత్రాలకు ఉచితంగా లొకేషన్లు,సబ్సిడీ అందజేస్తుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.దర్శకుడు ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ, సందేశాత్మకంగా కోకిలమ్మ చిత్రం తెరకెక్కిస్తున్నట్లు చెప్పారు.మంచి కథను అందించిన రత్నాకర్ ను ప్రశంసించారు.సహజకవి అయినాల మల్లేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు,రోటరీక్లబ్ ఆఫ్ ఆంధ్రప్యారిస్ అధ్యక్షుడు రావి కృష్ణ మోహన్,వివేక విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ, అమృతహస్తం ఫౌండర్ కరుణశ్రీ, రోటరీ ప్రముఖులు పాల్గొన్నారు.తొలుత ఆంధ్ర ప్యారిస్ విజువల్ లోగోను శ్రీనివాస్ నాయక్,సాయి మాధవ్,కోకిలమ్మ టైటిల్ లోగోలను ఆవిష్కరించారు. ఈదర టాకీస్ బ్యానర్ పై పూర్ణచంద్ నిర్మాతగా, రత్నాకర్ దర్శకత్వంలో రూపొందిన రీబూట్ లఘు చిత్రం పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు గెలుచున్న సందర్భం గా చిత్ర యూనిట్ ను సత్కరించారు. ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి,అనురాధ, వెంకటేశ్వరరావు,కన్నెగంటి మురళి కృష్ణ,చేతన్ రాజ్ కొఠారి,గుమ్మడి ప్రసాద్,కొల్లి రాజేంద్ర ప్రసాద్, పలువురు పట్టణ ప్రముఖులు, రోటరీ సభ్యులు నిర్మాత,దర్శకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కోకిలమ్మ ప్రొడక్షన్ డిజైనర్ ఈదర అమరేంద్ర, కేసన కోటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు లు పర్యవేక్షించారు.

# ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

### అర్బన్ మహిళా ఎస్సై అవ్వారు లక్ష్మి

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** ఈవ్‌టీజింగ్-ర్యాగింగ్ చట్టరీత్యా నేరమన్న విషయాలను విద్యార్థినీ విద్యార్థులు తెలుసుకోవాలని అర్బన్ మహిళా ఎస్సై అవ్వారు లక్ష్మి అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో కళాశాల విద్యార్థులతో



కొద్ది సేపు మాట్లాడారు. విద్యార్థులు చక్కగా చదువుకొని విద్యాబుద్దులు నేర్చుకుని ఉన్నతులుగా ఎదగాలన్నారు. అంతేకాని ఇతర విద్యార్థులను ఈవ్‌టీజింగ్ చేయడం, ర్యాగింగ్ చేయడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, హెరాయిన్, ఇతర మత్తు పదార్ధాలను వాడకూడదన్నారు. ఎవరైనా ఇలాంటివి ఉపయోగిస్తున్నా, విక్రయిస్తున్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా చదివి సమాజానికి ఉపయోగపడేవిధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కానిస్టేబుళ్ళు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెనాలిలో నూతన చలన చిత్రనిర్మాణ సంస్థ "ఆంధ్ర ప్యారీస్" ప్రారంభోత్సవం

**తెనాలి మే6(ప్రభాతవార్త):** నూతన చలనచిత్ర నిర్మాణ సంస్థ "ఆంధ్ర ప్యారీస్"ప్రారంభోత్సవం తెనాలి పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని, ఈ కన్వెన్షన్ హాల్లో "ఆంధ్ర ప్యారిస్" నూతన చిత్ర నిర్మాణ సంస్థ ప్రారంభోత్సవం




కన్నుల పండువగా జరిగింది. తొలుత ఆంధ్ర ప్యారిస్ లోగోను ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. సంస్థ నిర్మించబోయే కోకిలమ్మ టైటిల్ విజువల్ లోగోను ప్రముఖ సినీ మాటల రచయిత బుర్ర సాయి మాధవ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రీబూట్ లఘుచిత్ర యూనిట్ కు అభినందన సభ నిర్వహించి, చిత్రంలో సభ్యులకు మెమోంటోలు ప్రదానం చేశారు.ఎఫ్డిసి మేనేజరు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కోకిలమ్మ ఫ్యూచర్ ఫిల్మ్ గొప్ప విజయం సాధించాలని దర్శకులు రత్నాకర్, నిర్మాతలు ఈదర వెంకట పూర్ణచంద్, కుర్రా శ్రీహరి లు పేరుప్రఖ్యాతలు ఘడించాలన్నారు. చిత్ర నిర్మాణానికి అవసరమైన సహాయ, సహకారాలతోపాటు, ప్రభుత్వం నుంచి కావాల్సిన అనుమతులను త్వరితగతిన పొందేలా సహకరిస్తామన్నారు. వీలైనంత త్వరలో చిత్ర నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని సూచించారు. రచయిత బుర్రా సాయి మాధవ్ మాట్లాడుతూ ఆంధ్ర పారిస్ నిర్మాణ సంస్థ పేరుతో నిర్మిస్తున్న కోకిలమ్మ చిత్రం విజయం సాధించాలని ఆకాంక్షించారు. సినిమా రంగంలో రాణించాలని దర్శక నిర్మాతలను అభినందించారు.

# ప్రధానమంత్రి సూర్యా ఘర్ పథకాన్ని వినియోగించుకోండి

### -మాజీ జడ్పీటీసి సభ్యుడు కోటా శ్రీనివాసరావు

**పొన్నూరు, మే 6,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి సూర్యా ఘర్ పథకం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని మాజీ జడ్పీటీసి సభ్యుడు కోటా శ్రీనివాసరావు



కోరారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో సూర్యా ఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. సోలార్ నెట్ మీటరింగ్ సిస్టమ్ ద్వారా విద్యుత్‌ను ఉపయోగించుకోవచ్చన్నారు. తద్వారా విద్యుత్ బిల్లులో వ్యత్యాసాన్ని పొందవచ్చన్నారు. రూ.3వేలు విద్యుత్ బిల్లు వచ్చేవారికి 3కెడబ్ల్యూపి సోలార్ సిస్టమ్ సరిపోతుందన్నారు. దీని ధర రూ.2.10లక్షలు అవుతుందన్నారు. రూ.78వేలు సబ్సిడీ పోను రూ.1.32లక్షలు 50నెలల్లో లోను పూర్తి చేసుకోవచ్చన్నారు. అప్పటి నుండి నెలకు రూ.3వేలు చొప్పున కనీసం 25సంవత్సరాల పాటు సుమారుగా రూ.9లక్షలు ఆదా అవుతుందన్నారు. ప్రతి విద్యుత్ వినియోగదారుడు సూర్యా ఘర్ పథకంపై అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# చెరువులో వ్యర్థాలు వేస్తే జరిమానా

### మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ, మే6,(ప్రభాతవార్త):** పురపాలకసంఘ చెరువుల్లో చెత్త ఇతర వ్యర్థాలు వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు హెచ్చరించారు.బుధవారం పట్టణంలోని 37వ వార్డులోని రజక చెరువును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త ఇతర వ్యర్థాలు శుభ్రం చేయించారు.



ఆ ప్రాంతంలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 37 వ వార్డు పాటి కాలువ పూడిక తీత పనులను పరిశీలించారు.కాలువలలో ఉన్న సిల్ట్ ను పూర్తిగా తొలగించాలని సిబ్బందికి సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే పట్నంలోని ప్రధాన, మధ్యస్థ కాలువలలో సిల్ట్ ను తొలగిస్తున్నట్టు చెప్పారు. కాలువలలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని అన్నారు.కమీషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరంలో మెడిటేషన్ కార్యక్రమం

**అమరావతి,మే6,ప్రభాతవార్త :** శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. విద్యార్థులకు మెడిటేషన్ క్లాసులు సూర్య నమస్కారాలు కథలు చెప్పడం చదవడం వినడం ఆట్లాడతం ఆరోగ్యం పట్ల



జాగ్రత్తలు ఎడ్యుకేషన్ విషయంలో కంప్యూటర్ క్లాసెస్ నిర్వహిస్తున్నారని గ్రంథాలయ అధికారి వెంకాయమ్మ తెలిపారు. అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులు, జీకే వివరించేందుకు ప్రత్యేక టీచర్లు వస్తున్నారని ఆమె అన్నారు. వేసవికాలంలో ఇంటికే పరిమితం కాకుండా విజ్ఞాన క్లాసులకు విద్యార్థులు హాజరు కావాలని ఆమె అన్నారు.

# అవగాహనలో దర్శక శిఖరం యుగకర్త దాసరి జయంతి

**గుంటూరు కల్చరల్,మే 6,ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఉన్నంతకాలం నిలిచిపోయే మేరు నగధీరుడు దాసరి నారాయణరావు దాదాపు 150చిత్రాలకు పైగా దర్శకత్వం వహించి అనేక దిగ్విజయాలను అందించిన దాసరి పేరు సినీచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో దర్శకులు,నటులు దాసరి నారాయణరావు జయంతి కార్యక్రమం జరిగింది.సీనియర్ గాయకులు,విశ్లేషకులు రత్నాజీ మాట్లాడుతూ కథ,మాటలు,పాటలు,నిర్మాణం,దర్శకత్వం,నటన అన్నింటినీ ఒక్కచేత్తో సమర్థవంతంగా నిర్వహించగల బహుముఖ ప్రజ్ఞాశాలి దాసరి అన్నారు.కళాసాధ అధ్యక్షులు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ తెలుగు సినిమా కథను కొత్తపుంతలు తొక్కించిన దర్శకుడు దాసరి అని ఆయన సినిమాల్లో సామాన్యుడే కథా నాయకుడన్నారు.కార్యక్రమంలో దాసరి సినిమాల్లోని పాటలను గాయనీ గాయకులు రాజశేఖర్,భాగ్యలక్ష్మి,మల్లేశ్వరరావు,సాయిబాబ లు ఆలాపించారు.

# మండల విద్యాశాఖ అధికారుల సమిష్టి కృషితో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలి

**గుంటూరు విద్య, మే6, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు అందరూ సమిష్టి కృషితో ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టాలని గుంటూరు పాఠశాల విద్యా జోన్ 3 ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి లింగేశ్వర్ రెడ్డి అన్నారు గుంటూరు నగరంలోని శ్రీ చలమయ్య జూనియర్ కాలేజీలో గుంటూరు జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు మరియు మండల విద్యాశాఖ అధికారితో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు ఉప విద్యాశాఖ అధికారులు మరియు జిల్లాలోని అందరు ఎంఈఓ లు ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన ఉత్తీర్ణతను తల్లిదండ్రులు తెలియజేసి దాని ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, తమ మండల పరిధిలోని అంగన్వాడీలో చదివిన విద్యార్థు లందరిని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని, ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ లేకుండా చూసుకోవాలని , 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో తప్పిన విద్యార్థులందరూ పాఠశాలకు హాజరై ప్రభుత్వము అందించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను అందించి అందరు విద్యార్థులు నూరు శాతం పాస్ అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను సన్నద్ధము చేయాలని, పాఠశాల యాజమాన్య కమిటీ మరియు తల్లిదండ్రుల సహకారంతో స్వచ్ఛందంగా ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, గత సంవత్సరం ప్రభుత్వపాఠశాలలో చదివిన ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుండా చూసుకోవాలని, ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాల కల్పిస్తున్న సదుపాయాలు, మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం ద్వారా కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు తెలియజేసి దాని ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలని, రాష్ట్రంలోనే గుంటూరు జిల్లా విద్యాపరంగా అన్ని రంగాల్లో ముందుండే విధంగా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి యేసు రత్నం, ఉప విద్యాశాఖ అధికారి శాంతకుమారి మరియు జిల్లాలోని అందరు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు



# పెదనందిపాడులో భగవాన్ శ్రీ సత్యసాయి తల్లి ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు

**పెదనందిపాడు, మే 6, (ప్రభాతవార్త):** పెదనందిపాడు భగవాన్ శ్రీసత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం సాయి మందిర్లో శ్రీ సత్య సాయి బాబా తల్లి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా గత వారం రోజుల నుంచి బాల వికాస్ విద్యార్థులచే పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి . బాల వికాస్ విద్యార్థులచే వారి తల్లులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను వికాస్ టీచర్ బి ధనలక్ష్మి. కె రమ. ఎన్ మణిమాలల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా వారం రోజుల నుండి బాలవికాస్ విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా భజన మండలి కన్వీనర్ వి విద్యాసాగర్ గుప్తా. కోకన్వీనర్ అరవపల్లి రామ సుబ్బారావు లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బజన విభాగం సభ్యులు రావిపూడి సుజాత. నున్న లక్ష్మి . కె పద్మజ . సాయి మందిర్ ఉపాధ్యక్షులు తడవర్తి సురేష్ బాబు.కమిటీ సభ్యులు సకలా వీరేంద్ర గుప్తా. రావిపూడి అర్జునరావు . పత్తి రామారావు. ఇంటూరి వెంకటేశ్వర్లు. దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 10:24 Page 1



# నేడు మర్రిపాలెంలో గ్రామసభ

**యడ్లపాడు,మే6,ప్రభాతవార్త :** ప్రభుత్వం నూతనంగా రూపకల్పన చేసిన ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తహసీల్దార్ విజయశ్రీ తెలిపారు. గ్రామాలను రెవెన్యూ వివాద రహితంగా మార్చే లక్ష్యంతో రెవెన్యూ ఫిర్యాదులను సమర్ధవంతంగా పరిష్కరించటం కోసం ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో గ్రామసభలు పెట్టి సమస్యలను గుర్తించి వాటిని వేగంగా పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా నెలకు ఒక గ్రామాన్ని ఎంచుకుని వారానికి ఒకసారి సంబంధిత గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తామన్నారు. నాలుగు గ్రామసభల్లో వరుసగా.. దరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ, సమస్యల పరిష్కారిస్తామన్నారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని మర్రిపాలెంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్వోఆర్, వెబ్లాండ్, సరిహద్దు, దారి వివాదాలు, సదాబైనామా క్లెయిమ్లు, నోషనల్ ఖాతాలు, రెవెన్యూ పరమైన కుటుంబ సభ్యుల వివాదాలు, భూఆక్రమణలు, ఇతర రెవెన్యూలకు సంబంధించి దరఖాస్తులు అందజేయవచ్చని, ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# వైభవంగా శ్రీ గంగా పార్వతీ సమేత రాజరాజేశ్వరి ఆలయం 9వ వార్షికోత్సవం

**యడ్లపాడు,మే6,ప్రభాతవార్త :** యడ్లపాడులోని శ్రీ గంగా పార్వతీ సమేత రాజరాజేశ్వరి ఆలయం తొమ్మిదో వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి విశేష అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులను ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. కన్నుల పండువగా నిర్వహించిన స్వామివారి శాంతి కల్యాణంలో ముత్తవరపు సురేష్బాబు, అరుణకుమారి దంపతులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తవరపు సురేష్బాబు రూ. లక్ష విలువైన బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు. కల్లూరి స్నేహశ్రీ రూ.10 వేల విలువైన పూజా సామగ్రి వితరణ చేసింది. వేలాది మందికి అన్నదానం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పర్యవేక్షించారు.



# చెల్లని చెక్కు కేసులో నిందితునికి 6 నెలలు జైలు, రూ. 8 లక్షలు అపరాధ రుసుం

**సత్తెనపల్లి, మే 6, ప్రభాతవార్త:** చెల్లని చెక్కు కేసులో ముద్దాయి కి ఆరు నెలలు జైలు శిక్ష, 8 లక్షలు అపరాద రుసుము విధిస్తూ సత్తెనపల్లి మొదటి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ), సత్తెనపల్లి న్యాయమూర్తి పి. ప్రియదర్శిని మంగళవారం చెక్కు బౌన్స్ కేసులో తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే... సత్తెనపల్లి పట్టణానికి చెందిన కొల్లా గోపాలరావు దగ్గర పట్టణానికి చెందిన కట్టా శ్రీలక్ష్మి పదిలక్షల రూపాయలు నగదు 2016 సంవత్సరములో అప్పుగా తీసుకోని ప్రామిసరీ నోటు రాయడం జరిగింది. సదరు గోపాలరావు బాకీ గురించి పలుమార్లు కట్టా శ్రీలక్ష్మి ని అడుగగా బాకీ క్రింద చెల్లుగా (జమగా )రు నాలుగు లక్షల రూపాయలు ది 18 నవంబర్ 2017 న ఆంధ్రబ్యాంక్ చెక్కును శ్రీలక్ష్మి, గోపాలరావు కు ఇవ్వగా దాన్ని ఈ కేసులో పిర్యాదు దారుడు తన అప్పటి విజయ బ్యాంక్ లో తన అకౌంట్ లో సదరు చెక్కు నగదు డ్రా కోసం ప్రెజెంట్ చేయగా సదరు చెక్కు బౌన్స్ అయ్యింది. వెంటనే పిర్యాదుదారుడు సత్తెనపల్లి లో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం లో చెక్కు బౌన్స్ కేసు దాఖాలు చేయగా సుధీర్ఘ విచారణ అనంతరం న్యాయమూర్తి పి. ప్రియ దర్శిని ముద్దాయి పై నేరం రుజువు కావటంతో నిందితునికి ఆరు నెలలు జైలు శిక్ష, 8లక్షల రూపాయలు అపరాధ రుసుము చెల్లించాలని తీర్పు ఇచ్చారు. అపరాద రుసుము రెండు నెలల్లో చెల్లించాలని, చెల్లించని పక్షంలో మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు.

# సత్తెనపల్లిలో ది గాయత్రి కోపరేటివ్ బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించిన 'దరువూరి'

**సత్తెనపల్లి, మే 6, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలో బుధవారం గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సత్తెనపల్లి కొత్త బ్రాంచ్ ను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సత్తెనపల్లి ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ కొత్త బ్యాంకు సేవలను అందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని. అలాగే, ఈ బ్యాంకు సిబ్బంది అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.



# నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల పర్యటన

సత్తెనపల్లి, మే 6, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం 10వ వార్డు నందు పగడాల ఆంజనేయులు విజయలక్ష్మి కుమారుడు పవన్ కళ్యాణ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు , మాజీ కౌన్సిలర్ పెద్దింటి వెంకటేశ్వర్లు (చిట్టి) , వల్లెం నరసింహారావు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంజీవ్‌నగర్‌లో ప్రవహిస్తున్న మురుగునీరు

చిలకలూరిపేట, మే 6,ప్రభాతవార్త: చిలకలూరిపేటలో బుధవారం ఉదయం కురిసిన వర్షానికి పట్టణంలోని సంజీవనగర్ లో వర్షం నీరు ,మురుగు నీరు ప్రవహిస్తుందని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఈ కాలనీలో వర్షం ఎప్పుడు కురిసినా మురుగునీరు ప్రవహిస్తుంటుంది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కాలనీ ని పట్టించుకోవట్లేదని స్థానికులు తెలిపారు. జాతికి రహదారికి ఆనుకుని ఉన్న పెద్ద కాలువ ని మరమ్మత్తులు చేయాలని, మురుగునీరు కాలనీలోకి రాకుండా అధికారులు పట్టించుకోవాలన్నారు. మురుగు నీరు వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని కాలనీ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



# వివాదాస్పద భూమిని పరిశీలించిన తహశీల్దారు

**మాచర్ల, మే 6 ప్రభాతవార్త:** తనకు ఇచ్చిన భూమిని ఫోర్జరీ సంతకాలతో ఆక్రమించుకున్నారని తనకు న్యాయం చేయాలని మాచర్ల విజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించడంతో మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్ ఆ భూమిని పరిశీలించారు. మాచర్ల గ్రామంలోని సర్వే నెం.1348లో ప్రభుత్వ భూమిని ఎస్సీ కులానికి చెందిన వారికి ఇంటి నివేశన స్థలం కేటాయించుటకు ప్రభుత్వం రిజర్వు చేశారు. ఫోర్జరీ సంతకాలతో పట్టాలు తయారు చేసి ఆక్రమించుకున్నారని బాధితుడు పేర్కొన్నాడు. స్థల పట్టాలు ఫోర్జరీ



చేసిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తహశీల్దారు వెంట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయరు, హౌసింగ్ ఏఈ, గ్రామ రెవెన్యూ అధికారులు విచారణ జరిపారు. సదరు పట్టాలను పొందిన వారిని ఒరిజినల్ పట్టాలను తహశీల్దారు కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం తగు చర్యలు తీసుకోవడానికి కలెక్టరుకు నివేదిక అందజేయనున్నట్లు తహశీల్దారు కిరణ్‌కుమార్ తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



# జిల్లాలో ఒక నెల,ఒక గ్రామం, 4పర్యటనలు : జాయింట్ కలెక్టర్

**నరసరావుపేట,మే6,ప్రభాతవార్త:** జిల్లాలో "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమాన్ని ప్రతీ నెల ఒక గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ సంజన సింహ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమం నిర్వహణపై రెవిన్యూ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రధానంగా రెవిన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రానికి రూపకల్పన చేసిందన్నారు. మండల తహసీల్దార్లు తమ పరిధిలోని గ్రామాలలో నెలకు ఒక గ్రామంలో వారానికి ఒక రోజు చొప్పున 4 రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించి, ఆ గ్రామంలో సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేలా పనిచేయాలన్నారు. ముందుగా మండల పరిధిలో రెవిన్యూ, ఇతర శాఖలకు సంబందించిన సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాన్ని గుర్తించాలని, రీ సర్వే జరిగిన గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈనెల 7వ తేదీ గురువారం ఆ గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను గుర్తించాలని, అనంతరం ఆ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల నుండి రెవిన్యూ, తదితర అంశాలపై వారి సమస్యలకు సంబందించిన వినతి పత్రాలను స్వీకరించి, వాటిల్లో అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.



3వ గురువారం ప్రజల ఫిర్యాదులకు సంబంధించి మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్ సవరణలు, తదితర ఫిర్యాదుల పరిష్కారం చర్యలను ఫిర్యాదీదారులకు తెలిజేసి, సంబంధింత ఉత్తరువులను అందించాలన్నారు. 4వ గురువారం పరిష్కార విధానంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. కోర్ట్ లలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదుల మినహా గ్రామంలో రెవిన్యూ సమస్యలు లేకుండా పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ గురువారం నుండి జిల్లావ్యాప్తంగా ప్రతీ మండలంలోనూ ఒక గ్రామంలో ప్రారంభం కావాలన్నారు. "వన్ మంత్... వన్ విలేజ్... 4 విజిట్స్" కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఏ నెలలో ఏ గ్రామంలో నిర్వహించేది ముందుగానే ప్రజలకు సమాచారం అందించాల ని జాయింట్ కలెక్టర్ సంజన సింహ ఆదేశించారు.

# చిలకలూరిపేటలో స్కూల్ బస్సుల ఆకస్మిక తనిఖీ

**చిలకలూరిపేట, మే 6,ప్రభాతవార్త:** విద్యార్థుల భద్రతే లక్ష్యంగా చిలకలూరిపేటలో రవాణా శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (లీజు) ఎన్. గోపాల్ పలు స్కూల్ బస్సులను నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఎమర్జెన్సీ డోర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, వీఎల్‌టీడీ మరియు పానిక్ బటన్ల పనితీరును తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని బస్సులకు నోటీసులు జారీ చేస్తూ, వారం రోజుల్లోగా లోపాలను సరిచేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ హెచ్చరించారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని, ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.



# విశాఖ రైల్వే జోన్..ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి ఆలోచనల కార్యరూపంలో మరో ప్రధాన అడుగు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 6, ప్రభాతవార్త:** విశాఖ రైల్వే జోన్ కు గెజిట్ నోటిఫికేషన్, ఇవి రెండూ డబుల్ ఇంజిన్ సర్కార్..రాకెట్ స్పీడ్ వేగానికి, ఢిల్లీ, అమరావతి పాలకుల వేగవంతమైన సుస్థిర పాలనకు గీటురాళ్లు అనే చెప్పాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కొత్త రైల్వే జోన్ తో, రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి ఆలోచనల కార్యరూపంలో మరో ప్రధాన అడుగు పడినట్లైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషి, పరస్పర సహకారం వల్లే 1 జూన్ 2026 నుంచి అమల్లోకి విశాఖ డివిజన్ కేంద్రంగా నూతన రైల్వే జోన్. 2014 విభజన చట్టం హామీల్లో మరో ప్రధాన వాగ్దానం అమలుపై ప్రజల్లో హర్షాతిరేకాలు. ఈ తరహా రవాణా వ్యవస్థలతో పాటు.. కేంద్రం ఇబ్బడిముబ్బడిగా రాష్ట్ర ప్రగతికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని, అప్పుడే ప్రధాని మోదీ చిరకాల స్వప్నమైన వికసిత్ భారత్ లో ఏపీ కీలక భూమిక పోషించగలుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.కొత్త జోన్ తో ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లకు అనుసంధానిస్తూ ధృఢమైన రైల్వే కారిడార్ కొత్త జోన్ తో పాటు.. ప్రత్యేక వందే భారత్, అమృత్ భారత్ రైళ్ల కేటాయింపుతో రాష్ట్ర రైల్వే వ్యవస్థ మునుపెన్నడూ లేని విధంగా బలోపేతం అవనుందని తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలతో పాటు.. పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం కానుంది. రాష్ట్రంలోని ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్ లను అనుసంధానిస్తూ ధృఢమైన, విశాలమైన సరికొత్త రైల్వే కారిడార్ ఏర్పడనుంది.



చౌకైన, సౌకర్యవంతమైన, మెరుగైన రైల్వే ప్రయాణ సౌకర్యంతో పాటు భారీ సరుకు రవాణా వ్యవస్థ ప్రజలకు అందుబాటులోకి రానుంది. కొత్త జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణతో పాటు.. 1039 కి.మీ. మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది." అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

# పట్టణంలో 2 రోజులపాటు నీటి సరఫరా బంద్

**నరసరావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో రెండు రోజులపాటు త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన తెలిపారు. పట్టణ త్రాగునీటి సరఫరా విభాగానికి సంబంధించి రావిపాడు రోడ్ లో ఉన్న ప్రధాన పైప్ లైన్ కు లీకేజీలు ఏర్పడ్డాయి అన్నారు. త్రాగునీరు వృధా అవుతున్నాయని, అరికట్టేందుకు అత్యవసరంగా పైప్ లైన్ లీకులు మరమ్మత్తుల నిర్వహించాల్సి వచ్చింది అన్నారు. మరమ్మత్తుల కారణంగా ఈ నెల 7వ తేదీన గురువారం సాయంత్రం, 8వ తేదీ శుక్రవారం ఉదయం పట్టణంలో త్రాగునీటి సరఫరా ఉండదన్నారు. ఎనిమిదో తేదీ సాయంత్రం నుండి పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు యధావిధిగా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు సహకరించి మంచినీరు పొదుపుగా వాడుకోవాలని కమిషనర్ రమ్య కీర్తన సూచించారు.

# చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి

**రొంపిచర్ల,మే6,ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం గ్రామంలో వైయస్సార్ సీపి జిల్లా వర్కింగ్




ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ 25 సంవత్సరాలు పూర్తి అయినా శుభ సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి పాల్గొన్నారు. శాంతి,ప్రేమ బోధించే చర్చిని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని డాక్టర్ కోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మత విశ్వాసులు, గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ..గ్రామంలో పార్టీ కార్యకర్తలను పరామర్శించిన డాక్టర్ గోపిరెడ్డి.. కొనకంచివారిపాలెం గ్రామంలో పర్యటించిన డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం గుండాల కోటేశ్వరరావు ను పరామర్శించారు. పెరాల్సిస్ తో బాధపడుతున్న సంగతి తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వెంట వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# 31వ మహాసభను జయప్రదం చేయండి

**నకరికల్లు మే6, ప్రభాతవార్త :** మే 10న నరసరావుపేటలో జరగనున్న పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ 31వ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య కోరారు. ఈ మేరకు బుధవారం అరండలపేటలోని ఏంజెల్ టాకీస్ వద్ద నున్న యూనియన్ ఆఫీస్ ఆవరణలో పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ మహాసభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పలపాటి రంగయ్య మాట్లాడుతూ, నాగార్జునసాగర్ రైట్ కెనాల్ పరిధిలోని లస్కర్లు, వర్క్ ఇన్స్పెక్టర్, ఉమెన్ మజ్దూర్ లు, వాచ్ మెన్స్ అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, యూనియన్ కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సూరి, వెంకట్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మే6, ప్రభాతవార్త :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం అమరావతి రాజధానిలో మంత్రి నారా లోకేష్ తో భేటీ అయ్యారు. ఈ భేటీలో నియోజకవర్గంలో నెలకొన్న పలు కీలక సమస్యలను, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు పలు వినతిపత్రాలను మంత్రి లోకేష్‌కు సమర్పించారు. నరసరావుపేటలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, జేఎన్టీయూ కాలేజీకి సంబంధించిన సమస్యల పరిష్కరించాలని కోరారు. ఆటో నగర్ అభివృద్ధి, నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులకు నిధులు విడుదల చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూమి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచేలా అధికారులకు సూచనలు ఇవ్వాలని మంత్రిని కోరారు. పార్టీ బలోపేతంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపైనా ఇరువురి మధ్య కీలక చర్చలు జరిగాయి. వినతిపత్రాలను పరిశీలించిన మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు.

# శ్రీ బావన్నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఛీఫ్‌విప్ జీ.వీ దంపతులు

**ఈపూరు, మే6, ప్రభాతవార్త:** మండలంలోని ఇనుమెళ్ళ గ్రామంలోని శ్రీ బావన్నారాయణ స్వామి దేవాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు,అభివృద్ధి కోసం హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నూజెండ్ల ఎంపిడివోగా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ

**నూజెండ్ల,మే6,ప్రభాతవార్త:** నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో సింగంశెట్టి సత్యనారాయణ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం నుండి ఎంపీడీవోగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో సత్యనారాయణ మాట్లాడుతూ



మండలంలో ప్రజా ప్రతినిధులు,అధికారులను కోఆర్డినేషన్ చేసుకొని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు,ఏపీవో ఆంజనేయరాజు,పంచాయతీరాజ్ ఏఈ అల్లాబక్షు,మండల స్థాయి నాయకులు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# గోపాలంవారిపాలెం పాఠశాలలో 'బడిబాట'

**చిలకలూరిపేట, మే 6,ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండలం గోపాలంవారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని



సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, చిన్నారులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న నాణ్యమైన విద్య, వసతులను వివరించిన ఆమె, ప్రతి బిడ్డను బడికి పంపాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ స్వయంగా విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకోవడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది.

# కొలతల ప్రకారం పని చేయండి : ఎంపీడీఓ

**పెదకూరపాడు,మే6,ప్రభాతవార్త:** లగడపాడు రోడ్ లోని ఎస్ మైనర్ పరిసర ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే కాలవలా పూడుక తీత పనులు ఉపాధి కూలీలు బుధవారం చేపట్టారు. ఎంపీడీవో సాయి లీల పనులను పరిశీలించారు. కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాస్టర్ రోల్ ప్రకారం పని కోరబడిన కూలీలు మాత్రమే పనిలో పాల్గొనాలని ఒకరు పేరు మీద మరొకరు



రాకూడదన్నారు. పనికి తగ్గ వేతనం లభిస్తుందని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వినియోగించుకొని కరువు సమయంలో పేదలు నిర్భయంగా జీవించాలని ఆమె కోరారు. పరస గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎంపీడీవో సాయి లీల చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 10:26 Page 1



## ఉపాధి హామీ పథకం రైతులకు,రైతు కూలీలకు ఎంతో ఉపయోగం



**నిజాంపట్నం, మే 6, ప్రభాతవార్త:** రైతులకు, రైతు కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉపాధి హామీ పథకం పనులు ఉన్నాయని జడ్పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఆముదాలపల్లిలో ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు పని లభించటమే కాకుండా కాలవలకు త్వరగా సాగు నీరు వస్తుందని ఆయన అన్నారు. కాలవలకు సకాలంలో నీరు అందితే పంటలు పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బి రామకృష్ణ, ఎఫ్ఎ నర్రా వంశీ, తెదెపా నాయకులు, కార్యకర్తలు, కూలీలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## నేడు చెరుకుపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**చెరుకుపల్లి, మే 6 ,ప్రభాతవార్త :** నేడు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సభాని బుధవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని ఆయన తెలిపారు.

## బ్లాక్ స్పాట్ల నివారణకు గడువు మే నెలాఖరు

**బాపట్ల,మే6. ప్రభాతవార్త ప్రతినిధి :** విలువ ఉండాలి:స్వర్ణ బాపట్ల సాకారమే లక్ష్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో స్వర్ణ బాపట్ల సేవా సేతు, జాతీయ, రాష్ట్రీయ రహదారుల నిర్మాణాలపై అనుబంధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 25 బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాద నివారణ చర్యలను మే నెలాఖరు నాటికి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వెబ్‌సైట్ ద్వారా పర్యవేక్షబ్లాక్ స్పాట్ల వివరాలు, అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "స్వర్ణ బాపట్ల వెబ్‌సైట్‌లో సంక్షిప్త సమాచారం ఉందని, అధికారులకు ప్రత్యేక లాగిన్ ఐడీలు ఇస్తామన్నారు. ప్రజల ప్రాణాలు ఎంతో విలువైనవని, ప్రమాదాల వల్ల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

**జాతీయ రహదారుల డివైడర్లపై విరివిగా మొక్కలు నాటాలన్నారు.**

ఎన్హెచ్ ముగిసే వాడరేవు బీచ్ వద్ద జాతీయ జెండాను ఏర్పాటు చేయాలన్నారు.బాపట్ల, రేపల్లె, చీరాల ప్రాంతాల్లో రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దాలన్నారు.రూ. 4.77 కోట్ల డీఎంఎఫ్ నిధులతో వెదుళ్ళపల్లి వాడరేవు రహదారి పనులను వేగవంతం చేయాలన్నారు.అభివృద్ధి పనులపై



ఆరాజిల్లాలో ఆక్వా పార్క్ నిర్మాణ పనులు ఇప్పటివరకు 19 శాతం పూర్తయ్యాయన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను ఈ నెల 15వ తేదీ నుండి పునఃప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ రావు, మత్స్యశాఖ డీడీ గాలి దేముడు, ఆర్ అండ్ బి డీఈలు నళిని, అరుణకుమారి, రాజేష్, సచివాలయాల కోఆర్డినేటర్ పి.యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

### వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**రేపల్లె, మే6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చెప్పారు.బుధవారం భట్టి ప్రోలు వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్స్ సొల్యూషన్స్,అపోలో,టైర్స్, టాటా,వోల్టాస్, ఎంఆర్ఎఫ్ ఫ్లిప్కార్ట్,ప్లస్ సొల్యూషన్,ఇన్నోవాషోస్,ఎస్పీఐ కోడ్స్,మాస్టర్ మైండ్స్,టాటా ఎలక్ట్రానిక్ తదితర 22 కంపెనీలు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించాయి.167 మంది నిరుద్యోగులు హాజరైతే 95 మంది ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి ఎం.మాధవి ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,భట్టి ప్రోలు పిఎసిఎస్ ఛైర్మన్,పి.రమేష్, వి.శేషుబాబు, మల్లికార్జునరావు,ఇబ్రహీం బేగ్,ఎంపిడివో ఎస్.వెంకటరమణ,హారిక సౌగంధి తదితరులు పాల్గొన్నారు.

## గోవాను మించేలా సూర్యలంక అభివృద్ధి.!

- -రూ. 97.52 కోట్లతో అభివృద్ధి పనులు
- -ఊహకు అందని రీతిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- -ఆక్రమణలు తొలగించి, పనులు వేగవంతం చేయండి
- -పి.ఎం శ్రీ, ఆయుష్ భవనాలపై కలెక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష

**బాపట్ల,మే6. ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతమైన బాపట్ల సూర్యలంక బీచ్‌ను గోవా బీచ్‌ను మించిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో పర్యాటక, విద్యా, సంక్షేమ శాఖల ప్రాజెక్టులపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ఖిస్వదేశీ దర్శన్ 2.0ఖి కింద రూ. 97.52 కోట్లు వెచ్చిస్తున్నామని, ఇక్కడ నిర్మించే కట్టడాలు పర్యాటకుల ఊహకు అందని రీతిలో, అత్యంత ఆకర్షణీయంగా ఉండాలని స్పష్టం చేశారు.



**అడ్డంకులు తొలగించండి :** పనులు ముమ్మరం చేయండిబీచ్ అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న అంశాలపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. నిర్మాణ ప్రాంతంలో ఉన్న దుకాణాలను వెంటనే ఖాళీ చేయించాలని బాపట్ల తహసీల్దార్‌ను ఆదేశించారు. ఎండు చేపలు విక్రయించే 10 మందిని పంచాయతీ స్థలానికి తరలించాలని, మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆక్రమణలను వారం రోజుల్లోగా తొలగించాలని సూచించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బీచ్ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేయనున్న ఆర్చి, ఫిష్ పాండ్ డిజైన్లను వెంటనే సిద్ధం చేయాలని ఏపీ టూరిజం అధికారులకు సూచించారు. ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు పనుల్లో జాప్యం చేయరాదని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

వైద్య, విద్య రంగాలపై ప్రత్యేక దృష్టిజిల్లాలో మంజూరైన ఆయుష్ డిస్పెన్సరీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. భట్టిప్రోలు, కూచిపూడి, మోపర్రు, బాపట్ల సహా పలు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. విద్యాశాఖలో ఖిపి.ఎం శ్రీఖి కింద ఎంపికైన అమర్తలూరు, వెదుళ్లపల్లి, చీరాల తదితర ప్రాంతాల్లోని హైస్కూళ్ల పనులను పిపిటి ద్వారా పరిశీలించారు. ఆటిజం, భవిత కేంద్రాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులపై ఆరా తీస్తూ.. కారణం లేకుండా పనులు ఆపితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ డిడి రాజ్ దేబోరా, మెప్మా పీడీ ఆనంద్ పాల్, డిసిహెచ్ఎస్ పద్మావతి, ఐటీ మేనేజర్ గోపీనాథ్, బాపట్ల తహసీల్దార్ సలీమా, ఎంపీడీవో బాబురావు మరియు వివిధ శాఖల అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు ప్రయోజనం

### ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**రేపల్లె, మే 6, ప్రభాతవార్త:** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక ప్రయోజనం లభిస్తున్నదని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు.బుధవారం భట్టి ప్రోలు వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ఆవరణలో 14 మంది అనారోగ్య బాధితులకు సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సకాలంలో స్పందించడం అభినందనీయమన్నారు.అర్హులు సిఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.భట్టిప్రోలుకు చెందిన వి.ధనుంజయరావుకు రూ.30 వేలు,కనకమహాలక్ష్మికి రూ.41,458,పఠాన్ కరీమున్నీసాకు రూ.20 వేలు,సయ్యద్ ఖాజావలీకి రూ.42,927,నీలా ఈశ్వరరావుకు రూ.2091,బి.బాలకృష్ణమూర్తికి రూ.42,983,పి.అంబికకు రూ.11 వేలు,ఓలేరుకు చెందిన వి.పోతురాజుకు రూ.30,395, పెదపులివర్రుకు చెందిన జి.రవిబాబుకు రూ.43,795,డి.నాంచారమ్మకు రూ.18 వేలు,పెదలంకకు చెందిన రూ.వై.సుబ్బారావుకు రూ.52,884,



వెల్లటూరుకు చెందిన పి.బాలాజీకి రూ.47,758,బి.కృష్ణనాయక్‌కు రూ.25,166,కోనేటిపురంకు చెందిన పి.శిరోమణికి రూ.41,739 వంతున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ జి.జయవెంకట పూర్ణకుమారి,భట్టిప్రోలు పిఎసిఎస్ ఛైర్మన్ పి.రమేష్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,పార్టీ మండల కన్వీనర్ వి.శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు పంట పై రైతులకు అవగాహన

**రేపల్లె, మే 6, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా లాం హార్టికల్చర్ రీసెర్చ్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరులో బుధవారం పసుపు పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పసుపు నాట్లు,సాగుకు సంబంధించిన ఆధునిక ప్రో ట్రే విధానాన్ని శాస్త్రవేత్తలు వివరించారు.విత్తన వినియోగాన్ని తగ్గించుకునే పద్ధతి,మొక్కల పెరుగుదలను మెరుగుపర్చుకోవడం వంటి విధానాన్ని తెలిపారు.పసుపులో రైజోమ్ రాట్ వ్యాధిని నివారించేందుకు ట్రైకోడెర్మా బయో పురుగుమందు వినియోగంపై రైతులకు తగిన సూచనలిచ్చారు.20 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు ఉచితంగా బ్యాటరీ స్ప్రేయర్లు,బయో ఎరువులు,50 కిలోల వంతున నాణ్యమైన పసుపు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.పద్మలత,డాక్టర్ తనూజప్రియ,డాక్టర్ రాధిక,కొల్లూరు హార్టికల్చర్ అధికారి విహెచ్ఎ సాగర్,రైతులు పాల్గొన్నారు.




## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**బాపట్ల, మే6. ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ కష్టపడి చదివి, పది మరియు ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్

**పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సత్కారం**
**100 శాతం ఫలితాలు సాధించిన వసతి గృహాలపై ప్రశంసలు**
**భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపు**

కుమార్.వి ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల విద్యార్థులకు ఆయన ప్రశంసా పత్రాలు, పతకాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తూ అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. "విద్యార్థులు తమ నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకుంటూ, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి. కొత్తగా వసతి గృహాల్లో చేరే విద్యార్థులకు మీరే స్ఫూర్తిప్రదాతలుగా నిలవాలన్నారు.మెరిసిన ఆణిముత్యాలువసతి గృహాల వారీగా ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను కలెక్టర్ వెల్లడించారు.

**నూటికి నూరు శాతం ఫలితాలు**



రేపల్లె, పర్చూరు, చెరుకూరు మండలాల్లోని వసతి గృహాలు పది మరియు ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఎస్టీ సంక్షేమ వసతి గృహాల నుంచి లక్ష్మీ రేవతి (528), లక్ష్మిప్రసన్న (513) ప్రతిభ చాటారని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు కూడా అద్భుత ఫలితాలు సాధించారని, ముగ్గురు విద్యార్థులు 966 మార్కులకు పైగా సాధించడం గర్వకారణమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి రాజదిబోరా, బీసీ సంక్షేమ అధికారి జయరామయ్య, ఎస్టీ సంక్షేమ అధికారి అమరసుబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత సమాజ పరిస్థితులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై కృష్ణ తిరుపతిరావు

చెరుకుపల్లి ,మే 6, ప్రభాతవార్త: సమాజంలోని ప్రతి ఒక్క మహిళ ప్రస్తుత పరిస్థితులపై ,చట్టాలపై



తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండడం ఎంతో ఉపయోగమని ఎస్ఐ కందుల కృష్ణ తిరుపతిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండలంలోని మహిళా పోలీసులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఇతర శాఖల మహిళా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో మహిళలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలను ఎదుర్కోవడం, వాటిని నియంత్రించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ నేరాల పట్ల, ప్రస్తుత నూతన చట్టాల పట్ల, బాల్యవివాహాలు నిర్మూలన మత్తు పదార్థాలను అరికట్టడం వంటి అంశాలపై మహిళలకు విసిదీకరించి పలు సూచనలు చేశారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు, అసంఘటిత కార్యక్రమాలు చోటు చేసుకుంటే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే చట్ట ప్రకారం అటువంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు మహిళలకు తగిన భద్రత కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## విచ్చలవిడిగా మద్యం సీసాలు

### - పగిలిన సీసా పెంకులతో గాయపడుతున్న రైతులు, బాటసారులు

**చెరుకుపల్లి, మే 6, ప్రభాతవార్త :** మండలంలోని పలు ప్రాంతాల్లో నిత్యం మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవించి ఎక్కడపడితే అక్కడ పడవేస్తున్న కాళీ సీసాలతో రైతులు ,బాటసారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం సీసాలు కొనుగోలు చేసిన మందుబాబులు రోడ్ల వెంట, రైతుల పంట పొలాల్లో, డొంకల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం



సేవించి పడ వేస్తుండటం ముఖ్యంగా ఆ మద్యం మత్తులో ఖాళీ సీసాలను పగులగొట్టి వెళ్లిపోతుండటం రైతులకు తీవ్ర తలనొప్పిగా మారింది. చెరుకుపల్లి , గుల్లపల్లి ,కావూరు కనగాల, రాంభట్ల వారి పాలెం గ్రామాల పరిధిలో పలుచోట్ల పంట పొలాలు, డొంకలు, రోడ్ల వెంట ఈ పరిస్థితి నిత్యం నెలకొంటూ ఉంది. మందుబాబులు పగలగొట్టిన సీసా పెంకులు రైతులు చేలోకి వెళ్ళినప్పుడు, బాటసారులు నడిచేటప్పుడు కాళ్ళకి గుచ్చుకొని గాయాలపాలైన సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. పోలీసు వారు నిఘా ఏర్పాటు చేసి నియంత్రించే చర్యలు చేపట్టినప్పటికీ మందుబాబుల ఆగడాలు ఆగటం లేదు. ప్రభుత్వం ఇటువంటి వ్యక్తులపై కఠినమైనటువంటి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రైతులు, ప్రజలు, విజ్ఞానవంతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

### కెవికె శాస్త్రవేత్త గంగాదేవి.

**వట్టిచెరుకూరు, మే 6, ప్రభాతవార్త :** భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడితే ఖర్చులు తగ్గి, దిగుబడి పెరుగుతుందని కెవికె శాస్త్రవేత్త డాక్టర్ గంగాదేవి పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం, బుడంపాడు గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ, కృషి



విజ్ఞాన కేంద్రం గుంటూరు మరియు జిల్లా వనరుల కేంద్రం సంయుక్తంగా భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వాడకం మరియు ధర్తి మాత బచావో అభియాన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవికె శాస్త్రవేత్త డాక్టర్ గంగాదేవి హాజరై మాట్లాడుతూ. .రైతులకు సరైన ఎరువుల వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడితే ఖర్చు తగ్గి, దిగుబడి పెరుగుతుందని చెప్పారు. నేలలోని ఎన్,పి,కె మరియు సూక్ష్మ పోషకాల స్థాయిలు తెలుసుకొని అవసరమైన మోతాదులోనే ఎరువులు వాడాలని సూచించారు.సమతుల్య ఎరువుల వాడకం ద్వారా 15 నుండి 25శాతం వరకు దిగుబడి పెరుగుతుందన్నారు.సేంద్రీయ ఎరువులు కూడా వినియోగించడం మంచిదని వివరించారు. మొత్తంగా, భూసార పరీక్ష ఆధారంగా సమతుల్య ఎరువుల వాడకం రైతులకు లాభదాయకంగా ఉండి, నేల ఆరోగ్యం మెరుగుపడి పర్యావరణానికి రక్షణ కల్పిస్తుందని తెలిపారు.గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.మోహన్ రావు మాట్లాడుతూ..నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ ను తగిన మోతాదులో వాడాలని తెలిపారు.విత్తనం నాటిన, దుక్కిలో, మరియు 2030 రోజుల్లోనే భాస్వరం ఎరువులు వినియోగించాలన్నారు. అనంతరం కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పచ్చిరొట్ట విత్తనాలు 50శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. జనుము కిలో రూ. 77లు, జీలుగ కిలో రూ.80లు,పిల్లిపెసర కిలో రూ.98లని తెలియజేశారు. కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో గుంటూరు రూరల్ మండలం వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్, డిఆర్సి ఏవో రాజ వంశీ, వ్యవసాయ విస్తరణాధికారి ఏ.సింధూర, సొసైటీ ప్రెసిడెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## పలు హెచ్చరికలు సందేశాలిచ్చిన 5రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

**గుంటూరు కల్చరల్,మే 6,ప్రభాతవార్త :** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు పలు హెచ్చరికలు,సందేశాలిచ్చాయని,అధికార పార్టీలకు గుణపాఠం చెప్పినట్లయిందని అవగాహన సంస్థ సభ్యులు నిర్వహించిన ఎన్నికల ఫలితాల విశ్లేషణలో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడారు.సంస్థ కార్యాలయంలో ఎన్నికల ఫలితాలు-విశ్లేషణ-ఆందోళనలు అన్న




అంశంపై కార్యక్రమం జరిగింది.ఈ విశ్లేషణలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్తోత్కర్షలతో, ప్రచారాల ఆర్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం చెప్పినట్లు ఫలితాలు చూస్తే అర్థమవుతుందన్నారు.విశ్లేషకులు ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ ప్రజలకు ఏ ప్రభుత్వం కావాలో ఎన్నుకునే స్వేచ్ఛ,అధికారం ప్రజలకు కాకుండా తనకు ఓటర్లుగా ఎవరు ఉండాలో ప్రభుత్వమే నిర్ణయించుకునే విధంగా ఓటర్లజాబితాలు తయారయ్యాయనే ఆరోపణలు ఉన్నాయన్నారు.కేంద్ర ఎన్నికల కమీషన్ బిజేపికి అనుబంధ విభాగంగా తయారైందనే విమర్శలు ఉన్నాయన్నారు.చర్చలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,విశ్రాంత అధికారి పి.భావన్నారాయణ,తదితరులు ప్రసంగించారు.

## ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు మేలు

**నగరం, మే 6, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు అన్నారు. బుధవారం రెండో రోజు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ప్రసాద్ మాట్లాడుతూ అగ్నిఅస్త్రం తయారుచేయు విధానం, వాటి వల్ల ఉపయోగాలు రైతులకు వివరించారు. ఈ మిశ్రమం వల్ల ఆకు ముడత పురుగు ,కాండం తొలిచే పురుగు, కాయ తొలిచేపురుగు, వేరు పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. నీమాస్త్రం ముఖ్యంగా పంటలు నాసించే రసం పీల్చే పురుగులు ఇతర చిన్న పురుగులు వాటి గుడ్లను నివారించడానికి అద్భుతంగా పనిచేస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ ఎఫ్ మండల కోఆర్డినేటర్ కె. మారయ్య, వ్యవసాయ సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రావి వెంకటరమణకు ఘన స్వాగతం

**పొన్నూరు,మే6,ప్రభాతవార్త:** మండల పరిధి మన్నవ గ్రామానికి చెందిన అన్నవరపు కృష్ణ చైతన్య సోదరుడి వివాహానికి మాజీ ఎంఎల్ఏ రావి వెంకటరమణ హాజరయ్యారు... రావి వెంకట రమణ గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో పది సంవత్సరాలపాటు నియోజకవర్గ సమన్వయ కర్తగా పనిచేశారు... సుదీర్ఘ కాలం తర్వాత నియోజకవర్గలో



అడుగు పెట్టారు.. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో రావికి సత్ సంబంధాలు ఉన్నాయి..ఈ క్రమంలో ఆయనపై అభిమానంతో పార్టీలకు కతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు... జీబీసీ రోడ్డు... దొప్పలపూడి అడ్డ రోడ్డు నుంచి భారి బైక్ ర్యాలీతో జైరావి, జైజై రావీ అంటూ నినాదాలు చేశారు... గ్రామంలో ప్రజలు అఖడ స్వాగతం పలికారు...రావి వెంట. బొనిగల వేణు ప్రసాదు, బొనిగల రాజారావు, గేరా సుబ్బయ్య, నాగమల్లేశ్వరరావు, వేముల శివపార్వతి, చక్కా అరీష్, షేక్ సుల్తాన్, జాఫర్, మోలాలి, రాజశేఖర్ బాబు, సాయిబాబా, కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ బోయిన శివ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు...

# రాత్రంతా సొరంగంలో మంత్రి నిమ్మల

**• వెలిగొండ ప్రాజెక్టు పనులు పరిశీలన • కార్మికులు, అధికారులకు, ఏజెన్సీ సిబ్బందికి**

**• భరోసా, ఉత్తేజాన్ని ఇవ్వడానికే టన్నెల్‌లోకి వెళ్లా: మంత్రి రామానాయుడు**



**పెద్దదోర్నాల, మే 6, ప్రభాతవార్త:** సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఆయన బుధవారం మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉండి పోయారు. దాదాపు 20గంటలు వెలిగొండ టన్నెల్స్‌లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు. ఈ నేపథ్యంలోనే వారందరితోపాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధృడ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగలు, రాత్రి, టన్నెల్స్‌లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డి నేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్‌లో రాత్రింబవళ్ళు పని చేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా కల్పించడానికి, ఉత్తేజాన్ని, విశ్వాశాన్ని పెంచడానికి టన్నెల్స్‌లో గడిపానని అన్నారు. ప్రాజెక్టు అవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయ డానికే రాత్రి, పగలు టన్నెల్స్‌లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు. టిబిఎం చిక్కుకున్న చోట 30 మీ నడిచి వెళ్ళే దారిలో 3చోట్ల కొండరాళ్ళు ఊడిపడ్డాయి. టిబిఎం మిషన్ టన్నెల్ లో చిక్కుకు పోయిందని వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న టిబిఎం మిషన్ తొలగింపు పై హైకోర్టులో స్టే ఉంటే గత వైసిపి ప్రభుత్వం స్టే తీసేయించే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి టిబిఎం తొలగింపు ఆవశ్యకతను వివరించి స్టే తొలగించే టట్లు చేశారన్నారు. టిబిఎం దగ్గరకు మామూలుగా వెళ్లలేమని జెసిబి మీద వెళ్లి పరిస్థితిని పరిశీలించామని మంత్రి చెప్పారు. టన్నెల్స్ నుండి నీళ్ళు తరలించాలంటే టిబిఎం తొలగించాల్సిందేనని అందుకు టిబిఎం మాన్యు ఫాక్చరింగ్ కంపెనీతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా టిబిఎం తొలగించేలా యాక్షన్ ప్లాన్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలవరంతో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ప్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్‌గా ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనలో కించిత్తు మార్పు రాకపోగా, రఫా రఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటంగానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని నిమ్మల ఆవేదన చెందారు. రాష్ట్రాన్ని 2047 నాటికి అగ్రగామిగా నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, జగన్ అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్నాడని విమర్శించారు. అంతేకాక పొట్టేళ్లను నరుకుతూ ఆ రక్తాన్ని ఫ్లెక్సీలకు అభిషేకం చేస్తూ ప్రజల్లో భయానికి వాతావరణాన్ని సృష్టిస్తున్నా డని అన్నారు. అందువల్లే ప్రజలే ఆ పార్టీని గొడ్డలి పార్టీగా, గొడ్డలి గుర్తుగా పిలుస్తున్నారని రామానాయుడు అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, సిఈ రమేష్, ఎస్ఈ అబుతాలేం, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# నేడు,రేపు కలెక్టర్ల సదస్సు

**• ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు • కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న సిఎం • బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ప్రజెంట్ చేయనున్న పలువురు కలెక్టర్లు, ఎస్పీలు • అభివృద్ధి, సంక్షేమం, గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న ముఖ్యమంత్రి**

**విజయవాడ, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు సమా వేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 7,8 తేదీల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగ నుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు. వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిం చారు. ఈ క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించు కుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురో గతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సిఎం చంద్రబాబు నిర్వ హించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశా ల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జిఎస్‌డిపి గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరి ష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్‌టిజిఎస్ వంటి అంశాలపై సమీక్షించ నున్నారు. ఇక పలువురు కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వివిధ అంశాల్లో అవలంబిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను కలెక్టర్ల సదస్సులో ప్రజెంట్ చేస్తున్నారు. ఇలా ప్రజెంట్ చేసిన వాటిల్లో బాగున్నవి, రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సిఎం ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో నాలుగు జిల్లాలకు చెందిన కలెక్టర్లు తాము ఆచరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తొలి రోజు ప్రజెంట్ చేయనున్నారు. అలాగే 5, 6 జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రజెంట్ చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు ఏ మేరకు వచ్చిందనే అంశం పైనా సిఎం సమీక్షించనున్నారు. రెండో రోజు సమావేశంలో సంజీవని, సమ్మర్ యాక్షన్ ప్లాన్, సూపర్ సిక్స్, సంక్షేమం, రెవెన్యూ, ఆదా యార్జన శాఖలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, శాంతి భద్రతలపై సమీక్ష చేస్తారు. అనంతరం జిల్లా ఎస్పీలు సమావేశంలో పాల్గొంటారు.

# సీవిడ్ ఆదాయంపై ఎకనామిక్ మోడల్

**• తీరప్రాంతాల్లో సముద్ర నాచు పెంపకంపై అవకాశాలు**

**• న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల తయారీలో సీవిడ్ కీలక ముడిసరుకు • ఎస్‌హెచ్‌జి మహిళల సీవిడ్ ఫార్మింగ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**



**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని సముద్ర నాచు ఉత్పత్తులు, విలువ జోడింపు తదితర అంశాల్లో మహిళలు ఆదాయాన్ని అర్జించేందుకు వీలుగా ఓ ఎకనామిక్ మోడల్‌ను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లో సీవీడ్ ఫార్మింగ్‌తో స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకారులకు అదనపు ఆదాయల కల్పనపై సీఎం సమీక్ష నిర్వహించారు. సీవిడ్ కల్టివేషన్ ద్వారా ఎస్ హెచ్ జీ మహిళల ఆదాయ మార్గాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచనలు చేశారు. ఏపీలోని సముద్ర తీరప్రాంతాల్లో సీవీడ్ కల్టివేషన్‌కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సెంట్రల్ సాల్ట్ మెరైన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, సెంటల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్, సెంట్రల్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వర్చువల్‌గా మాట్లాడారు. అమృతా విశ్వ విద్యాపీఠంతో కలిసి మహిళలకు సీవీడ్ కల్చర్ సాగుకు సంబంధించిన అంశాలపై ఓ నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. సీవీడ్ ద్వారా వచ్చే ఆదాయంపై ఓ ఎకనామిక్ మోడల్‌ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని సుదీర్ఘమైన తీరప్రాంతంలో సముద్ర నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేలా వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి పేర్కొన్నారు. సీవీడ్ ద్వారా వివిధ ఉత్పత్తులు తయారుచేసేందుకు విలువ జోడించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి కోసం జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కూడా సంప్రదించాలన్నారు. మెరైన ఉత్పత్తిగా సంపద సృష్టికి సీవీడ్ ఓ కీలకమైన ప్రత్యామ్యానం అవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫార్మా సహా, న్యూట్రాసిటికల్ ఉత్పత్తుల్లో ప్రధానమైన ముడిసరుకుగా ఈ సీవీడ్ అంతర్జాతీయ మార్కెట్‌ను అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

# రూ.లక్ష కోట్లతో ఫైటర్ జెట్ ప్రాజెక్ట్

**• పుట్టపర్తిలో 15న సిఎం చంద్రబాబు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చేతుల మీదుగా భూమి పూజ**



**శ్రీ సత్యసాయి జిల్లా, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ తలరాతను మార్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1 లక్ష కోట్లతో 5వ తరం ఫైటర్ జెట్ ప్రాజెక్ట్‌కు ఈనెల 15వ తేదీన భూమి పూజ చేయనున్నట్లు బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్. విష్ణు వర్ధన్ రెడ్డి తెలియజేశారు. బుధవారం పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లా డుతూ, దేశ రక్షణ రంగ చరిత్రలో ఆంధ్రప్రదేశ్, ముఖ్యం గా రాయలసీమ ప్రాంతం సరికొత్త మైలురాయిని చేరుకోబోతోందన్నారు. ఇందులో భాగంగా మొదట దశలో 15 వేల కోట్లు పెట్టుబడులు రానున్నాయని, వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. 2027 నాటికి యుద్ధ విమానం మొదటి మోడల్ సిద్ధమోతుందని, 2028లో తొలి ప్రయోగాత్మక గగన విహారం చేస్తున్నట్లు తెలిపారు. 2034 నాటికి పూర్తిస్థాయి సర్టిఫికేషన్ పొంది వాయుసేనకు అందుబాటులో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గొప్ప అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్‌కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ ప్రాజెక్ట్ కోసం డిఆర్‌డిఓకు సుమారు 600 ఎకరాల భూమిని కేటాయించా రని, మొదటి దశలో 150 సేకరణ దాదాపుగా పూర్తయిం దని తెలిపారు. ఇందులో రక్షణ రంగ దిగ్గజ సంస్థలైన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎల్ అండ్ టీ, భారత్ ఫోర్జ్ వంటి కంపెనీలు భాగస్వాములుగా ఉంటాయని వివరించారు. ఈ కేంద్రంలో మొత్తం 140 యుద్ధ విమానాలను తయారు చేయాలన్నది లక్ష్యం. దీనివల్ల రాయలసీమ నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పుట్టపర్తి దేశ రక్షణ రంగంలోనే అత్యంత కీలకమైన కేంద్రంగా మారుతుందని, స్థానిక సత్యసాయి విమానాశ్రయం కూడా ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించనుందని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# శరవేగంగా దుర్గాఘాట్ అభివృద్ధి పనులు



**ఇంద్రకీలాద్రి, మే 6, ప్రభాతవార్త :** దుర్గాఘాట్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆ క్రమంలో ఈవో వికె శీనా నాయక్ బుధవారం అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలిచ్చారు. ఆలయంలో క్యూలైన్లు రద్దీ పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి ఏర్పాట్లు గావించారు. నిత్య ఆర్జిత సేవలలో భక్తులు అధికముగా పాల్గొన్నారు.

# పాపికొండల విహారయాత్రకు తాత్కాలిక విరామం

**ఈదురుగాలులు, అకాల వర్షాల కారణంగా యాత్ర నిలిపివేత**

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పాపికొండల విహారయాత్రకు తాత్కాలిక విరామాన్ని జలవనరుల శాఖ ప్రకటించింది వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని అధికారులు గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన పాపికొండల విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ యాత్రను రద్దు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, పర్యావరణం అనుకూలించిన తర్వాతే విహారయాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం వెల్లడించింది. యాత్ర పునఃప్రారంభానికి సంబంధించిన తదుపరి వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, అప్పటివరకు పర్యాటకులు అధికారులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నదీ ప్రవాహంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## తిరుమల సమాచారం



### శ్రీవారి సేవలో సుగుణేంద్రతీర్థస్వామి

**తిరుమల, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి పుత్తిగె మఠం మఠాధిపతి సుగుణేంద్రతీర్థస్వామి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. శిష్యులతో కలసి స్వామి ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



### ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.2.50 కోట్లు విరాళం

**తిరుమల, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకేగాక పేదరోగులకు అవసరమైన వైద్యసేవలు మెరుగ్గా అందించేందుకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. బుధవారం సాయంత్రం టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాకు చెందిన హిమాద్రి ఫౌండేషన్ నుండి రూ.2.50 కోట్లు విరాళంగా అందాయి. ఆ సంస్థ ట్రస్టీ అనురాగ్ చౌదరి టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడుకు విరాళం డిడిని అందజేశారు. దాత అనురాగ్ చౌదరి కుటుంబ సభ్యుల దాతృత్వాన్ని టిటిడి ఛైర్మన్ అభినందించారు. పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ నిధులు ఎంతో ఉపయుక్తమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి ౣ, సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, శాప్ ఛైర్మన్ రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.



### అన్నమయ్య సంకీర్తనల్లో వేద విజ్ఞాన సారాంశం

**తిరుమల, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనల్లో వేదాల సారాంశం, భక్తి తత్తం సమన్వయమై ఉన్నాయని డాక్టర్ జయమ్మ తెలిపారు. అన్నమాచార్యుల 618వ జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నమాచార్య కళామందిరంలో బుధవారం సాహితీ సదస్సు భక్తి వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ జయమ్మ 'అన్నమయ్య సంకీర్తనల్లో శ్రీరాముడు' అనే అంశంపై మాట్లాడుతూ, శరణాగతి తత్తం, లోకనీతి, వేద విజ్ఞాన సారం అన్నమయ్య సాహిత్యంలో ప్రతిఫలించాయని వివరించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి నామంలోనే సమస్త మంత్రాల సారం నిక్షిప్తమై ఉందని ఆమె పేర్కొన్నారు. డాక్టర్ నరసింహులు 'అన్నమయ్య జీవితం – సందేశం' అనే అంశంపై మాట్లాడుతూ, అన్నమయ్య జీవితం భక్తి, సమానత్వం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. ఆయన సంకీర్తనలు ప్రతి మనిషిని ధర్మమార్గంలో నడిపించే దివ్య మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. డాక్టర్ శైలేశ్వరి 'అన్నమయ్య సంకీర్తనలు – సంగీతం' అనే అంశంపై మాట్లాడుతూ, అన్నమయ్య సులభమైన పదాలతో భక్తి సంగీతాన్ని ప్రజలకు చేరువ చేసి ఆధ్యాత్మికతను విస్తరింపజేశారని చెప్పారు. ఆయన సంకీర్తనలు నేటికీ ఆలయాల్లో మార్మోగుతూ భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తున్నాయని తెలిపారు.



### ఢిల్లీ శ్రీవేంకటేశ్వర కళాశాల సిబ్బందికి లడ్డూ కార్డులు

**తిరుమల, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశరాజధాని ఢిల్లీలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా లడ్డూ కార్డులు, శ్రీవారి దర్శనం మంజూరుకు బోర్డు ఆమోదించింది. ఢిల్లీలోని కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఆడిటోరియం, అదనపు బ్లాకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తరగతి గదుల్లో ఎసిలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమల అన్నమయ్యభవనంలో బుధవారం సాయంత్రం 157వ గవర్నింగ్ బాడీ సమా వేశం టిటిడి ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి ౣ, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వఝల రవి పాల్గొన్నారు. టిటిడి ఉద్యోగుల తరహాలో ఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి లడ్డూ కార్డులు, శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఆమోదం తెలిపారు. విద్యార్థులను పరిశోధనలు, ఆర్టికల్స్, పబ్లికేషన్స్ వైపు ప్రోత్సహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వఝల రవి కళాశాల అభివృద్ధి, విద్యా కార్యక్రమాలపై సమగ్ర నివేదికను ఛైర్మన్, ఇఒకు నివేదించారు.

# రెండో ఘాట్‌లో బస్సుల తనిఖీకి టోల్‌గేట్ దాటాక ప్రత్యేక 'బస్‌బే'




**తిరుమల, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రానికి వస్తున్న లక్షలాదిమంది యాత్రికులు తమ వాహనాలను, లగేజీలను అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రంలో తనిఖీ చేసుకోవడం జరుగుతుంది. ఇదే సమయంలో సామాన్యభక్తులు కూడా పలు రకాలుగా తిరుపతికి చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ఇలా ప్రయాణించే వారిని ఇకపై సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద దిగి తనిఖీ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఆర్టీసి బస్సులన్నీ టోల్‌గేట్ దాటిన తరువాత వచ్చే వరసిద్ధి వినాయక స్వామి ఆలయం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తున్న బస్‌బేలో చేరుకుని తనిఖీ చేసుకోవాల్సి రానుంది. ఇప్పటికే ప్రతిరోజూ 450 వరకు ఆర్టీసి బస్సులు తిరుమల– తిరుపతి, తిరుపతి– తిరుమల మధ్య నడుస్తున్నాయి. 40వేలమంది వరకు యాత్రికులు ప్రయాణిస్తున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఇక్కడ బస్సులు దిగిన ప్రయాణీకులు/ భక్తులు తిరిగి అదే బస్సులను ఎక్కడంలో అవస్థలు పడుతున్నారు. కొన్ని సమయాల్లో బస్సులు తప్పిపోతున్నారు. దీంతో ఈ తనిఖీలను మరింత సాఫీగా సులభంగా వినాయకస్వామి గుడివద్ద చేపట్టేందుకు బుధవారం టిటిడి బోర్డు కూడా అమోదించింది. అలిపిరి టోల్‌గేట్‌లో వేకువజామున 3గంటల నుండి అర్ధరాత్రి 12గంటల వరకు వాహనాలను అనుమతిస్తున్నారు. దేశం నలుమూలల నుండి వస్తున్న యాత్రికులతోబాటు 10వేలకుపైగా వాహనాలు, 450వరకు ఆర్టీసి బస్సులు, రెండువేల వరకు స్థానిక వాహనాలు, ట్యాక్సీలు, మరో వెయ్యివరకు ద్విచక్ర వాహనాలు ఇలా పెద్దసంఖ్యలో అలిపిరి టోల్‌గేట్ దాటుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. బస్సులను ఇకపై వినాయకగుడి వద్ద బస్‌బేలో తనిఖీలు చేయాలని నిర్ణయించడం విశేషం. 12లేన్లను 15లేన్లుగా విస్తరించడానికి చర్యలు చేపడుతున్నారు.


**బంగారం వేలం నోటీసు**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL"); రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి - పూణె రోడ్డు, అకుర్ది, పూణె 411035**

BAJAJ FINANCE

రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందు మూలంగా తెలియచేయునది ఏమనగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీతలకు పలుమార్లు నోటీసులు పునరావృతం చేసినప్పటికీ తిరిగి చెల్లింపు చేయడం లో విఫలమయ్యారు లేదా కావలసిన లాభం కేటాయించడం లో విఫలమయ్యారు, ఈ పేర్కొనబడిన కారణం వలన, లోన్ చెల్లింపు కోసం సెక్యూరిటీగా రుణగ్రహీత(లు) అందచేసిన గోల్డ్ ఈ కింది నియమాలకు లోబడి "యథాతథంగా" వేలం వేయబడుతుంది:

1. పబ్లిక్ నోటీసు యొక్క పూర్తి వివరాలు యాక్సెస్ చేయడానికి కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. (గోల్డ్ వివరాలు & స్థూల బరువు), 2. http://172.30.1.235:3000/?WOUB20G9WU పై పూర్తి బిడ్డర్ నియమాలు ఉపలబ్ధం ఉన్నాయి 3. వేలం వేసే రోజు లేదా అంతకంటే ముందుగా ఆన్‌లైన్ ద్వారా బిడ్డర్స్ ₹25,000/- ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) తప్పనిసరిగా డిపాజిట్ చేయాలి; 4. వేలం వేసే వేదిక వద్ద ఉదయం 10 గంటలకి చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామా తో తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలి.

వేలం తేదీ లో ఏదైనా మార్పు గురించి వేలం కేంద్రం లో ప్రదర్శించబడుతుంది. బిడ్ సమర్పణ పైన పేర్కొన్న నియమాలను అంగీకరించినట్లుగా పరిగణించబడుతుంది. ఏవైనా సందేహాల కోసం, wecare@bajajfinserv.in ను సంప్రదించండి.

(10-06-26) **అనకాపల్లి - భార్గవి ప్లాజా;** PBV8SGL17699458, 18019186, 18134757, 18221019. **అనంతపురం - కళ్యాణదుర్గం రోడ్;** PIV9SGL17875216, 18034344. **అనంతపురం - సుభాష్ రోడ్;** PGA7SGL17866288, 17867450, 18081949, 18143229, 18321781. **బద్వేలు - ఫోర్ రోడ్ సర్కిల్;** PJU6SGL12490693. **బొబ్బిలి - పెద్ద బజార్ మెయిన్ రోడ్;** PKI4SGL17862282, 18143172, 18252221, 18212180. **చిలకలూరిపేట - ఎన్‌ఆర్‌టి సెంటర్;** PJU5SGL16400829, 16497144. **చీరాల - సంత బజార్;** PEJ9SGL17543666, 17863290. **గూడూరు;** P5N7SGL11077555. (11-06-26) **గుంటకల్ - వెజిటబుల్ మార్కెట్;** PBV9SGL13853488, 15373531, 17651590, 17690245, 17691566, 17893228, 17987786. **గుంటూరు - వినుకొండ;** PMM3SGL16545788, 17909237. **హిందూపురం - ధనలక్ష్మి రోడ్;** PEG4SGL17617723, 18001064, 18031151, 18089880, 18154111, 18156023, 18229080, 18237792, 18235003. **జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్;** PGH1SGL17787769. **కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్;** PIW8SGL17754887, 17874958, 17952396, 17982415, 18136555. **కాశీబుగ్గ - కేటీ రోడ్;** PEG5SGL16348596, 17394557. **మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్;** PEG6SGL18002472, 18020553, 18090060, 18092192. **నందిగామ - మెయిన్ రోడ్;** PLN1SGL16188334, 17998222, 18259417. (12-06-26) **నంద్యాల - శ్రీనివాస నగర్;** PEO1SGL10385305, 17958179. **నరసరావుపేట - అరుండల్‌పేట;** PEO2SGL13852828, 14171625, 16422460, 17866316, 17939638. **నర్సీపట్నం - మెయిన్ రోడ్;** PIW7SGL17657215. **నెల్లూరు - కనకమహల్ సెంటర్;** P19ISGL15451073, 15452473, 15452905. **నెల్లూరు - వేదాయపాలెం;** PXB5SGL17867730, 18144275. **ఒంగోలు - అద్దంకి బస్ స్టాండ్ సెంటర్;** PEJ8SGL11930110, 16210575, 16509802, 17790340. **పార్వతీపురం - ఆర్టీసీ బస్ స్టాండ్;** PML2SGL17951403, 17943117. **పెందుర్తి - మెయిన్ రోడ్;** POJ5SGL17864726. (15-06-26) **పీలేరు - కడప రోడ్;** PEG3SGL17834456, 18135195. **పులివెందుల - అంకలమ్మపేట;** PMM4SGL17790839. **రైల్వే - కోడూరు నేతాజీ రోడ్;** PGC5SGL17660184, 17688394, 18019017, 18020678. **రాజమండ్రి - ఏవి అప్పారావ్ రోడ్;** PKD8SGL17835515, 18331713. **రాయచోటి - బంగ్లా రోడ్;** PBW4SGL17404838, 17403971, 17404545, 17955837, 17958285, 18098947. **శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్;** PBW5SGL17701903. **శ్రీకాళహస్తి - మెయిన్ రోడ్;** PGC6SGL17563474, 18230192. **సుళ్లూరుపేట - పాండు రంగ స్ట్రీట్;** PBW7SGL17689685, 17837888, 17948821, 17942964, 18299871. (16-06-26): **తనుకు - వెలుపూరు రోడ్;** PLH8SGL17987717. **తెనాలి - గాంధీ చౌక్;** PEK2SGL17403182. **తిరుపతి - బైరాగి పట్టెడ;** PMB8SGL17834883, 18029596. **తిరుపతి - కోర్లగుంట;** PNB1SGL17839926. **తిరుపతి - తిలక్ రోడ్;** PMB9SGL17848807, 17965973, 17962240. **విజయవాడ - అజిత్ సింగ్ నగర్;** PLB9SGL15501837, 17964132, 17939568, 18047057. **విజయవాడ - భవానీపురం;** PMB1SGL14265401, 17427521. **విజయవాడ - చిట్టి నగర్;** PMB3SGL17420697. (17-06-26) **విజయవాడ - ఏలూరు రోడ్;** PMB2SGL12794290, 14107925. **విజయవాడ - గవర్నర్‌పేట;** PMB7SGL17950657. **విజయవాడ - గురునానక్ కాలనీ;** PGH4SGL16324381. **విజయవాడ - ఇబ్రహీంపట్నం;** PMB6SGL14218689, 17564994, 17765562, 17777551, 17811481, 17806597, 17808256, 17811785, 17807879, 17807233, 17805278, 17806929, 18020883, 18210888, 18211439, 18208226. **విజయవాడ - రామవరపాడు;** PMB5SGL13097094. **విజయవాడ - సత్యనారాయణపురం;** PMB4SGL18136726, 18333863. **వైజాగ్ - అక్కయ్యపాలెం;** PI90SGL17575646. **వైజాగ్ - BGL;** PNQ5SGL17796566, 17996761. **వైజాగ్ - ద్వారకానగర్;** PI52SGL17394984, 17476584, 17629948, 17842711, 17858864, 17858473, 17862992, 17906124. (18-06-26) **వైజాగ్ - గోపాలపట్నం;** PB91SGL17542473, 17875349. **వైజాగ్ - కంచర పాలెం;** PI54SGL17542356, 17544147, 17789162, 18000508, 18211257. **వైజాగ్ - కూర్మన్నపాలెం;** PI57SGL17566811, 18236978. **వైజాగ్ - మధురవాడ;** PI93SGL17843235, 17846602. **వైజాగ్ - మురళీనగర్;** PML1SGL18081828. **వైజాగ్ - నాడ్ జంక్షన్;** PI94SGL17693146, 18082184, 18139668, 18140342. **వైజాగ్ - కొత్త గాజువాక;** PI53SGL16698991. (19-06-26) **వైజాగ్ - పాత గాజువాక;** PB47SGL17568584, 17823884, 17899754. **వైజాగ్ - పెద్దవాల్తేర్;** PI56SGL17425387, 17445004, 17651373, 18209302. **వైజాగ్ - పెందుర్తి;** PI92SGL15456300, 16368133, 17417641, 17444456, 18336831. **వైజాగ్ - సీఎం పాలెం;** POJ8SGL17470009. **వైజాగ్ - రవీంద్రనగర్;** PI95SGL13869935, 14936967, 15075404, 17878255. **విజయనగరం - ఫోర్ట్ ఏజీ రోడ్;** PBX1SGL15412457, 16507987, 17397508, 17539253, 17988615, 18097061. **విజయనగరం - ఎంజీ రోడ్;** PCZ4SGL17988785, 17987749, 18088179.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# పోలేరమ్మ జాతరలో సంగీత దర్శకుడు దేవిశ్రీ సందడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో కొలువై ఉన్న పోలేరమ్మ తల్లి జాతరలో ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి జాగరణ ఘనంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కరుణామయి పోలేరమ్మ తల్లిగా పిలువబడే ఈ జాతరలో గరగ నృత్యాలు, శక్తి వేషాలు, బుట్ట బొమ్మలు, బ్యాండ్ మేళాలు, గారడి నృత్యాలతో ఘనంగా జాతర సాగింది. మంగళవారం తీర్థం జరిపారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి పోలేరమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్ సొంత గ్రామమైన వెదురుపాక గ్రామానికి చేరుకుని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో నృత్యాలను చేస్తూ ప్రజలను ఆనందింప చేశారు. దేవిశ్రీప్రసాద్ చూపరులు ముగ్ధులైయ్యారు. పోలేరమ్మమ్మ వారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. స్థానిక అంగర గుడి వద్ద ఏర్పాటుచేసిన పాక్షి క ఆలయమును భక్తులు దర్శించి అమ్మవారికి చలివిడి పానకాలతో నివేదన చేశారు. అనంతరం మేళ తాళాలతో మహాలక్షి ్మ అమ్మవారిని సాగనంపి, పోలేరమ్మ వారికి తీర్ధ మహోత్సవాన్ని నిర్వహించారు. పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు

# పారిశ్రామిక ప్రగతికి చేయూత

## ఎస్‌పిడిసిఎల్ చొరవపై వినియోగదారుల హర్షం



**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలో పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఎస్‌పిడిసిఎల్ తీసుకున్న నిర్ణయాన్ని పలువురు వినియోగదారులు హర్షించారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి బుధవారం వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యయ ప్రయాసలతో తిరుపతికి రావాల్సిన అవసరం లేకుండానే ప్రతినెలా మొదటి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ అవకాశం కల్పిస్తోంది. ఎపి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి మొట్టమొదటగా బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి 16 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్ ప్రతినిధి జానకి రామ్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లును సవరించాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన అధికారులు విద్యుత్ బిల్లును వెంటనే సవరించి, రివైజ్డ్ బిల్లును జారీ చేశారు. అనంతరం ఆల్ స్టమ్ ప్రతినిధి మాట్లాడుతూ నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ అంతరాయాలను ముందుగానే తెలియజేస్తే, అందుకగుణంగా తమ కంపెనీలో నిర్వహణా పనుల్ని పూర్తి చేసుకుంటామని తెలియజేశారు. కోబాల్కో ప్రతినిధి మాట్లాడుతూ తమ సంస్థలో ఉన్న విద్యుత్ సర్వీసులన్నింటినీ ఒకే సర్వీసు కిందకు తీసుకురావాలని కోరారు. రియల్ మీ ప్రతినిధి మాట్లాడుతూ తమ కంపెనీలో విద్యుత్ లోడ్ తగ్గింపునకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పారిశ్రా మిక విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సంస్థ అధికారులు, సిబ్బందికి సూచించా మన్నారు. పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడం ద్వారా పారిశ్రామిక ప్రగతికి తమవంతు చేయూతను అందించేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ కృషి చేస్తోందని వివరించారు. అనంతరం పలువురు వినియోగ దారులు మాట్లాడుతూ పారిశ్రామిక విద్యుత్ సమస్యల్లో కొన్నింటిని అప్పటికప్పుడు పరిష్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు యం.ఉమాపతి, ఎం.మురళి కుమార్, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# కామాంధుడికి అరగుండు. చెప్పుల దండ



**కర్నూలు, మే 6 ప్రభాతవార్త:** వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడికి బంధువులు దేహశుద్ధి చేసి అరగుండు కొట్టించి.. చెప్పుల దండ వేశారు. గ్రామంలో నడిపిస్తూ తీవ్రస్థాయిలో దూషించారు. కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన రాజశేఖర్ జులాయిగా తిరుగుతుంటాడు. ఈ క్రమంలో మంగళవారం ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ వివాహిత భర్త ఊర్లో లేకపోవడంతో ఆమెకు ఫోన్ చేసి నీచంగా మాట్లాడాడు. ఆ విషయం వివాహిత బంధువులకు చెప్పడంతో వారు అప్పటికప్పుడు అతని పట్టుకొచ్చి తీవ్రస్థాయిలో దేహశుద్ధి చేశారు. ఇంకోసారి అలా చేయవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు. మళ్లీ బుధవారం ఉదయం పిలిపించి అర గుండు గీసి, మెడలో చెప్పుల దండ వేసి ఊరంతా తిప్పారు. గ్రామస్తులు అతనిని అసహ్యంగా చూస్తూ బుద్ధి మాటలు చెప్పారు. ఈ అవమానంతో సదరు యువకుడి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

# మామిడి రైతు కన్నీటి పర్యంతం

## రాలిన మామిడికి దక్కని గిట్టుబాటు ధర

**చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రకృతి విలయ తాండవం చేయడంతో మామిడి రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు. మరో పదిహేను రోజుల్లో మామిడి సీజన్ ప్రారంభం కానుండటంతో మామిడి తోటలో సాగు అయిన మామిడి పంటకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశించి గత మూడు నెలలుగా రైతు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మామిడి పంట మంగళవారం ఒక్కసారిగా ప్రకృతి ప్రకోపించడంతో పెద్ద ఎత్తున నేలపాలైంది. ఈ సీజన్‌లో సాగు అయిన మామిడి పంటలో సుమారు 30 శాతం పంట మంగళవారం ఒక్కరోజే వీచిన పెను గాలులకు నేలమట్టం అయ్యింది. మామిడి తోటల్లో చెట్ల కింద బుధవారం తెల్లవారుజాము వెళ్ళి చూసిన రైతులకు భారీగా మామిడి కాయలు నేలపై పడి కన్పించాయి. మరో పదిహేను రోజులు పంటను కాపాడుకుని వుంటే ఎదో ఒక గిట్టుబాటు ధర లభించి వుంటుందని భావించిన రైతులు పెను గాలులకు నేలమట్టం అయిన మామిడి కాయలను ఏరిపించడానికి కూలీలను పెట్టి అక్కడి నుండి ట్రాక్టర్లలో వేసుకుని తమ పరిధిలోని మార్కెట్ యార్డులకు వెళితే అక్కడ వ్యాపారులు మామిడి రైతులకు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారు. ఒక కేజీ మామిడి రూ.2కు కొనుగోలు చేస్తామని, అది సైతం మంచి కాయలను గ్రేడింగ్ చేసి కొనుగోలు చేస్తామని, మిగిలిన మామిడి కాయలు ఒక కేజీ రూ.1కు కొనుగోలు చేసామని చెప్పడంతో రైతులకు దిమ్మతిరిగింది. వీచిన పెను గాలులకు నేలమట్టం అయిన మామిడి కాయలను తోటల్లో అలాగే వదలి వేసి వుంటే తమకు ఎలాంటి నష్టం వుండేది కాదని, కూలీలను పెట్టించి తోటల్లో కాయలను ఏరిపించి అక్కడి నుండి ట్రాక్టర్ బాడుగకు తీసుకుని మార్కెట్ కమిటీకి రావడంతో మామిడి కాయలు విక్రయిస్తే వచ్చే డబ్బు కన్నా తమ జేబుల నుండి డబ్బులు పోతుండటంతో రైతుకు తలబొప్పి కట్టింది. జిల్లాలో మంగళవారం తవణంపల్లి, ఐరాల, యాదమరి, బంగారుపాళ్యం, వి.కోట, పలమనేరు, పూతలపట్టు, పెనుమూరు, కార్వేటినగరం, జిడినెల్లూరు మండలాల పరిధిలో భారీగా పెనుగాలులు వీచాయి. ఈ పెనుగాలులతో వందలాది ఎకరాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలమట్టం అయ్యాయి. మామిడి పంటపై భారీ ఆశలు పెట్టుకున్న మామిడి రైతులకు పెట్టిన పెట్టుబడి సైతం తిరిగి రాని పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా వుంది. ప్రభుత్వం సత్వరం ఎన్యుమరేషన్ నిర్వహించి మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. అలాగే గాలి వానకు నేల రాలిన మామిడి కాయలకు ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాల్సివుంది.

# ఘరానా మోసగాడు అరెస్టు



- ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ కేసులు
- సెల్‌టవర్ ద్వారా నిందితుడిని గుర్తింపు
- అదుపులోకి తీసుకున్న విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగాలు, ఉపాధి కల్పన పెళ్లి, ప్రేమ పేరుతో తెలుగు రాష్ట్రాలు, బెంగళూరులో పలువురు యువతుల నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న పూనాటి శ్రీనివాస్ కిరణ్ బాబు ను విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఇంచుమించు గత పదేళ్ళగా నేరాలకు పాల్పడుతున్నారు. విజయవాడ పోలీ సులు అతన్ని విచారించిన అనంతరం సంబం ధిత చట్టాన్ని అనుసరించి నోటీసులు ఇచ్చి పంపించారు. పోలీసుల విచారణలో పూనాటి శ్రీనివాస్ కిరణ్‌బాబు తన నేరాలను అంగీ కరించాడు.

ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కొటికలపూడికి చెందిన పూనాటి శ్రీనివాస్ కిరణ్ బాబు ఎంసిఎ చదివాడు. అనంతరం హైదరా బాద్ వెళ్లి అక్కడ పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలోని మానవ వనరుల విభాగంలో పనిచేసే సమయంలో పరిచయమైన యువతిని మభ్యపెట్టాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. వ్యాపారం నిమిత్తం ఆమె నుంచి రూ.27 లక్షలు తీసు కున్నాడు. ఇలా మోసాల ద్వారా వచ్చిన సొమ్మును క్రికెట్ బెట్టింగ్, తాగుడు కోసం వెచ్చించేవాడు. సొమ్మును నేరుగా తీసుకోకుండా క్రికెట్ బెట్టింగ్ యాప్‌లకే బదిలీ చేయించేవాడు. కోడ్ ల్యాబ్ ఇంటర్నేషనల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో హెచ్ఆర్ విభాగంలో పనిచేసిన కాలంలో ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని 15 మందికి ఉద్యోగాలు ఇచ్చాడు. అసలు విషయం బయటపడడంతో వీరు హైదరాబాద్‌లోని మాదాపూర్, ఖమ్మం రెండో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. హైదరాబాద్‌లో ఉద్యోగం నుంచి తొలగించిన అనంతరం విశాఖపట్నంకు మకాం మార్చాడు. టెకిటన్ స్టఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్ఆర్ మేనేజర్‌గా చేరాడు. సంస్థకు తెలియకుండా ఉద్యోగం కోసం వచ్చిన ఓ యువతి నుంచి రూ.లక్ష వసూలు చేశాడు. 2020లో మ్యాట్రి మోనీ, డేటింగ్ సైట్లలో ఎకౌంట్ తెరిచి మోసాలు చేయడం ప్రారంభించాడు. బెంగళూరు లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పరిచయం చేసుకుని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. రూ.44.45 లక్షలు డబ్బులు తీసుకున్నాడు. వారి వద్ద డబ్బులు లేకపోతే రుణాలకు దరఖాస్తు చేయించి మరీ తీసుకునేవాడు. రెండు రాష్ట్రాల్లోని హైదరాబాద్, ఖమ్మం, విజయవాడ, చిత్తూరు, విశాఖపట్నం, బెంగళూరు, తదితర చోట్ల 10కి పైగా కేసులు ఉన్నాయి. రూ.2 కోట్లకు పైగా తీసుకుని మోసాలకు పాల్పడ్డాడు. ఇంకా చాలా మోసాల్లో బాధితులు ఫిర్యాదు చేయకపోవడంతో కేసులు నమోదు కాలేదు. దాంతో నిందితుడు తన నేరాలను కొనసాగించాడు. ఈ క్రమంలోనే విజయవాడకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఫోన్ చేసి ఎస్ఎపి సర్టిఫికేషన్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నించాడు. దీనిని ఆ యువతి తిరస్కరించడంతో వివిధ నెంబర్ల నుంచి ఫోన్లు, మెసేజ్‌లు పెడుతూ అసభ్యకరంగా మాట్లాడాడు. దీనిపై సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు అయింది. ఆ ఫోన్ నెంబర్ల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. సిమ్‌లను కాకినాడలో యాక్టివేట్ చేసినట్లు తేలింది. అక్కడకు వెళ్లి సిమ్‌ల విక్రేతను విచారించగా, నిందితుడి ఆనవాళ్లు దొరకడంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిమ్ తాలూకా టవర్ లోకేషన్ ద్వారా విజయ వాడలో అరెస్ట్ చేశారు.

నిందితుడి నుంచి ఆరు సిమ్‌లు, నాలుగు మొబైళ్లను స్వాధీనం చేసు కున్నారు. హోల్‌సేల్‌గా సిమ్‌లు విక్రయిస్తుం టానని చెప్పి విజయవాడలోని ఓ దుకాణంలో శ్రీనివాస్ కిరణ్ పెద్ద ఎత్తున సిమ్‌లు కొనుగోలు చేసేవాడు. ఒక్కో విడతలో 10 చొప్పున తీసుకునేవాడు. సిమ్‌ను తన మొబైల్‌లో వేసుకుని యాక్టివేట్ చేయడు. సిమ్‌ను ఫొటో తీసి దానిని కాకినాడలోని వ్యక్తికి పంపించేవాడు. అతను యాక్టివేట్ చేసిన తర్వాత మొబైల్‌లో వేసుకుని ఉపయోగించేవాడు. ప్రతి మోసానికి కొత్త మొబైల్ ఉపయోగించేవాడు. మొబైల్ కూడా తన పేరున కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు.



# ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఐచర్ వ్యాన్

## ఐదుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

**చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:** ముంగిలిపట్టు సమీపంలో బుధవారం వేకువజామున రోడ్డు జరిగింది. పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి ముంగిళిపట్టు బ్రిడ్జి సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక వస్తున్న ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 9 మంది కూలీలలో 5 మందికి గాయాలయ్యాయి. దామలచెరువు నుండి తిరుపతికి మామిడి కాయలు కోసేందుకు 9 మంది కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బెంగుళూరు నుండి భువనేశ్వర్ వెళుతున్న ఐచర్ వ్యాన్ వెనుక నుండి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న దామలచెరువు గ్రామస్థులు గిరి, శోభ, గోపి, మంజు, చంద్రశేఖర్ గాయాలపాలయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నట్లు తెలిసింది. ఎస్ఐ ప్రవళిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహమ్మద్ హుస్సేన్‌కు ఘన సత్కారం

చిలకలూరిపేట, మే 6, ప్రభాతవార్త: స్థానిక తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌ను గుంటూరు టెక్స్‌టైల్ పార్క్ లిమిటెడ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించారు. గోపాలంవారిపాలెం వద్ద కేంద్ర వస్త్ర పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆమోదంతో ఏర్పాటైన ఈ పార్క్ అభివృద్ధిలో ఆయన అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. మండల పరిధిలోని ప్రభుత్వ



యంత్రాంగం తరపున తహసీల్దార్ హుస్సేన్ అందిస్తున్న సేవలను గుర్తించిన పార్క్ యాజమాన్యం, ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసింది. వస్త్ర పరిశ్రమ అభివృద్ధి వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ప్రాంతీయ ప్రగతికి ఇది ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా తహసిల్దార్ తో చర్చించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతు పరిశ్రమల స్థాపనలో పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం ఉంటేనే ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ చైర్మెన్ సామినేని కోటేశ్వరరావు, టెక్స్‌టైల్ పార్క్ ప్రతినిధులు, బాధ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం..

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిలక రాజ్యం అధ్యక్షతన బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. మండలాభివృద్ధికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఎంపీపీ చిలక రాజ్యం అన్నారు. ఉదయం గం.11లకు ప్రారంభం కావలసిన సమావేశం మధ్యాహ్నం అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. వ్యవసాయ, విద్య, వెటర్నరీ, ఐసిడిఎస్, రెవిన్యూ, తదితర శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి గురించి వివరించారు. మీటింగ్ జరుగుతున్న క్రమంలో కొన్ని శాఖల అధికారులు ఆలస్యంగా రావడం జరిగింది. ఈ సమావేశానికి వైసీపీ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు హాజరు కాలేదు. టిడిపి ఎంపిటిసి సభ్యులతోనే సమావేశం నిర్వహించారు. గత నాలుగు సమావేశాలకు నుండి ఆబ్కారీ శాఖ, రహదారులు, భవనాలు శాఖ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ (డ్రైనేజ్), జెడ్పి ఏఈ, శాఖలకు సంబంధించిన అధికారులు హాజరుకావటం లేదు. హాజరుకాని అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు ఉదాసీనంగా ఉండడంతోనే క్రిందిస్థాయి సిబ్బంది కూడా ఇలాంటి సమావేశాలకు హాజరు కావడంలేదని మిగిలిన అధికారుల్లో వ్యక్తం అవుతుంది. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గోగినేని కళ్యాణ్ చక్రవర్తి (ముట్లూరు1), కోసూరి నాగరాజుకుమారి (లేమల్లెపాడు), ఉప్పుటూరి సుజాత(వింజనంపాడు), భీమినేని కోటేశ్వరరావు (వట్టిచెరుకూరు), అధికారులు డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, తహసిల్దార్ క్షమారాణి, ఎంఈఓ సత్యనారాయణమూర్తి, పిఆర్ ఏఈ కిషోర్ బాబు, ఎలక్ట్రికల్ ఏఈ రవితేజ, డాక్టర్ సరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మాధవి చిన్నమ్మాయి, పశువైద్యాధికారులు కోటేశ్వరమ్మ, హౌసింగ్ ఏఈ బాబురావు, వ్యవసాయాధికారి సునీత, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు హాజరైనారు. 13 మంది ఎంపీటీసీ సభ్యులకు గాను ఐదు గురు ఎంపిటిసి సభ్యులు హాజరయ్యారు. కొన్ని శాఖల అధికారులు హాజరు కాలేదు. ఏది ఏమైనా సమావేశం ఎలాంటి ప్రశ్నలు లేకుండానే ప్రశాంతంగా ముగిసింది.

# అహ్మాద్ బాబుపై ఆరోపణలు నిజం కాదు

## - సిఎస్‌కు వాణిజ్య పన్నులు శాఖ ఉద్యోగ సంఘాలు నేతల వివరణ



**సచివాలయం, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వాణిజ్య పన్నులు శాఖ ఉన్నతాధికారి అహ్మద్ బాబుపై కొందరు పనిగట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాల కోసం అభియోగాలు చేస్తున్నారని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపించారు. బాబు సమర్ధవంతమైన అధికారని పేర్కొంటూ ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌ని వాణిజ్య పనులు శాఖలోని అన్ని సంఘాలు నాయకులు బుధవారం ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. తమ శాఖలో నెలకున్న, జరుగుతున్న పరిస్థితుల్ని ఆయనకు వివరించారు. వాణిజ్య పన్నులు శాఖ ఉన్నతాధికారి అహ్మద్ బాబు వచ్చిన తర్వాత అన్ని కేడర్లలో కూడా ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే ఆధునిక టెక్నాలజీని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఎనాల్టిస్ సెంటర్ ద్వారా, పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో శాఖను ముందు ఉంచారని తెలిపారు. ఈ మేరకు సిఎస్ సాయి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేసారు. తమ శాఖలో అంతా సక్రమంగా సవ్యంగానే కొనసాగుతుందని వివరించారు. ఒక సంఘం తప్ప శాఖలో ఉన్న అన్ని సంఘ నాయకులు అందరూ ఐక్యంగా ఉన్నామని ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్‌కు సవివరంగా తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగుల్ని అధికారుల్ని ఇబ్బంది పెట్టటం తల్లి లాంటి వాణిజ్య పన్నులు శాఖని రోడ్డు మీదకి తీసుకురావటాన్ని అన్ని సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. చీఫ్ సెక్రటరీని వాణిజ్య పన్నుల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తోట రాజశేఖర్, వాణిజ్య పనుల శాఖ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ సంఘ అధ్యక్షులు నిర్మల జ్యోతి, జిఎస్టి ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పురుషోత్తమ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల కళ్యాణ్ కుమార్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ రాజ్యలక్ష్మి, ఎపి ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ వేణుగోపాల్ తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో ఉన్నారు.

# ముస్లిం విద్యార్థులకు వక్ఫ్ బోర్డు టాలెంట్ టెస్ట్..

**గుంటూరు, విద్య మే 6 ప్రభాతవార్త :** ముస్లిం విద్యార్థులకు వక్ఫ్ బోర్డు నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మరియు ఆడిటర్ ఖాజా మస్తాన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తాలీంఎహునర్ టాలెంట్ టెస్ట్" కార్యక్రమాన్ని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. పేద ముస్లింలు విద్య పరంగా అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతలు తగ్గుముఖం పడతాయని, అందుకే ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి ఐ.ఐ.టి జె.ఇ.ఇ, నీట్, ఎంసెట్ (॥గిరినిని, వినినిగి, నితిలీదినిగి) లకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు వక్ఫ్ బోర్డు చైర్మన్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పేద, మధ్య తరగతి ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు సరైన మార్గదర్శకత్వం, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే విద్యార్థులు https://apwaqfboard.el91.com/REH/ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు, సందేహాలకు హెల్ప్ లైన్ నంబర్లకు +916303325356, 8978452495 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

గుంటూరు జిల్లా ముస్లిం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

దరఖాస్తు తేదీలు, పరీక్ష వివరాలు నోటిఫికేషన్, వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల
విద్యార్థులు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.



# తాతయ్యగుంట గంగమ్మకు ఏకవీర సేవా ఫౌండేషన్ సారె

**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తాతయ్యగుంట గంగమ్మకు జాతర ఉత్సవాల్లో రెండవరోజు బుధవారం ఏకవీర సేవా ఫౌండేషన్ తరఫున గంగమ్మకు సారే సమర్పించారు. ప్రతాప్‌స్వామి ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా 'సారె' సమర్పించారు. ఈ పవిత్ర సారెలో పట్టుచీరలు, పుష్పాలు, పసుపు కుంకుమలు, పవిత్ర దారాలు, పండ్లు తదితర మంగళ ద్రవ్యాలు సమర్పించి గంగమ్మ తల్లి అనుగ్రహం కోరారు. గ్రామదేవతపై అపారమైన భక్తి, సంస్కృతి పరిరక్షణ భావంతో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. గంగమ్మమ్మ తల్లి కటాక్షం ప్రజలపై ఎల్లప్పుడూ నిలిచి ఉండాలని, లోకక్షేమం, వర్షాభివృద్ధి, పంటల సస్యశ్యామలం, ప్రజల ఆయురారోగ్యాలు కలగాలని ప్రతాప్ స్వామి ప్రార్థనలు నిర్వహించారు. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, పోతే జనార్ధన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, ఆది గురు స్వామి, పురోహితుడు సురేష్ స్వామి, కేశవరెడ్డి, రామకృష్ణ తదితరులు వివిధ వేషధారణల్లో పాల్గొన్నారు.

# నమో నారసింహా!

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం



- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పయ్యావుల కేశవ్
- రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు
- వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం వైశాఖ శుద్ధ బహుళ పంచమి బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. గతనెల 28వ తేది శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాల కొనసాగాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతో కలిసి మేళ తాళలు మంగళవాయిద్యాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. లక్ష్మినంసింహస్వామిని దర్శించుకున్న మంత్రి, విప్‌లకు దేవాదాయ శాఖ జిల్లా ఏసీ గంజి మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ రేగటి నాగరాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామి వారి ఉత్సవమూర్తుల పల్లకీను మంత్రి పయ్యావుల కేశవ్ మోస్తూ మేళతాళాల నడుమ ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంవద్దకు తీసుకురాగా రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా మంత్రి పయ్యావుల కేశవ్ రథాన్ని లాగారు. సాయంత్రం రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మ రథాన్ని (ధూళోత్సవం) నిర్వహించారు. ఉద్భవలక్ష్మి ఆలయం వద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి 5.30 గంటలకు తిరిగి యథాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం 40 నిమిషాలపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ రేగటి నాగరాజు, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ యార్డు చైర్మెన్ నరిశేటి విజయ భాస్కర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, కూటమి నాయకులు, తహశీల్దార్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**భక్తులతో కిక్కిరిసిన పెన్నహోబిళ క్షేత్రం:** లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పెన్నహోబిళ క్షేత్రం కిక్కిరిసింది. రథోత్సవ సమయానికి మాడవీధులన్నీ ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయాయి. భక్తులు తలనీలాలు సమర్పించి కొండపైన లక్ష్మినరసింహస్వామిని కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**భారీ పోలీస్ బందోబస్తు:** బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఉరవకొండ యుపీఎస్ సీఐ మహానంది ఆధ్వర్యంలో ఉరవకొండ, విడపనకల్లు వజ్రకరూరు, కూడేరు, గుంతకల్లు, బెలుగుప్ప తదితర పోలీస్ స్టేషన్‌లకు చెందిన సీఐలు, ఎస్ఐలు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**జాతీయ రహదారిలో స్తంభించిన ట్రాఫిక్:** రథోత్సవ కార్యక్రమం అనంతరం భక్తులు తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఒక్కసారిగా రోడ్లపైకి రావడంతో అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది. ద్విచక్రవాహనాలు, చిన్న పెద్ద వాహనాలన్నీ రోడ్డుపై చాలాసేపు ఎక్కడివక్కడ నిలిపోవాల్సి వచ్చింది. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

MN 11 Final:MN 11 Final 01/01/2001 10:30 Page 1



# గ్రంథాలయ సెస్సు చెల్లించాలని ఎమ్మెల్యేకు,కమిషనర్‌కు వినతి పత్రం

**నరసరావుపేట, మే 6 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంధాలయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భీమనేని వందనా దేవి బుధవారం సందర్శించారు.నరసరావుపేట మున్సిపాలిటీ నుండి జిల్లా గ్రంధాలయ సంస్థ కు రావలసిన సెస్సు బకాయిల గురించి గ్రంథాలయాధికారి యడ్లపాటి రాధ ని అడిగి వివరాలు తీసుకున్నారు. స్థానిక శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబుని,మున్సిపల్ కమిషనర్ బి. రమ్య కీర్తన ని కలిసి వినతి పత్రం అందజేశారు.స్థానిక సంస్థల నుండి వసూలు కాబడి జిల్లా గ్రంధాలయ సంస్థకు చెల్లించవలసిన బకాయిల గురించి వారికి తెలియజేసారు.సదరు సెస్సు బకాయిలను వీలైనంత త్వరగా జిల్లా గ్రంధాలయ సంస్థ నిధులకు జమచేసి గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ,కమిషనర్ రమ్య కీర్తన సెస్సు బకాయిలను జిల్లా గ్రంధాలయ సంస్థ నిధులకు జమ చేసే విధంగా చర్యలు



తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వందనా దేవి వేసవి విజ్ఞాన శిబిరమును సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని. రాష్ట్ర ప్రభుత్వం గ్రంధాలయ సంస్థ అభివృద్ధికి చేస్తున్న కృషిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎడ్లపాటి రాధా,విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 6 ప్రభాతవార్త:** పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మాచర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులు బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను, టీచింగ్ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరచి పల్నాడు జిల్లా ప్రథమంతోపాటు రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించిన తన్నీరు భవ్యను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా భవ్యకు దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. భవ్య గతంలో పదో తరగతిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఇంటర్‌లో కూడా అదేస్థాయిలో ప్రతిభను కొనసాగించడం అభినందనీయమన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో భవ్య ఈ విజయాన్ని అందుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సరైన ప్రోత్సాహం, కుటుంబ సహకారం ఉంటే రాష్ట్రస్థాయిలో సత్తా చాటగలరని భవ్య మరోసారి నిరూపించిందన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పల్నాడు జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తన విజయానికి తల్లి డాక్టర్ సాంబేలు శాంతిబాయి ప్రధాన ప్రేరణ అని భవ్య తెలిపింది. చిన్నప్పటి నుంచే చదువుపై దృష్టిపెట్టేలా ప్రోత్సహించారని, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని భవ్య తెలిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భవ్య తల్లిదండ్రులు తన్నీరు నరసింహారావు, డాక్టర్ సాంబేలు శాంతిబాయిలను ప్రత్యేకంగా అభినందించారు. కాగా తమ ముగ్గురు కుమార్తెలు తన్నీరు దీపికా, భవ్య, వెన్నెల సాధించిన విజయం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వీరు సాధించిన విజయాలు మాచర్ల నియోజకవర్గంతోపాటు పల్నాడు జిల్లాలో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**కారంపూడి, మే 6 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితుని కుటుంబానికి ఆర్థికసాయం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందజేశారు. కారంపూడికి చెందిన నెమలికంటి రామాంజి తెలంగాణలోని



వాడపల్లి నుంచి కారంపూడి వస్తుండగా వేపకంపల్లి శివారులో ఆగి ఉన్న వరిగడ్డి ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తమ నాయకులతో మృతుని కుటుంబానికిరూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం విద్యార్థి చదువులకు అయ్యే ఖర్చును ఎమ్మెల్యే అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందంటూ భరోసా కల్పించారు. వారికి అన్నివిధాలుగా కారంపూడి మండల నాయకులు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ల సురేష్‌యాదవ్, మునుగోటి సత్యం, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, ఎస్వీఆర్ కృష్ణ, కొండపల్లి సీతారామయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయం

**కారంపూడి, మే 6 ప్రభాతవార్త:** అకాల వర్షానికి మండల కేంద్రమైన కారంపూడిలో బుధవారం ఉదయం చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయమయ్యాయి. ఒక్కసారిగా కారు మబ్బులు కమ్ముకుని భారీ వర్షం కురుస్తుందని ఊహించిన ప్రజలకు వరుణుడు నిరాశ మిగిల్చాడు. చిరుజల్లులు



కురవడంతో బస్టాండ్ సెంటర్, వీర్ల దేవాలయం సమీపంలో వర్షపు నీరు రోడ్లపై నిల్వ చేరింది. భానుడి తాపానికి వర్షం ఊరట నిస్తుందని ఊహించిన ప్రజలకు వరుణుడు మొహం చాటేశాడు.

# స్కూల్ బస్సులు ఆకస్మిక తనిఖీ చేసిన ఎంవీఐ శేషురెడ్డి

**కారంపూడి, మే 6, ప్రభాతవార్త:** విద్యార్థుల భద్రతే లక్ష్యంగా కారంపూడిలోని ప్రైవేటు పాఠశాలల బస్సులను రవాణా శాఖ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా రవాణా అధికారి సంజీవ్‌కుమార్ ఆదేశాల మేరకు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషురెడ్డి పలు స్కూల్ బస్సులను నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా




బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఎమర్జెన్సీ డోర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, వీఎల్‌టీడీ, పానిక్ బటన్ల పనితీరును తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని బస్సులకు నోటీసులు జారీ చేస్తూ, వారం రోజుల్లోగా లోపాలను సరిచేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ హెచ్చరించారు. విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని, ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# నాగేశ్వరరావు మృతికి పలువురి సంతాపం

**గురజాల, మే 6 ప్రభాతవార్త :** గురజాలకు చెందిన ఆర్యవైశ్య పెద్దశెట్టి కామిశెట్టి వెంకటనాగేశ్వరరావు మృతిచెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. బుధవారం గురజాలలో నాగేశ్వరరావు అంత్యక్రియలు జరిపారు. నాగేశ్వరరావు ఎల్ఐసీ ఏజెంట్‌గా, క్లబ్ మెంబర్ చైర్మన్‌గా ఉన్నారు. వ్యాపార రంగంలోనూ తన దైన గుర్తింపు పొందారు. ఆర్యవైశ్య మండల నేతలు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.



# కాపు జేసీసీ జిల్లా గౌరవాధ్యక్షునిగా దత్తు

**గురజాల, మే 6, ప్రభాతవార్త :** కాపు జేసీసీ జిల్లా గౌరవాధ్యక్షునిగా పట్టణానికి చెందిన కనకం ఆదినారాయణదత్తు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాజకీయ పార్టీలు చట్ట సభల్లో గానీ జిల్లా, మండల స్థాయిలో పోటీ చేసేందుకు కాపులకు అవకాశం కల్పించాలని కోరారు. దత్తుకు పట్టణ కాపునేతలు అభినందనలు తెలిపారు.



# సామూహిక వడుగుల కార్యక్రమం

**చిలకలూరిపేట, మే 6,ప్రభాతవార్త:** లక్కీ రోడ్ లైన్స్ అధినేత మొహమ్మద్ యూసఫ్ సారథ్యంలో సనా ముస్లిమ్ వెల్ఫేర్ సొసైటీ తరుపున షాలుబుడే షాదీఖానా లో 130మంది పేద ముస్లిమ్ బాలురకు సామూహిక వడుగుల కార్యక్రమం నిర్వహించి వారికి పౌష్టిక ఆహారం మరియు మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ యూసఫ్ తో పాటు మార్కెట్




యార్డ్ చైర్మన్ కరీముల్లా అంజుమన్ ప్రెసిడెంట్ జాన్ పీర్ సనా సభ్యులు కాటన్ రహమాన్, నజీర్ అహమ్మద్ ఫెయిత్ స్కూల్ ఫారూక్, రఫీ, టీచర్ రహమాన్, యాసీన్, ఖాసీం బుడే ముఫ్తీ అనస్ ఖాన్ హుదా అబ్బాస్ ఖాన్ మరియు ముస్లిమ్ పెద్దలు సనా సభ్యులు 400 మంది ముస్లిమ్ ప్రజలు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట ప్రజల దశాబ్దాల కల సాకారం

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో శ్రీశైలానికి నేరుగా బస్సు సర్వీస్

**చిలకలూరిపేట, మే 6, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీశైలానికి వెళ్లాలనుకునే భక్తుల కోసం, ముఖ్యంగా మహిళల కోసం మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవతో సరికొత్త బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారు. మహిళా భక్తులకు వరం: స్త్రీ శక్తి పథకం అమలు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా, చిలకలూరిపేట నుండి శ్రీశైలానికి వెళ్లే ఈ ఎక్స్‌ప్రెస్ సర్వీసులో మహిళల కోసం స్త్రీశక్తి పథకాన్ని వర్తింపజేయడం విశేషం. ఈ పథకం ద్వారా మహిళలకు ప్రయాణం పూర్తిగా ఉచితం. భక్తి మార్గంలో వెళ్లే మహిళా ప్రయాణీకులకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. పురుషులకు (పెద్దలకు) టికెట్ ధర రూ. 345/ గా నిర్ణయించారు. ప్రత్తిపాటి ప్రత్యేక దృష్టి - నేరుగా మల్లికార్జునుడి దర్శనానికి గత ఎన్నో ఏళ్లుగా చిలకలూరిపేట నుండి శ్రీశైలానికి నేరుగా




బస్సు సౌకర్యం లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆర్టీసీ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి, డిపో నుండి నేరుగా శ్రీశైలం సర్వీసును ఏర్పాటు చేయించారు. ఈ సర్వీసును ప్రత్తిపాటి పుల్లారావు గారు 8న ఉదయం 10గంటలకు స్వయంగా జెండా ఊపి ప్రారంభించనున్నారు. బస్సు వేళలు మరియు వివరాలు చిలకలూరిపేట డిపో నుండి ప్రతిరోజూ నడిచే ఈ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ కాలపట్టిక ప్రారంభోత్సవం ఉదయం 10:00 గంటలకు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా బయలుదేరు సమయం ప్రతిరోజూ ఉదయం ..7:30.. గంటలకు చిలకలూరిపేట నుండి. శ్రీశైలం చేరు సమయం మధ్యాహ్నం 12:30 గంటలకు. తిరుగు ప్రయాణం మధ్యాహ్నం .. 2:15 గంటలకు శ్రీశైలం నుండి. తిరిగి చేరు సమయం రాత్రి 7:15 గంటలకు చిలకలూరిపేటకు. మహిళా ప్రయాణీకులు తమ గుర్తింపు కార్డును చూపి ఖ్రీశ్రీ శక్తిఖ పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

# నాదెండ్లలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని పై సమన్వయ సమావేశం

**నాదెండ్ల, మే 6, ప్రభాతవార్త:** స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శనీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశాల మేరకు నాదెండ్ల మండలంలో మండల ప్రత్యేక అధికారి కె. అమల కుమారి ఆధ్వర్యంలో మండల మరియు గ్రామ స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మే 7వ తేదీన నిర్వ హించనున్న కార్యక్రమంలో చేపట్టవలసిన ముఖ్య అంశాలను వివరించారు. మండల కేంద్రాలు మరియు అన్ని ప్రభుత్వ సంస్థల్లో న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేయాలని, ఇందుకు నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, హెడ్ మాస్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే బీసిజి టీకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వైద్య శాఖ మరియు విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. పాఠశాలలకు దూరమైన విద్యార్థులను గుర్తించి సమీప పాఠశాలలో చేర్పించాలని హెచ్ఎంలు, ఎంఈఓలకు సూచించారు. అనీమియా ఉన్న గర్భిణీ స్త్రీలకు, అలాగే స్టంటెడ్, వేస్టెడ్, అండర్‌వెయిట్‌గా నమోదైన పిల్లలకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామాల వారీగా న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని సూచించారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని మండల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు శ్రీనివాస్, వెంకటరావు, ఎంఈఓ కృష్ణారెడ్డి, ఇతర మండల స్థాయి అధికారులు మరియు గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎస్‌డబ్ల్యూఓపిసి షెడ్ వద్ద న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేయనున్న స్థాల్ స్థలాన్ని పరిశీలించారు.



# ప్రారంభమైన కళాపరిషత్ నాటికల పోటీలు

## -కోలాహలంగా రజతోత్సవ ర్యాలీ -ఘనంగా రజతోత్సవ సంచిక ఆవిష్కరణ

పొన్నూరు, మే 6,ప్రభాతవార్త: పొన్నూరు కళాపరిషత్ ఆధ్వర్యంలో 25వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి రజతోత్సవ ఆహ్వాన నాటికల పోటీలు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళా ప్రాంగణంలో ఈ పోటీలు అత్యంత కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. కళాపరిషత్ స్థాపన జరిగిన 25 వసంతాలు కావడంతో కళాపరిషత్ ఆధ్వర్యంలో ఐలాండ్ సెంటర్ నుంచి పెద్ద ఎత్తున కళాపరిషత్ సభ్యులు, కళాకారులు, కళాభిమానులతో కోలాహలంగా రజతోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాపరిషత్ వేదికపై అతిథులు చేతుల మీదుగా రజతోత్సవ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులు నాయుడు మాట్లాడుతూ గత 25సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళాపరిషత్ స్థాపన జరిగిన 25 వసంతాలు జరగడం కూడా తనకు ఎంతో అనుభూతినిచ్చిందన్నారు. కళాపరిషత్ ఇన్ని వసంతాలు నిర్వహించుకోవడం అంటే అందుకు కారణం దాతలు, కళాభిమానులు, కళాపోషకులు, కళాకారులేనని చెప్పారు. వీరిలో ఎవరు లేకపోయినా పరిషత్ నాటికలను నిర్వహించడం కష్టమేనన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి కళాకారులు స్వర్ణపురికి వచ్చి వారు ప్రదర్శనలిస్తున్నారంటే కళల పట్ల వారికున్న మక్కువ వెల్లడి అవుతుందన్నారు. ఇక రజతోత్సవాలకు గుర్తింపుగా ఉండేదుకు రజతోత్సవ సంచికను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఇందుకు ఎంతో మంది సహాయ సహకారాలు అందించారన్నారు. వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. మానవ యడ్లపాడువారి అందరూ మంచివారే...కానీ నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ నాటికకు జరుగుల రామారావు దర్శకత్వం వహించారు. ఈ నాటికను బండారుపల్లి శివకుమారి జ్ఞాపకార్థం





కుమారు బండారుపల్లి శ్రీనివాసరావు సమర్పించారు. రెండవ నాటికగా శ్రీ రమణ కళానిలయం గుంటూరు వారి మాతృత్వం నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసింది. ఈ నాటికకు పోగర్తి నాగేశ్వరరావు దర్శకత్వం వహించారు. వట్టికూటి సుబ్బారావు, సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం కుమార్తె పి.నిర్మలాదేవి సమర్పించారు. రెండు నాటికలను చూసిన ప్రేక్షకులు ఆనందపరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయుడు, సుంకర శివకుమార్, ఆకుల సాంబశివరావు, నన్నపనేని రఘునాథ్, సిహెచ్‌వి రామకృష్ణారావు, తదితరులు ఏర్పాట్లు చేశారు.

# ముగిసిన మంగళగిరి వాలీబాల్ లీగ్4 పోటీలు

## పోటీలలో పాల్గొని సత్తాచాటిన 64 వాలీబాల్ జట్లు

**తాడేపల్లి, మే6, ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిర్వహించిన మంగళగిరి వాలీబాల్ లీగ్4 పోటీలు మంగళవారం తో ముగిశాయి. వాలీబాల్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో మొత్తం 64 జట్లు పోటీ పడ్డాయి. చివరిరోజు 6వ బెటాలియన్ లయన్స్ టీమ్, రెడ్ చిల్లీస్ కొలనుకొండ ల మధ్య ఎంతో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ విజేతగా రెడ్ చిల్లీస్ కొలనుకొండ టీమ్ నిలిచింది. అనతరం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, ముత్తమల అశోక్ రెడ్డి లు హాజరై బహుమతులు అందజేశారు. నారా లోకేష్ స్ఫూర్తితో క్రీడాకారులకు నగదు, ట్రోఫీలతో పాటు టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్టుకు వాలీబాల్ కిట్టు అందజేశారు. విజేతగా నిలిచిన రెడ్ చిల్లీస్ కొలనుకొండ జట్టుకు లక్ష యాభై వేల రూపాయలను అరవపల్లి శ్రీనివాసరావు అందజేశారు.ద్వితీయ స్థానం సాధించిన 6వ బెటాలియన్ లయన్స్ జట్టుకు లక్ష రూపాయల నగదు బహుమతిని కోగంటి ప్రసాద్,తృతీయ స్థానం సాధించిన వి టీజేఎం ఐవిటీఆర్ జట్టుకు రూ. 50 వేలు నగదు బహుమతిని విన్నకోట శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో అందజేశారు.ఫైనల్స్ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లైవ్ మ్యూజిక్ కార్యక్రమం ప్రేక్షకులని ఆకట్టుకుంది ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మంత్రి నారా లోకేష్ క్రీడా పోటీలను నిర్వహిస్తుండడం అభినందనీయ మన్నారు. యువత క్రీడా పోటీల్లో మంచి స్ఫూర్తి కనబరిచారని, ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వైసీపీ హయాంలో



క్రీడారంగం పూర్తిగా నిర్వీర్యమైపోగా, క్రీడారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ రావు, పోతినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, షేక్ రియాజ్ జంగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తెనాలిలో పడకేసిన పారిశుద్ధ్యం

**తెనాలి మున్సిపాలిటీ మే6,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసిందా? అవుననే చెప్పుకోవాలి. కౌన్సిలర్ల పదవీకాలం పూర్తయి స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వచ్చాక పురపాలక సంఘ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలు తరలింపు, చెత్త సేకరణ లాంటి తదితర పనుల్లో అలసత్వం వహిస్తున్నారు,వీరిని పర్యవేక్షించే వారు లేరా?వివరాల్లోకి వెళితే,19వ వార్డు, షరాఫ్ బజార్,పంచముఖ ఆంజనేయస్వామి గుడి వీధిలో, డోర్ నెంబర్ :162117, కొల్లూరు మురళి ఇంటివద్ద గత వారం రోజులు పైగా, ఉంటున్న చెత్తను మున్సిపాలిటీ వారు తీసుకు వెళ్ళటం లేదు, శానిటేషన్



సిబ్బంది దృష్టికి కూడా తీసుకువెళ్లినా, అసలు ఈ వార్డులో శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఎప్పుడు కూడా వార్డులో పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవని, అలాగే మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కూడా వార్డును సందర్శించిన దాఖలాలు లేవని, అలాగే వార్డులో శానిటేషన్ పాయింట్లు ఎన్ని ఉన్నాయి అనేవి కూడా హెల్త్ ఆఫీసర్ కి కానీ శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బారావు కి గానీ ఇంతవరకు తెలియదని,ఈ చెత్తను తొలగించేదాకా నేను పురపాలకసంఘ దృష్టికి తెస్తూనేఉంటానని, 19వ వార్డు మాజీ కౌన్సిలర్,పసుపులేటి బాలచంద్రుడు మీడియా ప్రతినిధులకి తెలిపారు.

# మృతుని అంత్యక్రియలకు రోటరీక్లబ్ ఆర్థికసాయం

**తెనాలి మే6(ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు, రైలు ప్రయాణంలో మృతిచెందిన, జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన శ్రీ కార్తీక్ ముండ రైలు నుండి జారిపడి



దురదృష్టవశాత్తు మరణించిన ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వ, అధికారులను సంప్రదించగా, గుంటూరు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించుటకు చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ తెనాలి వారు ఆర్థిక సహాయం అందజేయగా, సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఈ సహాయం అందించబడింది. ఈ సేవలో సహకరించిన రోటరీ క్లబ్ తెనాలి వారికి,తెనాలి మండల తహసీల్దార్ కేవీ.గోపాలకృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**తెనాలి మే6(ప్రభాతవార్త):** తెనాలి మండలం,గుడివాడ గ్రామంలోని మద్రాస్ కాలవలో సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు గల మగవ్యక్తి మృతదేహం కాలువలో ఉన్నది అన్న సమాచారం మేరకు, తెనాలి రూరల్ పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు పరిశీలించి సదరు మృతదేహాన్ని తెనాలి గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించామని,గుడివాడ గ్రామ వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెనాలి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ తెలిపారు.మృతుని యొక్క ఆనవాలు. చొక్కా పైన చొక్కా ధరించి ఉన్నాడు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ కలిగివున్నాడు.అలాగే ఎడమ చేతి చిటికెన వేలికి , ఆరవ వేలు ఉన్నది సదరు మృతదేహం యొక్క వివరాలను తెలిసినచో తెనాలి రూరల్ పోలీస్ వారికి తెలియపరచాలని కోరారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : ఎంపీడీవో

**పెదకూరపాడు,మే6,ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్టాండు సెంటర్లో పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలు పరిశుభ్రపరిచారు. స్వచ్ఛ పదం ప్రోగ్రాంలో భాగంగా బుధవారం సత్తనపల్లి అమరావతి మెయిన్ రోడ్డు కి ఇరువైపులా ఉన్న చెత్త తొలగించారు. ఎంపీడీవో సాయి లీల చెత్త తొలగింపు ప్రదేశాన్ని పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# పంపిణీ సక్రమంగా చేయండి.. ప్రజల మన్ననలు పొందండి

## -తహాశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ

**కొల్లివర,మే6, ప్రభాతవార్త:** రేషం డీలర్లు నిత్యావసర సరుకులు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేసి ప్రజల మన్ననలు పొందాలని తహాశీల్దార్ చారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ కార్డుదారుల నుండి ఎటువంటి పిర్యాదులు రాకుండా చూచుకోవాలన్నారు.సమస్యలు ఉంటే తన



గుమ్మడి సిద్ధార్థ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో పలు రేషన్‌షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసారు.రిజిష్టర్లు..స్టాక్‌బోర్డును పరిశీలిం దృష్టికి తీసుకురావాలన్నారు.పిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి,విఆర్ఓలు ఉన్నారు.

# గ్రంథాలయాల ద్వారా నూతన పరిజ్ఞానాన్ని పెంచుకోవచ్చు

## -లైబ్రరియన్ నాగసాంబశివనాయక్

**కొల్లిపర,మే6 ప్రభాతవార్త:** గ్రంథాలయాల ద్వారా నూతన పరిజ్ఞానాన్ని పెంచుకోవచ్చని లైబ్రరియన్ నాగసాంబశివనాయక్ అన్నారు.బుధవారం మండలంలోని వెలుగొందుతున్నా యన్నారు. తూములూరు శాఖా గ్రంధాలయం లైబ్రరియన్ సత్యమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి



తూములూరు, మున్నంగి, వల్లభాపురం శాఖా గ్రంధాలయాలలో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వల్లభాపురం గ్రంధాలయం లైబ్రరియన్ నాగసాంబశివనాయక్ మాట్లాడుతూ మహానుభావుల కృషి ఫలితమే గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలుగా గ్రంధాలయాలకు వచ్చి చదువుకోవటం మంచిదన్నారు.చిన్నతనం నుండి విద్యార్థులు గ్రంధాలయాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో మున్నంగి లైబ్రరియన్ జ్యోతి, విద్యార్థులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## టేబుల్ టెన్నిస్ వరల్డ్ ఛాంప్స్‌లో
# భారత్ పురుషులు, మహిళల టీమ్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2026, రౌండ్ ఆఫ్ 32లో పురుష, మహిళ జట్లు ఓడిపోవడంతో ఈ టోర్నీలో భారత ప్రయాణం నిరాశతో ముగిసింది. భారత పురుషుల జట్టు తమ కంటే చాలా తక్కువ ర్యాంకులో ఉన్న ఆస్ట్రియా చేతిలో 0-3 తేడాతో ఓటమి చవిచూడగా, మహిళల జట్టు పాన్‌అమెరికన్ రజత పతక విజేత అయిన అమెరికా చేతిలో 1-3 తేడాతో పరాజయం పాలైంది. వ్యక్తిగత ర్యాంకింగ్‌ల ఆధారంగా భారత పురుషుల జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగినప్పటికీ, మాజీ ప్రపంచ 18వ ర్యాంకర్, అనుభవజ్ఞుడైన రాబర్ట్ గార్డోస్ ఆస్ట్రియాకు సానుకూల ఆరంభాన్ని అందించాడు. 47 ఏళ్ల అతను 5గేమ్‌ల పోరులో వెనుకబడి ఉన్నప్పటికీ, అదనపు పాయింట్లలో 6-11, 11-7, 11-3, 8-11, 13-11 స్కోరుతో మనుష్ షాను ఓడించి టైలోని మొదటి మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. దీని నుండి భారత్ కోలుకోలేకపోయింది. ఇక మానవ్ థక్కర్, సత్యన్ జ్ఞానశేఖరన్ పోరాడలేకపోవడంతో తర్వాతి రెండు మ్యాచ్‌లను వరుస గేమ్‌లలో కోల్పోయింది.



18 ఏళ్ల సాలీ మోయ్‌లాండ్, యశస్విని ఘోర్పడేపై వరుస గేమ్‌లలో విజయం సాధించడంతో భారత మహిళల జట్టుకు కూడా నిరాశాజనకమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత, రెండో సింగిల్స్‌లో జెస్సికా లాయ్‌పై 4 గేమ్‌ల తేడాతో విజయం సాధించి, భారత నంబర్ 1 క్రీడాకారిణి మణికా బాత్రా స్కోరును సమం చేసి, భారత ఆశలను సజీవంగా ఉంచింది. అయితే ఆ తర్వాత, అనుభవజ్ఞురాలైన లిల్లీ జాంగ్-టీనేజర్ సాలీ వరుసగా దియా చితాలే-మణికా బాత్రాలపై తదుపరి రెండు మ్యాచ్‌లను గెలిచి యుఎస్‌ఎ కు 3-1 విజయాన్ని అందించారు. దీంతో లండన్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. గత రెండు ఎడిషన్లలో చేసినట్లుగా ఈ ఏడాది ఈ టోర్నమెంట్‌లో ఈ రెండు జట్లలో ఏదీ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోలేదు.

## మహిళల టీమ్ ర్యాంకింగ్స్‌లో..
# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా
### మూడో స్థానంలో భారత్



**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20ఐ టీమ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా 2026 ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌కు ముందు ఓడించలేని జట్టుగా తనస్థానాన్ని మరోసారి ధృవీకరించుకుంది. ర్యాంకింగ్‌ల ప్రకారం, ఆస్ట్రేలియా 287 రేటింగ్ పాయింట్లతో నం.1స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో ఉన్న ఇంగ్లాండ్ మహిళల క్రికెట్ జట్టుపై వారు ఇప్పుడు 12 పాయింట్ల ఆధిక్యాన్ని కలిగి ఉండగా, భారత్ 264 పాయింట్లతో మూడో స్థానంలో పటిష్టంగా నిలిచింది. ప్రస్తుత టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్ న్యూజిలాండ్ 253 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికా 243 పాయింట్లతో టాప్ ఐదు స్థానాలను పూర్తి చేసింది. ఇక మధ్య పట్టికలో పోటీ తీవ్రంగా కొనసాగుతోంది, వెస్ట్ ఇండీస్ (238), శ్రీలంక (237) కేవలం ఒక్క పాయింట్ తేడాతో వరుసగా 6, 7 స్థానాల్లో నిలిచాయి. పాకిస్తాన్ 216 పాయింట్లతో 8వ స్థానంలో కొనసాగుతుండగా, ఐర్లాండ్ (200), బంగ్లాదేశ్ (199) మరోసారి అతి స్వల్ప తేడాతో టాప్ 10లో నిలిచాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తూ, అమెరికా 98 రేటింగ్ సాధించి రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరడంతో, చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసుకున్న జట్లలో ఒకటిగా నిలిచింది. జర్మనీ కూడా 10 రేటింగ్ పాయింట్లు సాధించి, ఆరు స్థానాలు పైకి ఎగబాకి 29వ స్థానంలో టాప్ 30లోకి ప్రవేశించి గణనీయమైన పురోగతిని సాధించింది.

## ప్లే ఆఫ్స్ రేసు
# రసవత్తరం
### ప్రత్యర్థులకు చెన్నై గట్టి సవాల్.. ఢిల్లీ ఆశలు గల్లంతేనా?

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్ దిశగా సాగుతుండటంతో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. ఒకప్పుడు వన్ సైడ్ గా సాగుతుందనుకున్న టాప్4 పోరు ఇప్పుడు అనూహ్య మలుపులు తిరుగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక పోరులో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఘనవిజయం సాధించడంతో పాయింట్ల పట్టికలో సమీకరణాలు మారిపోయాయి. మొదట్లో వరుస ఓటములతో సతమతమైన చెన్నై, ఇప్పుడు వరుస విజయాలతో ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతోంది. న్యూఢిల్లీలో జరిగిన ఈ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అన్ని విభాగాల్లోనూ అదరగొట్టింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో రన్ చేజ్ చేసి గెలవడం చెన్నై ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో 2 కీలక పాయింట్లు చేరాయి. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ టీమ్, 5 విజయాలు, 5 ఓటములతో మొత్తం 10 పాయింట్లు సాధించింది. అయితే, పాయింట్లు పెరిగినప్పటికీ పట్టికలో చెన్నై స్థానంలో మార్పు రాలేదు. ప్రస్తుతం సీఎస్కే 6వ స్థానంలోనే కొనసాగుతోంది. కానీ ఈ గెలుపు వల్ల నెట్ రన్ రేట్ (+0.151) గణనీయంగా మెరుగుపడింది. 12 పాయింట్లతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం చెన్నై కంటే ముందు వరుసలో ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే ఢిల్లీ 10 పాయింట్లతో చెన్నైని వెనక్కి నెట్టి ఆరో స్థానానికి వెళ్లేది. కానీ ఓటమి వల్ల ఢిల్లీ 10 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో 7వ స్థానంలోనే ఉండిపోయింది. ఢిల్లీ ప్లేఆఫ్స్ చేరాలంటే తమ మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ తప్పక గెలవాల్సి ఉంటుంది. అలా గెలిస్తే 16 పాయింట్లతో రేసులో నిలిచే అవకాశం ఉంటుంది. కానీ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఢిల్లీకి అది అంత సులభం కాదు. ప్రస్తుత ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా టాప్4 లో కొనసాగుతున్నాయి. ఇక పట్టికలో అందరికంటే అట్టడుగున లక్నో సూపర్ జెయింట్స్ ఉంది. కేవలం 4 పాయింట్లతో ఉన్న లక్నోకు ప్లేఆఫ్స్ ఆశలు దాదాపు మూసుకుపోయినట్లే. చెన్నై తన తదుపరి మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే టాప్4 లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## మహిళల ఆసియా కప్‌లో
# భారత్ ఓటమి
### 0-3 తేడాతో జపాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఏఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్ బి రెండవ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 0-3 తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. దీంతో భారత్ మహిళల జట్టు క్వార్టర్ ఫైనల్ ఆశలు లెబనాన్‌తో జరిగే చివరి గ్రూప్ మ్యాచ్‌పై ఆధారపడి ఉంది. సుజౌలో జరిగిన ఈ మ్యాచ్‌లో జపాన్ బంతిపై ఆధిపత్యం చెలాయించినప్పటికీ, యంగ్ టైగ్రెసెస్ తొలి అర్ధభాగంలో క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనను కనబరిచి, పటిష్టమైన రక్షణ వ్యూహాన్ని కొనసాగించింది. భారత్ స్పష్టమైన గోల్ అవకాశాలను కట్టడి చేసి, విరామ సమయానికి స్కోరు సమం అయింది.. తొలి మ్యాచ్‌లో 13 గోల్స్ చేసిన జట్టుపై ఇది ఒక చెప్పుకోదగ్గ ప్రదర్శన. అయితే ద్వితీయార్ధపు ఒత్తిడి నిర్ణయాత్మకంగా నిలిచింది. 59వ నిమిషంలో యూమి హయాషి ద్వారా జపాన్ తొలి గోల్ సాధించింది. ఆమె బంతిని గోల్‌లోకి పంపడంతో భారత్ ప్రతిఘటనకు తెరపడింది. ఈ గోల్‌తో ఆట గమనం పూర్తిగా జపాన్ వైపు మళ్లింది. వారు తమ దాడి తీవ్రతను పెంచి, భారత రక్షణ శ్రేణిలోని ఖాళీలను సద్వినియోగం చేసుకోవడం ప్రారంభించారు. ఆట ముగింపు దశలో యుజుహా ఇకెడా 76వ, 81వ నిమిషాల్లో మరో రెండు గోల్స్ చేసి జట్టుకు సంపూర్ణ విజయాన్ని అందించింది. ఈ ఎదురుదెబ్బతో భారత్ తమ ప్రయత్నాన్ని కొనసాగించినా కోలుకోలేకపోయింది. ఇక గ్రూప్ దశలో ఒక మ్యాచ్ మిగిలి ఉండగా, నాకౌట్ దశకు చేరుకునే అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే భారత్ ఇప్పుడు లెబనాన్‌పై తప్పక గెలవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.



## ఆర్చరీ వరల్డ్ కప్‌లో పురుషులు, మహిళల జట్లు విఫలం

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ 2వ దశ పోటీల్లో పతకం గెలవడంలో భారత్ పురుషుల, మహిళల కాంపౌండ్ జట్లు విఫలమయ్యాయి. అయితే వ్యక్తిగత విభాగంలో ఒకింత ఊరట లభించింది. భారత కాంపౌండ్ ఆర్చర్లందరూ 32 మందితో కూడిన రౌండ్‌కు అర్హత సాధించారు. భారత కాంపౌండ్ పురుషుల, మహిళల జట్లు బుధవారం షాంఘైలో జరిగిన ఈ పోటీల్లో నిరాశాజనకమైన ప్రదర్శనను ఎదుర్కొన్నాయి. కీలక పరిస్థితులలో తడబడి పోడియం స్థానాన్ని దక్కించుకోవడంలో విఫలమయ్యాయి. జ్యోతి సురేఖ వెన్నం, ప్రగతి, అదితి స్వామిల త్రయం క్వార్టర్ ఫైనల్స్‌లో టర్కీ చేతిలో 227-233 తేడాతో ఓడిపోయి నిష్క్రమించింది. రెండో ఎండ్ నుంచి పట్టు సాధించి, చివరి వరకు వదలకుండా 6 పాయింట్ల తేడాతో సునాయాస విజయాన్ని ఖాయం చేసుకున్న హాజల్ బురున్, డెఫ్నే కాక్మాక్, ఎమినే రబియా ఓగుజ్‌ల నిలకడను భారత త్రయం అందుకోలేకపోయింది. అలాగే ఓజస్ డియోటాలే, సాహిల్ జాదవ్, కుశాల్ దలాల్‌లతో కూడిన పురుషుల జట్టు సెమీఫైనల్స్‌కు చేరి ఆశలు రేకెత్తించినప్పటికీ, అత్యంత కీలకమైన సమయంలో ఒత్తిడికిగురై వరుసగా రెండు ఓటములతో ఒట్టిచేతులతో వెనుదిరిగింది. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో, స్కోర్లు 234-234తో సమం అయిన తర్వాత జరిగిన ఉత్కంఠభరితమైన షూట్ ఆఫ్‌లో భారత్ చైనాచేతిలో ఓడిపోయింది. షూట్‌ఆఫ్ కూడా ఇరు జట్లూ చెరో మూడు పాయింట్లతో సమంగా ముగిసినప్పటికీ, భారత్ కన్నా చైనా గురి కేంద్రానికి మరింత దగ్గరగా ఉండటంతో ఈ పోటీని కైవసం చేసుకున్నారు.



వాణిజ్యం



## విదేశీ ఇన్వెస్టర్లకంటే దేశీయ ఇన్వెస్టర్లే పెట్టుబడుల్లో టాప్!

**న్యూఢిల్లీ,మే 6:** విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లకంటే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లే స్టాక్ మార్కెట్లకు ఊతం ఇస్తున్నారు. ఎన్‌ఎస్‌ఇ 500 కంపెనీల్లో దేశీ ఇన్వెస్టర్ల వాటా 20.9శాతంగా ఉంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 17.1శాతానికి క్షీణించింది. గ్లోబల్‌స్థాయిలో పెరిగిన అనిశ్చితితో విదేశీ ఇన్వెస్టర్లు తొలిత్రైమాసికంలో 15.8 బిలియ్ డాలర్లు విత్‌డ్రాచేసారు. ఒక్క మార్చిలోనే 14.2 బిలియన్ డాలర్లను విక్రయించారు. ఇక దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 27.2 బిలియన్ డాలర్లు కుమ్మరించారు. ఎక్కువగా సిప్ నిధులే అగ్రభాగంలో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్ నివేదికలో వివరించింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారత స్టాక్ మార్కెట్‌లో మొట్టమొదటిసారిగా కీలక నిర్మాణాత్మక పరివర్తనం దిశగా వెళుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏళ్లతరబడి మార్కెట్లను శాసించారు. దిశానిర్దేశంచేసారు. మార్పులు,సవరణలు, విలువలను కూడా ప్రభావితంచేసారు. ఇపుడు ఆ ఎఫ్‌ఐఐల ప్రాభవం క్షీణిస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ తాజా డేటాను చూస్తే దేశీయ సంస్థాగత ఇవ్వెస్టర్లు మూచువల్‌ఫండ్స్, బీమా కంపెనీలు, రిటైల్ నిధులు వంటివి భారత ఈక్విటీ మార్కెట్లకు కొత్త దిశానిర్దేశంచేస్తున్నాయనే చెప్పాలి. మరీ ఫిబ్రవరినుంచి చూస్తే ఎఫ్‌ఐఐలు ఇరాన్‌యుద్ధంతో వెనుకంజవేసారు. ఎఫ్‌ఐఐలు భౌగోళిక ఉద్రిక్తతలను కూడా పరిగణనలోనికి తీసుకుని పెట్టుబడులు పెడుతుంటారు. ఇదే తీరున పరిశీలిస్తే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు వాటా 170 బేసిస్ పాయింట్లు పెరిగితే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల యాజమాన్యం 180 బేసిస్ పాయింట్లు దిగజారింది. మొత్తం 24 రంగాల్లో దేశీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులు కుమ్మరిస్తుఆ్నరు. ప్రైవేటు బ్యాంకులు, టెక్నాలజీ, టెలికామ్, రియల్‌ఎస్టేట్, హెల్త్‌కేర్, ఇన్‌ఫ్రారంగాల్లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎఫ్‌ఐఐలు కేవలం 17 రంగాలకే ప్రాధాన్యం ఇచ్చారు. టెక్నాలజీ రంగంలో 7.3శాతం మాత్రమే ఉంది. బిఎఫ్‌ఎస్‌ఐ 32.1శాతం, ఆటోమొబైల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల్లోకూడా తగ్గింది. రక్షణాత్మకమైన లార్జ్‌క్యాప్ సంస్థలవైపు మలుతున్నారు. అయినా కూడా ఎఫ్‌ఐఐలు ఆమ వాటాలు మూడు కేటగిరీల్లోను తగ్గించారు. అదే డిఐఐలు తమ పెట్టుబడుల వాటా పెంచుకుంటున్నారు.

## క్షీణించిన పేటిఎం లాభాలు!




**ముంబయి, మే 6:** డిజిటల్‌చెల్లింపుల సంస్థ పేటిఎమ్ మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ నికరలాభం నాలుగో త్రైమాసికంలో 18.2శాతం క్షీణించింది. కంపెనీ నికరంగా రూ.184 కోట్ల నికరలాభం మాత్రమే ఆర్జించగలిగింది. అంతకుముందుత్రైమాసికంలో రూ.225 కోట్లు ఆర్జిస్తే ఈసారి గణనీయంగా తగ్గింది. రాబడులు మాత్రం 3.2శాతంపెరిగి 2264కోట్లుగా ఉన్నాయి. అదే మూడో త్రైమాసికంలో రూ.2194 కోట్లు మాత్రమే రాబట్టుకోగలిగింది. పన్నులచెల్లింపులు, వడ్డీ, తరుగుదల వంటివివాటికి ముందు లాభాలు 5.4శాతం దిగజారి రూ.132 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో రూ.156 కోట్లనుంచి గణనీయంగా క్షీణించింది. ఇక మార్జిన్‌కూడా 7.1శాతంనుంచి త్రైమాసికం వారీగా 5.8శాతానికి దిగిపోయింది.

## రూ.166.3 కోట్లకు తగ్గిన మీషో నష్టాలు!

**ముంబయి, మే 6:** ప్రైవేటు డిజిటల్‌మార్కెటింగ్ సంస్థ మీషో నాలుగోత్రైమాసికంలో 166.3 కోట్లనష్టం చవిచూసింది. అయితే గత ఏడాది ఇదేకాలంలో ఎదురయిన రూ.1391 కోట్లతోపోలిస్తే గణనీయంగా తగ్గించుకోలిగింది. రాబడులు మాత్రం 47శాతంపెరిగి రూ.3531 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో రూ.2400 కోట్లుమాత్రమే ఆర్జించగలిగింది. ఎబిడిటా చూస్తే రూ.255 కోట్లుగా ఉంది. ఈకామర్స్ కంపెనీ నికర వాణిజ్య విలువలు రూ.11,371 కోట్లుగా ఉంది.సాలీనా 43శాతం పెరిగినట్లు చెపుతోంది. 717 మిలియన్‌ల ఆర్డర్లు వచ్చాయని, కొత్త కస్టమర్లు కూడా భారీ స్థాయిలోపెరుగుతున్నట్లు పెరిగింది. సాలీనా కస్టమర్లు 33శాతంపెరిగి 264 మిలియన్లకు చేరినట్లు తేలింది. ఆర్డర్లు కూడా 45శాతంపెరిగి 2.67 బిలియన్‌లకు చేరాయి. ఇక నికర వాణిజ్య విలువలు వార్షికపద్ధతిలోచూస్తే రూ.41,560 కోట్లుగా ఉంది. ఏటికేడాది 39శాతంపెరిగినట్లు తేలింది. ప్రతి కస్టమరు సాలీనా 10.1 లావాదేవీలునిర్వహిస్తున్నట్లు మీషో వెల్లడించింది. చైనా, ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా మార్కెట్లనుంచి కూడా 80శాతం మార్కెట్ వాటాపెరిగిందని, స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆన్‌లైన్‌లోనే షాపింగ్‌చేస్తున్నట్లు సిఇఒ వ్యవస్థాపకులు విదిత్ ఆత్రే తెలిపారు. భారత్ వాటా 30శాతంగా ఉందని, ఎక్కువ ఆన్‌లైన్ షాపింగ్ ఇష్టపడకపోవడమే కారణమని అన్నారు. మీషో స్టాక్స్ 3.6శాతం దిగువన రూ.196.28 చొప్పున ట్రేడ్ అయ్యాయి.







## ఇరాన్ వార్ సడలింపులతో
# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, మే 6:** ఈక్విటీ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ప్రారంభంలోనే లాభాలతో సూచీలు ప్రారంభం కావడం విశేషం. ప్రాజెక్టు ఫ్రీని నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో ఒక్కసారిగా ముడిచమురుధరలు దిగివచ్చాయి. అలాగే అంతర్జాతీయ ధోరణులు కూడా సానుకూలం కావడంతో మార్కెట్లకు జోష్ లభించింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 940.73 పాయింట్లుపెరిగి 77,958.52 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 298.15 పాయింట్లుపెరిగి 24,330.95 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎస్‌బిఐ 3.38శాతం, హెచ్‌బిఎఫ్‌సి 3.11శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 2.24శాతం సూచీలకుబూస్ట్ ఇచ్చాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.77శాతం లాభపడ్డాయి. బిఎస్‌ఇలో 2862కంపెనీలు లాభాల్లో కొనసాగితే 1365 షేర్లు వెనుకంజవేసాయి. 172 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి రూ.94.57వద్ద కదలాడింది. అంతకుముందు 95.18 వద్దముగిసిన సంగతి తెలిసిందే. పదేళ్ల బెంచ్‌మార్కు బాండ్ 1.71శాతం క్షీణించి కూపన్‌రేటు 6.896శాతంగా ఉంది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ జూన్5 సెటిల్‌మెంట్లు 2.05శాతం క్షీణించి రూ.1,52,763కి చేరాయి. అలాగే అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 1.67శాతం క్షీణించి 4.344శాతంగా కొనసాగాయి. కమోడిటీమార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జులై సెటిల్‌మెంట్లు 9.27డాలర్లు క్షీణించి 100.60డాలర్లుగా కొనసాగింది. గ్లోబల్‌మార్కెట్లలో అమెరికా డౌజోన్స్ ఫ్యూచర్స్ 539 పాయింట్లుపెరిగింది. యూరోపియన్‌సూచీలుకూడా లాభాల్లోనే ముగిసాయి. ఆసియా సూచీలు కూడా పైపైకి కొనసాగాయి. వాల్‌స్ట్రీట్‌మార్కెట్‌ధోరణులను అంచనావేస్తూ ఆసియా మార్కెట్లు కొనసాగాయి. ఇక ఎస్అండ్‌పి 500 0.81శాతంపెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్‌కూడా 1.03శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరింది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా 356.35 పాయింట్లు పెరిగింది. ఇక దేశీయంగాచూస్తే స్పైస్‌జెట్ 4.96శాతం, కాఫోర్జ్ 9.62శాతం, అజంతా ఫార్మా 6.63శాతం, ఆయే ఫైనాన్స్ 9.34శాతం, వొడాఫోన్ ఐడియా 4.63శాతం, రేమండ్ రియాల్టీ 20శాతంచొప్పున పెరిగాయి. కెపిఐ రగీన్ ఎనర్జీ 5.73శాతంపెరిగితే ఎల్‌అండ్‌టి 1.18శాతం క్షీణించింది. నికరలాభాలు క్షీణించడమేఇందుకు కీలకం. హీరోమోటోకార్ప్ 1.11శాతం, ఎస్ఆర్‌ఎఫ్ 7.59శాతంర్యాలీతీస్తే యునైటెడ్‌బ్రూవరీస్ 2.31శాతం క్షీణించింది.

## ఎన్‌ఎస్‌ఇలో ఇద్దరు ఇడిల నియామకానికి
# సెబీ గ్రీన్‌సిగ్నల్!

**ముంబయి, మే 6:** నేషనల్ స్టాక్ఎక్స్ఛేంజి ఎన్‌ఎస్‌ఇలో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకాలను సాక్ నియంత్రణ సంస్థ సెబీ ఆమోదించింది. వర్టికల్ వన్ కార్యకలాపాలకోసం వైరల్‌మోడీ నియామకాన్ని ఆమోదిస్తే వర్టికల్ 2 కేటగిరీలో సంజయ్‌షోరే నియామకాన్ని సెబీ ఆమోదించింది. ఇన్వెస్టర్ల ఫిర్యాదులు, రిస్క్ మేనేజ్‌మెంట్, ప్రభుత్వ నిబంధనల అమలు, నివేదికల పర్యవేక్షణ వంటివివీరు చూస్తారు. ఈ నియామకాలు జూన్‌లోపు చేయాల్సి ఉండటంతోస ఎబీ వీరి నియామకాలకు ఆమోదం తెలిపింది. వీరిలో వైరల్‌మోడీ ఎన్‌ఎస్‌ఇలో రెండు దశాబ్దాలపాటు సేవలందిస్తూనే ఉన్నారు. చీఫ్ టెక్నాలజీ అధికారిగా పని చేసారు. షోరే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ జనరల్‌గా కొనసాగారు. వీరి పదవీకాలం ఐదేళ్లపాటు ఉంటుంది. వీరు నేరుగా ఎన్‌ఎస్‌ఇ ఎండికి రిపోర్టుచేస్తారు. వీరిని తొలగించాలని భావిస్తే ఎండికి వర్తించే నిబంధనలన్నీ వర్తిస్తాయని సెబీ వెల్లడించింది. వీరినియామకం వల్ల మార్కెట్‌మౌలికవనరుల సంస్థలను మరింత పటిష్టంచేస్తుంది. అలాగే ఎన్‌ఎస్‌ఇ బోర్డులో పిఆర్‌రమేష్‌ను పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్‌గా నియామకంచేసింది. రమేష్ డెల్లాయిట్ ఇండియాకు మాజీ ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన నియామకం మూడేళ్లపాటు కొనసాగుతుంది. గడచిన రెండునెలల్లో ఎన్‌ఎస్‌ఇ తన బోర్డును మరింత పటిష్టంచేసుకుంది. రాజీవ్ వాసుదేవను పబ్లిక్ ఇంట్రెస్ట్‌డైరెక్టర్‌గాను, దినేశ్‌పంత్ ఎస్‌ఐసి నామినీ డైరెక్టర్‌గాను నియమించింది. అంతకుముందు బిఎస్‌ఇ కూడా రెండు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పదవులకోసంఎంపికచేసిన జాబితానుసెబీ ఆమోదం కోసం సిఫారసుచేసింది.





## 12.99 మి. ట.లకు ఉక్కు ఉత్పత్తి!

**ముంబయి, మే 6:** భారత్‌లోని ఉక్కుతయారీ రంగం గతనెలలో వృద్ధినమోదుచేసింది. ఉక్కు వినియోగం కూడా వార్షికపద్ధతిలో 8.1శాతం పెరిగి 12.99 మిలియన్ టన్నులకు చేరింది. దేశీయంగా ధరలు కొంతమేర రికవరీ అయ్యాయి. ఉక్కు మంత్రిత్వశాఖ జారీచేసిన వివరాలప్రకారం నిర్మాణరంగం, మౌలికవనరులు, తయారీ రంగం కార్యకలాపాలుపెరగడంతో ఉక్కు డిమాండ్ పెరిగింది. వీటికితోడు ముడి ఇనుము ఉత్పత్తి 14.09మిలియన్ టన్నులకు పెరిగింది. పూర్తి శుద్ధిచేసిన ఉక్కు ఉత్పత్తి కూడా 13.05మిలియన్ టన్నులుగా ఉంది. గత ఏడాదితోపోలిస్తే 3.4శాతం పెరిగింది. ఇక హాట్‌మెటల్ ఉత్పత్తి 5.4శాతంగా ఉంది. పిగ్ ఐరన్ ఉత్పత్తి మాత్రం 6శాతం క్షీణించి 69 లక్షల టన్నులకు మాత్రమే ఉంది. ఇక వాణిజ్యపరంగాచూస్తే భారత్ ఏప్రిల్‌లో ఉక్కు దిగుమతులపైనే ఆధారపడింది 30.8శాతంపెరిగి 0.68 మిలియన్‌టన్నులకు చేరింది. ఎగుమతులు 24.9శాతంపెరిగి 0.47మిలియన్‌టన్నులయితే దిగుమతులు వాటిని అధిగమించాయి. ఇక ఉక్కుధరలు కూడా కొంతమేర పెరిగాయి. పొడవాటి ఉక్కు ఉత్పత్తులు టిఎంటి రిబార్ ధరలు 2.6శాతంపెరిగాయి. వార్షికపద్ధతిలోచూస్తే 3శాతం పెరిగినట్లు తేలింది. ఇక హాట్‌రోల్ కాయిల్ ఉత్పత్తులధరలు కూడా 6.3శాతం, జిపిషీట్ ఉత్పత్తులధరలు 7.3శాతం పెరిగాయి. ముడి ఉక్కు ధోరణులు మాత్రం మిశ్రమంగా ఉన్నాయి. దేశీయంగా ముడి ఇనుము ధరలు 10-11శాతంపెరిగాయి. అంతర్జాతీయ కోకింగ్‌కోల్ ధరలు కూడా పెరిగాయి. ఉత్పత్తి వ్యయాలు ఒత్తిడి పెడుతున్నా ధరలు కొంతమేర ఊరటనిచ్చినట్లు తెలుస్తోంది. భారత్ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 220 మిలియన్‌టన్నులక చేరింది. 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనావేస్తున్నారు. టాటా స్టీల్, సెయిల్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, జెఎస్‌పిఎల్; ఎఎంఎన్‌ఎస్ విస్తరణ బాటలో ఉండటం, టాటాస్టీల్ రూ.3200 కోట్ల తుక్కు ఆధారిత ఉక్కు ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తుండటం ఉత్పత్తి పెరగడానికి దోహదంచేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14